ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త
ఆదివారం 16, ఆగస్టు 2026 | 16 పేజీలు

# 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం





9లో

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త: 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ అమెరికన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం అన్ని రంగాల్లో వేగంగా ముందుకు సాగుతోందని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, ఆర్థిక, విద్యుత్, ప్రణాళిక శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.





# గిరిజన అభివృద్ధికి ఐటీడీఏ జోరు



2లో

- చదువులో, వైద్యంలో, ఉపాధిలో, ఐటీడీఏ దూకుడు !
- గిరిజన బిడ్డల భవితకు బాటలు!
- ఏజెన్సీ అభివృద్ధికి ఐటీడీఏ కొత్త ఊపు!
- ఎవరెస్ట్ నుంచి ఐఏటీ దాకా.. గిరిజనుల సత్తా!
- విద్య నుంచి ఉపాధి వరకు.. గిరిజనులకు అండ.. !
- గిరిజన ప్రగతికి ఐటీడీఏ అభివృద్ధి మంత్రం!
- ఏజెన్సీలో అభివృద్ధి వెలుగులు..
- ఐటీడీఏ ప్రగతి పరుగులు!
- జాతీయ స్థాయిలో సత్తా..
- గిరిజన ప్రగతిలో భద్రాచలం ఐటీడీఏ!
- ప్రగతికి స్వాతంత్ర్య సాక్ష్యం

భద్రాచలం, ప్రభాతవార్త: గిరిజనుల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా ఐటీడీఏ ఆధ్వర్యంలో విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, మౌలిక వసతులు, సాంస్కృతిక పరిరక్షణ రంగాల్లో అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ తెలిపారు. శనివారం ఐటీడీఏ కార్యాలయ ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన ఐటీడీఏ ప్రగతి నివేదికను వివరించారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అభివృద్ధి బాట..!

## స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రుల కీలక ప్రకటనలు

- సంక్షేమం.. అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం
- 2047 నాటికి రూ.3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థే లక్ష్యం : ఉపముఖ్యమంత్రి భట్టి
- సీతారామతో కొత్త ఆయకట్టుకు జలకళ మంత్రి తుమ్మల
- రైతన్నకు రుణమాఫీ.. సాగుకు సాగునీరు
- పేదల సంక్షేమానికి పెద్దపీట
- స్మార్ట్ రేషన్ కార్డులతో ఆహార భద్రత
- ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం
- మహిళా శక్తికి సంక్షేమం.. ఆర్థిక అండ
- విద్యారంగానికి భారీగా నిధులు
- వైద్య రంగంలో ఆధునిక సదుపాయాలు
- మున్నేరు వరదలకు రక్షణ కవచం
- భద్రాద్రి ఆలయ అభివృద్ధికి రూ.350 కోట్లు
- రహదారులు.. రైలు.. విమాన కనెక్టివిటీకి ఊతం
- పరిశ్రమలు.. పర్యాటకం.. ఉపాధికి కొత్త ఊపు

2లో





భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రభాత వార్త

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఖమ్మం జిల్లా కేంద్రంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, భద్రాద్రి కొత్త గూడెం జిల్లా కేంద్రంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జాతీ య పతాకాలను ఆవిష్క రించి ప్రజలనుద్దేశించి ప్రసం గించారు. రెండు జిల్లాల అభివృద్ధి, సంక్షేమా నికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరిం చారు. ప్రజలే కేంద్రంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని మంత్రులు స్పష్టం చేశారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అభివృద్ధి బాట

## సంక్షేమం.. అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

## 2047 నాటికి రూ.3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థే లక్ష్యం : ఉపముఖ్యమంత్రి భట్టి

## రైతన్నకు రుణమాఫీ.. సాగుకు సాగునీరు

## సీతారామతో కొత్త ఆయకట్టుకు జలకళ మంత్రి తుమ్మల

## పేదల సంక్షేమానికి పెద్దపీట

## స్మార్ట్ రేషన్ కార్డులతో ఆహార భద్రత

## ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

## మహిళా శక్తికి సంక్షేమం.. ఆర్థిక అండ

## విద్యారంగానికి భారీగా నిధులు

## వైద్య రంగంలో ఆధునిక సదుపాయాలు

## మున్నేరు వరదలకు రక్షణ కవచం

## భద్రాద్రి ఆలయ అభివృద్ధికి రూ.350 కోట్లు

## రహదారులు.. రైలు.. విమాన కనెక్టివిటీకి ఊతం

## పరిశ్రమలు.. పర్యాటకం.. ఉపాధికి కొత్త ఊపు

## స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రుల కీలక ప్రకటనలు

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఆగస్టు 15(ప్రభాతవార్త):** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఖమ్మం జిల్లా కేంద్రంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జాతీయ పతాకాలను ఆవిష్కరించి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. రెండు జిల్లాల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ప్రజలే కేంద్రంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రులు స్పష్టం చేశారు.రూ.

### 3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. రైతు సంక్షేమం నుంచి పరిశ్రమల వరకు, విద్య నుంచి వైద్యం వరకు అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

### రైతన్నకు రుణమాఫీ.. భరోసా

ఖమ్మం జిల్లాలో రైతు భరోసా కింద 3.41 లక్షల మందికి రూ.427.97 కోట్లు, పంట రుణమాఫీ కింద 1.31 లక్షల మందికి రూ.912.10 కోట్లు అందించినట్లు భట్టి తెలిపారు. భద్రాద్రి జిల్లాలోనూ రైతు రుణమాఫీతో పాటు ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు.

### సీతారామతో కొత్త ఆయకట్టు

సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా ఉమ్మడి జిల్లాల్లో కొత్త ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు చర్యలు కొనసాగుతున్నాయి. పాలేరు లింక్ కాలువ ద్వారా ఖమ్మం జిల్లాలో 1,38,790 ఎకరాలకు కొత్త ఆయకట్టు కల్పించనున్నట్లు భట్టి తెలిపారు.

### పేదల చేతికి స్మార్ట్ రేషన్ కార్డులు

తెల్ల రేషన్ కార్డుదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని ప్రభుత్వం ప్రారంభించింది. మహాలక్ష్మి పథకం కింద ఖమ్మం జిల్లాలో 2,45,213 మంది లబ్ధిదారులకు రూ.57.05 కోట్ల సబ్సిడీతో గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నట్లు భట్టి తెలిపారు.

### ఉచిత కరెంటు.. ఉచిత ప్రయాణం

గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే 2,49,454 కుటుంబాలకు రూ.257.22 కోట్ల సబ్సిడీతో ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణంతో జిల్లాలో రూ.326.73 కోట్ల మేర ఆదా జరిగిందన్నారు.

### ఇందిరమ్మ ఇళ్లకు జోరు

ఖమ్మం జిల్లాలో తొలి విడతగా మంజూరైన 16,243 ఇందిరమ్మ ఇళ్లలో 10,396 ఇళ్ల నిర్మాణం పూర్తయిందని భట్టి తెలిపారు. లబ్ధిదారులకు రూ.454.97 కోట్ల ఆర్థిక సహాయం అందించినట్లు చెప్పారు.

### విద్యకు భారీ పెట్టుబడులు

ఖమ్మం, పాలేరు, మధిర, వైరా, సత్తుపల్లి నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు భట్టి తెలిపారు. ఒక్కో పాఠశాలకు రూ.200 కోట్ల చొప్పున నిధులు వెచ్చిస్తున్నట్లు వెల్లడించారు.

### భద్రాద్రికి రూ.350 కోట్ల వరం

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి రూ.350 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. గోదావరి పుష్కరాల నాటికి భద్రాచలాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు.

### భద్రాచలానికి రవాణా మహర్దశ

జాతీయ రహదారులతో భద్రాద్రి జిల్లాకు కనెక్టివిటీ పెంచుతున్నామని తుమ్మల తెలిపారు. కొత్తగూడెం-హైదరాబాద్, కొత్తగూడెం-జగ్గయ్యపేట, భద్రాచలం-ఏటూరునాగారం రహదారుల అభివృద్ధితో పాటు ఏలూరు వైపు డబుల్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు చెప్పారు.

### రైలు.. విమానం దిశగా అడుగులు

పాండురంగాపురం-మల్కాన్‌గిరి రైల్వే లైన్ మంజూరైన నేపథ్యంలో సారపాక వరకు పనులు వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తుమ్మల తెలిపారు. కొత్తగూడెంలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటుకు ఫీజిబిలిటీ ఆధారంగా తదుపరి చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.

### మున్నేరుకు రక్షణ కవచం

ఖమ్మం నగరంలో మున్నేరు వరదల నియంత్రణకు రూ.525.36 కోట్లతో రక్షణ గోడ నిర్మిస్తున్నట్లు భట్టి వెల్లడించారు. వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

### వైద్య రంగంలో కొత్త సదుపాయాలు

ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రూ.23.75 కోట్లతో 50 పడకల క్రిటికల్ కేర్ భవనాన్ని పూర్తి చేసినట్లు భట్టి తెలిపారు. భద్రాద్రిలో ప్రభుత్వ వైద్య, నర్సింగ్ కళాశాలల నిర్మాణాలతో పాటు నాలుగు కొత్త డయాలసిస్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తుమ్మల చెప్పారు.

### మహిళా శక్తికి ఆర్థిక అండ

మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, వడ్డీలేని రుణాలు అందిస్తూ ఆర్థికంగా బలోపేతం చేస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. మహిళా పారిశ్రామికవేత్తలకు సైతం రుణాలు అందిస్తున్నట్లు భట్టి వెల్లడించారు.

### పరిశ్రమలు.. ఉపాధికి ఊతం

టీజీ ఐపాస్ ద్వారా ఖమ్మం జిల్లాలో రూ.577.74 కోట్ల పెట్టుబడితో 153 పరిశ్రమలకు సంబంధించిన అనుమతుల ప్రక్రియ కొనసాగుతోందని భట్టి తెలిపారు. భద్రాద్రి జిల్లాను వ్యవసాయం, పరిశ్రమలు, పర్యాటకం, విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని తుమ్మల పేర్కొన్నారు.

### పర్యాటకానికి కొత్త ఊపు

ఖమ్మం ఖిల్లా, పాలేరు సరస్సు, నేలకొండపల్లి బౌద్ధ స్థూపం తదితర ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయించినట్లు భట్టి తెలిపారు. భద్రాచలం, పర్ణశాల, కిన్నెరసాని ప్రాంతాలను కలిపి పర్యాటకంగా అభివృద్ధి చేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెంచాలని తుమ్మల అన్నారు.

### ఉమ్మడి జిల్లాకు సమగ్ర అభివృద్ధి

ఉమ్మడి ఖమ్మం జిల్లాను వ్యవసాయం, పరిశ్రమలు, విద్య, వైద్యం, పర్యాటకం, మౌలిక వసతులు, సంక్షేమ రంగాల్లో ముందంజలో నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రులు తెలిపారు. ప్రజల భాగస్వామ్యం, ప్రజాప్రతినిధుల సహకారం, అధికారుల సమన్వయంతో అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తామని స్పష్టం చేశారు.

### స్వాతంత్ర్య స్ఫూర్తితో ముందుకు

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని మంత్రులు పిలుపునిచ్చారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అడిషనల్ కలెక్టర్ శ్రీజ, కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన అభివృద్ధికి ఐటీడీఏ దూకుడు!

మొదటిపేజీ తరువాయి

### విద్యలో ప్రత్యేక ప్రణాళికలు

గిరిజన విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రత్యేక విద్యా క్యాలెండర్లు, కెరీర్ గైడెన్స్, వాట్ నెక్స్? కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టీఎల్‌ఎం ప్రదర్శనలతో బోధనలో సృజనాత్మకతను పెంచడంతోపాటు విద్యార్థులకు మెడికల్ కిట్లు, 24 గంటల ఏఎన్‌ఎం సేవలు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. గిరిజన విద్యార్థులు ఐఐటీ, ఎన్‌ఐటీ ప్రవేశాల్లో ప్రతిభ కనబరుస్తుండటం గర్వకారణమన్నారు.

### ఎవరెస్ట్ ఎక్కిన గిరిజన బిడ్డలు

ఐటీడీఏ ప్రత్యేక శిక్షణ, ఆర్థిక ప్రోత్సాహంతో మారుమూల ప్రాంతాలకు చెందిన గిరిజన విద్యార్థులు ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి భద్రాచలం కీర్తిని చాటారని రాహుల్ తెలిపారు.

### వైద్య సేవలు విస్తరణ

ఏజెన్సీ ప్రాంతాల్లో మాతా, శిశు మరణాల నివారణకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో నవజాత శిశు సంరక్షణ కేంద్రాలను బలోపేతం చేశామని చెప్పారు. మారుమూల ప్రాంతాల్లో మొబైల్ మెడికల్ టీమ్‌లు, బైక్ అంబులెన్స్‌ల ద్వారా అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.

### మహిళలకు ఉపాధి.. యువతకు శిక్ష

భద్రగిరి మార్ట్ ద్వారా గిరిజన మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెట్ కల్పిస్తున్నామని, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా వారికి లాభాలు అందేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. యువత శిక్షణ కేంద్రాల ద్వారా టైలరింగ్, ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, డ్రైవింగ్, బ్యూటీ థెరపీ, తేనెటీగల పెంపకం, మేకలు-గొర్రెల పెంపకం తదితర రంగాల్లో శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు.

### గిరిజన సంస్కృతికి అద్దం.. మ్యూజియం

ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియానికి ఇప్పటివరకు సుమారు 2.50 లక్షల మంది సందర్శకులు వచ్చినట్లు తెలిపారు. మ్యూజియానికి రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డు లభించిందని, ఆధునికీకరణ కోసం రూ.కోటి మంజూరైనట్లు చెప్పారు. కోయ తెగల చరిత్రను పుస్తక రూపంలోకి తీసుకురావడంతోపాటు కోయ భాష పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.

### వ్యవసాయం, ఉపాధికి ఊతం

రైతు భరోసా, రైతు బీమా పథకాల ద్వారా 1,51,235 మంది గిరిజన రైతులకు రూ.12.97 కోట్ల మేర లబ్ధి చేకూరిందన్నారు. 1,967 మంది రైతులు 6,163 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేస్తున్నట్లు తెలిపారు. గిరిజన మత్స్యకారులకు ప్రమాద బీమా కింద రూ.5 లక్షల పరిహారం అందించే పథకం అమల్లో ఉందన్నారు.


### జాతీయ స్థాయిలో ఐటీడీఏకు గుర్తింపు

గిరిజన సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలుకు దేశంలోనే ఉత్తమ ఐటీడీఏగా జాతీయ స్థాయి పురస్కారం అందుకోవడం భద్రాచలం ఐటీడీఏకు గర్వకారణమని రాహుల్ పేర్కొన్నారు. గిరిజనుల అభ్యున్నతికి ఇదే స్ఫూర్తితో నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

### మహనీయుల త్యాగాలు స్ఫూర్తిదాయకం

మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, అల్లూరి సీతారామరాజు, కొమరం భీమ్ వంటి మహనీయుల త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. భిన్నత్వంలో ఏకత్వం, సామరస్యం, సహనమే భారతదేశ బలమని పేర్కొన్నారు.జైహింద్ అంటూ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.







# మాధవరం పంచాయతీలు ఘనంగా జరిగిన పంద్రాగస్టు వేడుకలు

**కారేపల్లి ఆగస్టు 15 ప్రభాతవార్త**

గ్రామపంచాయతీలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నానని అభివృద్ధి పనుల్లో ప్రజల సహకారం ఉండాలని మాధవరం గ్రామ సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ నాయక్ అన్నారు. సింగరేణి మండల పరిధిలోని మాదారం గ్రామపంచాయతీలో శనివారం 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు మాదారం పంచాయతీలో గ్రామపంచాయతీ కార్యాలయం నందు గ్రామ సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ అంగన్వాడీ కేంద్రం నందు టి అనంతమ్మ పశు వైద్యశాల నందు షేక్ రజియా మాదారం పాఠశాల యందు హెచ్ఎం పాపాలాల్ గోవింద్ తండా ప్రాథమిక పాఠశాల నందు చం రవి హెచ్ఎం రవి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. మాదారం గ్రామపంచాయతీ సిబ్బందికి యూనిఫామ్ ను అందజేశారు. గోవింద తండా పాఠశాలలో చిన్నారులు సోల్జర్ డ్రెస్ లో ఆకట్టుకున్నారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ మాదారం పంచాయతీలో అంతర్ రహదారులకు సీసీ నిర్మాణ పనులు పూర్తయినట్టు తెలిపారు. నూతనంగా పంచాయతీ కార్యాలయం ఏర్పాటు జరిగేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్టు



తెలిపారు. వార్డుల వారీగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అభివృద్ధి పనులు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల మాదారం గ్రామంలో లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించే క్రమంలో ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటుచేసి విద్యుత్ సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. ప్రధానంగా రైతులు పొలాలకు వెళ్లే మార్గంలో బీటీ రహదారి చీమల వారి గూడెం వరకు ఏర్పాటయ్యేలా ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. త్వరలోనే మాదారం గ్రామంలో విద్యుత్ సబ్స్టేషన్ నిర్మాణ పనులు చేపడతారన్నారు. అదేవిధంగా గోవింద్ తండా ప్రాథమిక పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు తమ వంతు సహకారం ఉంటుందన్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగిన దృష్ట్యా అదనపు గదులకు నిధులు



మంజూరు అయ్యేలా కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సూర్య పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు వార్డు సభ్యులు అజ్మీర శారదా రజిని భారతి వీరన్న నర్సింగ్ ముని సౌందర్య గ్రామ పెద్దలు కాసాని లక్ష్మీనారాయణ గుర్రం కిట్టు బి నర్సయ్య గుర్రం నరసయ్య తుమోజు రామ్మూర్తి జీ నరసింహారావు అజ్మీర్ రవి కుర్ర శ్రీనివాస్ కోయిల శ్రీను బానోత్ కోటి షేక్ అమిర్ జానీ శీనుకొల్లి వీరయ్య తుమ్మోజు రామ్మూర్తి జీ నరసింహారావు గుర్రం నరసయ్య భానోత్ కోటి ఎస్కె అమర్ జానీ ఉపాధ్యాయులు చాగంటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన చదువు విద్యార్థులకు ఎంతో అవసరం.

**ఏన్కూరు,ఆగస్టు 15, ప్రభాత వార్త**

:క్రమశిక్షణ..నైతిక విలువలతో కూడిన సంస్కారవంతమైన చదువు విద్యార్థులకు ఎంతో అవసరమని తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర పాఠశాల పూర్వ విద్యార్థి ఇంటిగ్రామ్ లైఫ్ సైన్స్ ఫార్మా కంపెనీ అధినేత బండారు నరసిం హారావు అన్నారు. మండల కేంద్రమైన ఏనుకూరులోని తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర..జూనియర్ కళాశాల లో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్స వం వేడుకలలో ఆయన పాల్గొన్నారు.అనంతరం పాఠశాలలో చదువుకున్న పదవ తరగతి..ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్ష ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన నలుగురు విద్యా ర్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ప్రతిభను ప్రోత్స హించాలనే ఉద్దేశంతో ఎంపికైన విద్యార్థులకు ఒక్కో క్కరికి ఐదు వేల రూపాయల చొప్పున..నలుగురు విద్యార్థులకు 20,000 రూపాయలు నగదు ప్రోత్స కాలను ఆ యన చేతుల మీదుగా అందజేశారు.పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థి బండా రు నరసింహారావు మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి..పరీక్ష ఫలితాలలో మం చి ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.విద్యార్థులలో పోటీ తత్వాన్ని..ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేం దుకు ఇలాంటి ప్రోత్సా హకాలు దోహదపడతాయని ఆయన తెలిపారు.పూర్వ విద్యార్థులు కోటి..రూపాయల విరా ళాలతో గురుకుల పాఠశాలకు దశల వారీగా వసతులు కల్పించినట్లు ఆయన తెలిపారు.పాఠ శాల అభివృద్ధికి అ న్ని వేళలా ముందు ఉంటామని ఆయన అన్నారు.ఉన్నత లక్ష్యాలతో చదివి..సరస్వతి ఒడిలో చదువుకున్న పాఠ శాలకు..జూనియర్ కళాశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన విద్యార్థులను కోరారు.ఉన్నత ల క్ష్యాలతో చదివి పాఠశాల పేరు మరింత ఇనుమడింప చేయాలని విద్యార్థులను ఆయన కోరా రు.ప్రతిభా వంతులైన విద్యా ర్థులను ప్రోత్స హిస్తూ నగదు బహుమతులు అందజేయడంపై పాఠశాల..కళాశాల ఉపాధ్యాయులు..వి ద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. పూర్వ విద్యార్థి అందించిన ప్రోత్సా హం మిగిలిన విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుం దని వారు పేర్కొన్నారు.పాఠశాలలో విద్యార్థుల సంస్కృతి ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు (ప్రిన్సిపాల్ ) వేము రాజు,అల్యూమిని కార్యద ర్శి కృష్ణయ్య,ఏటీపీ శ్రీనివాస్,డి ప్యూటీ వార్డెన్ ం ే జి ని , ఉ ఎా ద.ా య్ యి ే ఖ ల ం సునీల్,విశ్వేశ్వరరావు,అనిల్,కుటుంబరావు,శివకు మార్,రవికు మార్,జమున రాణి,శారా స్వప్న, చైతన్య, విజయ్ కుమారి, వీర శరణ్, గాంధీ,తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ లో ఘనంగా స్వాతంత్ర వేడుకలు

**తల్లాడ ఆగస్టు 15: ప్రభాతవార్త**

తల్లాడ మండలం లో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు గత డిసెంబర్ నెలలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు తొలిసారిగా స్వాతంత్ర వేడుకల్లో జండా ఎగరేసి ఉత్సా హంగా పాల్గొన్నారు తాసిల్దార్ కార్యాలయం వద్ద టీ కరుణాకర్ రెడ్డి ఎంపీడీవో కార్యాలయం వద్ద







అంబటి శ్రీధర్ రాజు గ్రామపంచాయతీ వద్ద పెరిక నాగేశ్వరరావు స్టేషన్ లో ఎన్ వెంకటకృష్ణ ప్రాథమిక కేంద్రం వద్ద డాక్టర్ ప్రత్యూష సొసైటీ వద్ద రెడ్డెం వీర మోహన్ రెడ్డి రింగ్ రోడ్ సెంటర్లో గొడుగునూరి లక్ష్మీరెడ్డి ఏవో కార్యాలయం వద్ద ఎండి తాజుద్దీన్ మల్లారం పంచాయతీలో కటికి కిరణ్ కుమార్ అంబేద్కర్ నగర్లో మర్సకట్ల ఇందిర పినపాకలో గుర్రం శ్రీనివాసరావు అన్నారుగూడెంలో గుడ్ల ప్రభాకర్ జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా రెవిన్యూ మండపరిషత్ పంచాయతీ సిబ్బంది హుషారుగా వేడుకల్లో పాల్గొన్నారు ఈ కార్యక్రమాల్లో ఎంపీ ఓ ఆర్ హరికృష్ణ ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి దొండేటి వీరారెడ్డి రాయల రాముల రాము గోవింద శ్రీనివాసరావు ఆర్ ఐ వాస్ని అహ్మద్ తదితరులు పాల్గొన్నారు




## రైతుల సంక్షేమమే సహకార సంఘం లక్ష్యం

**ృకారేపల్లి ఆగస్టు 15 ప్రభాతవార్త**

ు ప్రభుత్వం విశాల సహకార పరపతి సంఘం ద్వారా రైతులకు మేలు జరిగే ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని రైతుల సంక్షేమమే సహకార సంఘం లక్ష్యమని మాజీ సొసైటీ చైర్మన్ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య అన్నారు. కారేపల్లి సహకార సంఘం లో శనివారం 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగరవేశారు ప్రభుత్వం సహకార సంఘాల ద్వారా రైతులను ఆర్థికంగా బలోపేతం చేసే క్రమంలో రూడాలరు అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ బి హనుమంతరావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూరి రాంబాబు సొసైటీ డైరెక్టర్లు దేగల ఉపేందర్ సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పోలంపల్లి తండాలో తీజ్ పండుగ

**కారేపల్లి ఆగస్టు 15 ప్రభాతవార్త**

పొలంపల్లి పంచాయతీ పోలంపల్లి తండాలో మహిళలు యువతులు ఘనంగాతిజ్ పండుగ శనివారం జరుపుకున్నారు సాంప్రదాయంగా జరుపుకునే పండుగను ఎంతో ఉత్సా హంతో జరుపుకోవడం తాత తరముల నుంచి వస్తోంది పండుగతో పాటు నైవేద్యం వండి సేవాలాల్ మహారాజ్ కు భోగ్ బండారో నిర్వహించి నేరము యాడికి బోటీ శాలోయ్ సమర్పించి తీజ్ ను చెరువులో నిమజ్జనం చేసి తీస్ పండుగను నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ అర్హత హేమలత బాలాజీ దారావత్ భద్రు నాయక్ గుగులోత్ సక్రరు నాయక్ తేజా నాయక్ తులసి రామ్ చందర్ సీతారాం రాజ్ కుమార్ శంకర్ రాంజీ వినాయక్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## .. మినీ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు పంపిణీ..

**.. తల్లాడ ఆగస్టు 15: ప్రభాతవార్త**



తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని క్రీడాకారులకు శనివారం మినీ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. సీనియర్ వాలీబాల్ ప్లేయర్ చల్లా వెంకట్, చల్లా గోపయ్య, కోచ్ నాగరాజు చేతులమీదుగా విజేతలకు బహుమతులు అందించారు. ఉత్కంఠ భరితంగా జరిగిన పోటీల్లో అక్షయ టీం ప్రథమం, ఉపేంద్ర టీం ద్వితీయ, భార్గవ్ టీం తృతీయ స్థానం సాధించారు. అనంతరం సీనియర్ వాలీబాల్ ప్లేయర్స్ మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడలతోపాటు చదువుల్లో కూడా రాణించాలని సూచించారు. ఓటమితో కృంగిపోకుండా మరలా గెలిచేందుకు కసరత్తులు చేయాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ అవార్డు దాత పెరిక అయ్యప్ప, గుంటుపల్లి భానుసాయి, వాలీబాల్ ప్లేయర్స్ తల్లాడ మండల అధ్యక్షులు ధారావత్ కృష్ణ, షేక్. మెహరాజు, ముస్తఫా, స్థానిక పెద్దలు సంఘసాని శ్రీనివాసరావు, ఖమ్మంపాటి ఇశ్రాయేలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా సండ్ర జన్మదిన వేడుకలు



**తల్లాడ ఆగస్టు 15: ప్రభాతవార్త**

న తల్లాడ లో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు రింగ్ రోడ్ సెంటర్లో కార్యక్రమానికి ముందు బల ప్రదర్శన చేసి కాంప్లెక్స్ వద్ద పులిహోర పంపిణీ అనంతరం కేక్ కటింగ్ చేసి అధ్యక్షుడు రెడ్డి మోహన్ రెడ్డి ప్రారంభించి సర్పంచ్ పెరిక నాగేశ్వరావుకు తినిపించారు. స్తబ్దతగా ఉన్న టిఆర్ఎస్ లో సండ్ర జన్మదిన వేడుకలను టిఆర్ఎస్ నాయకులు తమకు అనుకూలంగా మార్చడం కోసం రింగ్ రోడ్ సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ మీదుగా నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి కార్యకర్తలు తరలివచ్చారు. మాజీ ఎంపీపీ గడ్డ శ్రీనివాసరావు ఆరు నెల లు అమెరికాలో ఉండి గురువారం రాత్రి అన్నారుగూడెం చేరుకొని కార్యకర్తలతో శనివారం వేదిక వద్దకు వచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు డి వెంకట్ లాల్, దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, దిరిశాల దాసు రావు, జి వి ఆర్ వెంకటేశ్వర్లు, కర్నాటి లక్ష్మారెడ్డి, కేతినేని చలపతిరావు, గుండ్ల నాగయ్య ,కోడూరు వీర కృష్ణ ,షేక్ ఈ సూప్, గొడ్ల ప్రభాకర్ రావు పాల్గొన్నారు




## దుమ్ముగూడెంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

దుమ్ముగూడెం,ఆగస్టు 15 (ప్రభాతవార్త):



దుమ్ముగూడెం మండలంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో వివేక్‌రామ్, పోలీస్ స్టేషన్ వద్ద సిఐ వెంకటప్పయ్య, విద్య వనరుల కేంద్రం వద్ద ఎంఈఓ సున్నం సమ్మయ్య, దుమ్ముగూడెం అటవీ రేంజ్ కార్యాలయం వద్ద ఎఫ్ఆర్ఓ కమల, ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపల్ కృష్ణవేణి జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే మండలంలోని పర్ణశాల, దుమ్ముగూడెం, నరసాపురం పీహెచ్సీలలో డాక్టర్లు, వివిధ గ్రామ పంచాయతీల కార్యాలయం వద్ద సర్పంచులు, మండలంలోని పాఠశాలలు, విద్యాసంస్థలు, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం,కాంగ్రెస్ పార్టీ కార్యాలయం,సిపిఎం పార్టీ కార్యాలయం వద్ద, రాజకీయ పార్టీ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. దుమ్ముగూడెంలోని ఆనాటి స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న జాతీయ నాయకులు మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, జవహర్లాల్ నెహ్రూ విగ్రహాల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, బ్యాంకులు వద్ద జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

## ఉత్తమ ప్రతిభకు ప్రశంసా పత్రాలు

దుమ్ముగూడెం, ఆగస్టు 15 (ప్రభాతవార్త):



80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా దుమ్ముగూడెం మండలంలోని ఉత్తమ సేవలందించిన వివిధ అధికారులు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. భద్రాచలంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన ఒక కార్యక్రమంలో దుమ్ముగూడెం తాసిల్దార్ మామిడి అశోక్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్ భరణిబాబు, జూనియర్ అసిస్టెంట్ అశోక్‌లు సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. అలాగే ఎస్ఐఆర్ సర్వేలో ఉత్తమమైన పనితీరుకు లక్ష్మీ నగరం గ్రామపంచాయతీ కార్యదర్శి వేముల రాజేశ్వరి సబ్ కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ప్రశంసా పత్రాలు అందుకున్న అధికారులను మండలంలోని తోటి సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీ నాయకులు అభినందించారు.

## సాయిబాబాకు వెండి కిరీటం బహూకరణ

సారపాక,ఆగస్టు 15 ప్రభాతవార్త:



సారపాక పంచాయతీ పరిధిలోని రాజీవ్‌నగర్‌లో కొలువైన శ్రీ శిరిడీ సాయిబాబా ఆలయంలో శ్రావణమా సాన్ని పురస్కరించు కుని శనివారం ప్రత్యేక కార్య క్రమం నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన నీలిమ,ఆమె కుమారుడు వర్ధన్ కుటుంబ సభ్యులు శనివారం సాయిబాబాకు వెండి కిరీటాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, వెండి కిరీటాన్ని సాయిబాబాకు సమర్పించారు. కార్యక్రమం భక్తిశ్రద్ధలతో,అత్యంత వైభవంగా జరిగింది.ఆలయానికి విచ్చేసిన భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొని సాయిబాబా ఆశీస్సులు పొందారు.అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

# బాలయోగికి వరుసగా మూడోసారి అవార్డు

**-ఉత్తమ లెక్చరర్‌గా ఎంపిక..**

**పీఓ బి.రాహుల్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం**

భద్రాచలం క్రైమ్,ఆగస్టు 15 (ప్రభాతవార్త):

భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలలో చరిత్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్న తోటమల్ల బాలయోగి వరుసగా మూడోసారి భద్రాచలం ఐటీడీఏ పురస్కారానికి ఎంపికయ్యారు. 2025 ఆగస్టులో ఉత్తమ వ్యాసరచనకు నగదు పురస్కారం అందుకున్న ఆయన.. అదే ఏడాది రిపబ్లిక్‌డే సందర్భంగా ఉత్తమ లెక్చరర్ అవార్డును సైతం పొందారు. తాజాగా 2026 ఆగస్టు 15న మరోసారి ఉత్తమ లెక్చరర్‌గా ఎంపికై ఐటీడీఏ పీఓ బి.రాహుల్ ఐఏఎస్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.



**-ఆరేళ్లుగా వంద శాతం ఫలితాలు :**

2020 నుంచి భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలలో ఇంటర్ చరిత్ర సబ్జెక్టులో వరుసగా ఆరేళ్లపాటు నూటికి నూరు శాతం పరీక్షా ఫలితాలు సాధించడంలో బాలయోగి కీలక పాత్ర పోషించారు. పాతికేళ్లుగా వివిధ ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో చరిత్ర అధ్యాపకుడిగా పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2000-2010 వరకు చరిత్ర, పౌరశాస్త్ర అధ్యాపకుడిగా, 2010-2013 వరకు మదర్ తెరిసా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా, 2017 -2020 వరకు భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చరిత్ర లెక్చరర్‌గా పనిచేశారు. 2020 నుంచి భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలలో సేవలందిస్తున్నారు. బాలయోగికి వరుసగా మూడోసారి అవార్డు లభించడంపై విద్యార్థినులు, తల్లిదండ్రులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షి ంచారు.

# గ్రీన్ భద్రాద్రి సేవలు అభినందనీయం

**-మొక్కల సంరక్షణకు ప్రాధాన్యమివ్వాలి: ఈఓ దామోదర్‌రావు**

భద్రాచలం క్రైమ్, ఆగస్టు 15(ప్రభాతవార్త):

పర్యావరణ పరిరక్షణతో పాటు భద్రాచలం పట్టణంలో పచ్చదనం పెంపొందించేందుకు గ్రీన్ భద్రాద్రి చేస్తున్న సేవలు అభినందనీయమని దేవస్థానం ఈఓ దామోదర్‌రావు అన్నారు.గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో శనివారం రామాలయం సమీపంలోని కుసుమ హరినాథ్‌బాబా గుడి పక్కన శివాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఈఓ దామోదర్‌రావు మొక్క నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటికి క్రమం తప్పకుండా నీరందిస్తూ సంరక్షి ంచాలని సూచించారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని, భవిష్యత్ తరాలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలని పిలుపునిచ్చారు. ఆలయ పరిసరాల్లో పచ్చదనం పెంపొందించడం వల్ల భక్తులకు మరింత ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షుడు ఆర్.రామకృష్ణరెడ్డి, కార్యదర్శి రంజిత్‌నాయక్, కోశాధికారి ఉప్పాడ రాంప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు."ఒక్క మొక్క నాటి-భవిష్యత్తును కాపాడండి" నినాదంతో భద్రాచలాన్ని హరిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని నిర్వాహకులు కోరారు.



## క్రాంతి విద్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

భద్రాచలం అర్బన్, ఆగస్టు 15 (ప్రభాతవార్త):

క్రాంతి విద్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో కరస్పాండెంట్ పానుగంటి సుమతి శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తొలుత జాతిపిత మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సుమతి శ్రీనివాస్ మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న భారతదేశం నేటి పరిస్థితుల్లో మరుగునపడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.



సమాజంలో అవినీతి,అరాచకం,స్వార్థ రాజకీయాలు,లంచగొండితనం పెరిగి నైతిక విలువలు దిగజారుతున్నాయని అన్నారు. అత్యంత ప్రతిభావంతులు సైతం మౌనం వహించడం సమాజానికి మంచిది కాదని పేర్కొన్నారు. విద్యార్థులు సామాజిక బాధ్యతను గుర్తించి దేశ అభివృద్ధికి పాటుపడుతూ విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు దేశ సంక్షేమం కోసం పాటుపడతామని ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఐ. హేమశిల్ప, ఉపాధ్యాయ, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ చేసిన అంగన్వాడీ టీచర్‌కు సన్మానం

దుమ్ముగూడెం, ఆగస్టు 15 (ప్రభాతవార్త):

దుమ్ముగూడెం మండల పరిధిలోని కొత్త మారేడుబాక అంగన్వాడి టీచర్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన కిలిమి చెల్లాయి పాపను భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. నరసాపురం గ్రామపంచాయతీ పరిధిలోనున్న కొత్త మారేడు బాక గ్రామం వద్ద అంగన్వాడీ కార్యాలయంలో ఈ సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తెల్లం సీతమ్మ మాట్లాడుతూ..గత 35 సంవత్సరాలుగా ఎంతోమంది చిన్నారులను తీర్చిదిద్దిన చెల్లాయి పాప సేవలు అభినందనీయమని ఆమె అంకితభావంతో గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, హెల్త్ సిబ్బంది, కొత్త దంతెనం సర్పంచ్ పొడియం సుబ్బారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూజారి సూర్య చంద్రరావు, వీరమాచినేని సునీల్, ఎస్సి సెల్ జిల్లా కార్యదర్శులు మోతుకూరి శ్రీకాంత్, కనుకు ముత్తయ్య, గోపాలకృష్ణ, అంజిబాబు, చైతన్య గ్రామస్తులు పాల్గొన్నారు.



# అన్నం ఫౌండేషన్‌లో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

**ఖమ్మం అర్బన్,ఆగస్టు 15 (ప్రభాతవార్త):**

ఖమ్మం నగరం బైపాస్ లోని అన్నం ఫౌండేషన్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని యూనిటీ ఇన్ డైవర్సిటి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆర్థోపెడిక్ అండ్ స్పైనల్ కార్డ్ సర్జన్ డాక్టర్ వజీరుద్దీన్ సహకారంతో మానవ సేవే మాధవ సేవ అంటూ స్థానిక ఖమ్మంలో గల అన్నం సేవా ఫౌండేషన్ ఆశ్రమంలోని అనాథలకు అన్నప్రసాదాల వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అనాథలకు భోజనం అందించి , వారితో కలిసి స్వాతంత్ర్య



దినోత్సవ వేడుకలను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. సమాజంలో సేవాభావం, మానవత్వం,ఐక్యతను పెంపొందించడమే తమ సంస్థ లక్ష్యమని యూనిటీ ఇన్ డైవర్సిటి స్వచ్ఛంద సంస్థ అధ్యక్ష కార్యదర్శులు కత్తి నెహ్రూ గౌడ్, షేక్ జాఫర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అనాథలకు అండగా నిలుస్తూ, పేదలు మరియు నిరాశ్రయులకు తమవంతు సహాయం అందిస్తున్నామని యూనిటీ ఇన్ డైవర్సిటీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనిటీ ఇన్ డైవర్సిటి స్వచ్ఛంద సంస్థ వైస్ ప్రెసిడెంట్ ఇ.డి.ఐ.జయరాజ్, అన్నం సేవా ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు, డైవర్సిటి స్వచ్ఛంద సంస్థ సభ్యులు గుండ్లపల్లి శేషగిరిరావు,హబీబ్,షెక్ మహబూ బక్సి, అన్నం సేవా ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## త్రివేణిలో త్రివర్ణ శోభ

**ఖమ్మం, ఆగస్టు 15 (ప్రభాత వార్త):**



80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం త్రివేణి స్కూల్స్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి,ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకావిష్కరణతో ప్రారంభమైన వేడుకల్లో విద్యార్థులు,ఉపాధ్యాయులు,సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డా.కె.ధనమూర్తి, ఎం.డి.,పల్మనాలజిస్ట్, కొప్పు చెస్ట్ హాస్పిటల్ పాల్గొని, పాఠశాల ప్రిన్సిపాల్‌తో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్రచౌదరి, గెస్ట్ ఆఫ్ ఆనర్ అప్పారావు, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీకృష్ణ, క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్వీఎం స్కూల్‌లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 15 (ప్రభాతవార్త):**




శ్రీనివాసనగర్‌లోని ఎస్వీఎం సెంట్రల్ పబ్లిక్ స్కూల్‌లో 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన స్కూల్ కరస్పాండెంట్ ఉమా కిషోర్ జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కిషోర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాల్ని స్మరించుకున్నారు. స్కూల్ డైరెక్టర్లు ఉమా, శ్రీధర్‌రావులు మాట్లాడుతూ మన దేశ స్వేచ్ఛ కోసం, సార్వభౌమత్వం కోసం రక్తం చిందించిన మహనీయుల అడుగుజాడల్లో నడవడమే మనం వారికి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ పి.వి.ఆర్ మురళీమోహన్, ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సర్వజ్ఞలో పంద్రాగస్టు వేడుకలు

**ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 15 (ప్రభాతవార్త):**




సర్వజ్ఞ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాఠశాల చైర్మన్ ఆర్.వి.నాగేంద్రకుమార్ హాజరై జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆర్.వి.నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ.. భారతదేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన మహనీయులందరినీ ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, తల్లిదండ్రులు,సిబ్బంది పాల్గొన్నారు.

## హార్వెస్ట్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 15(ప్రభాతవార్త):**



80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు హార్వెస్ట్ పాఠశాలలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల నడుమ ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ర్వెస్ట్ ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ, కరస్పాండెంట్ రవిమారుత్ ముఖ్యఅతిధిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ప్రిన్సిపల్ పార్వతీరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, ప్రైమరీ హెడ్.ఎమ్.మానస, అకడమిక్ ఇంచార్జ్ ఉమామహేశ్వరరావు, నాగరాజు,జాకీర్,శ్యామల,కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 80 స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**గాంధీచౌక్, ఆగస్టు 15(ప్రభాతవార్త):**



ఖమ్మం నగర ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు గుమ్మడవెల్లి శ్రీనివాస్ జిల్లా ఆర్యవైశ్య సంఘం కార్యాలయం నందు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో త్యాగదనుల, త్యాగఫలం ఈనాడు మనం అనుభవిస్తున్న ఈ స్వతంత్రం అని ముందు తరాల వారు కూడా త్యాగం ధనులను స్మరించుకోవాలని అన్నారు. ఖమ్మం నగరంలోని ఆర్యవైశ్య సోదరులకు 80 స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు గోళ్ళ రాధాకృష్ణమూర్తి, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి కడ వెండి శ్రీనివాస్, ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ పాలకవర్గం మాసెట్టి వరప్రసాద్, రాయపూడి రవికుమార్ రాయపూడి జయరాం, ఊటూరి లక్ష్మీ మ్నరసింహారావు, ఎడమ కంటి రామారావు, కూర శ్రీనివాస్, ఊర్లో పుల్లారావు, పబ్బతి ప్రదీప్, కంది బండ వేణుగోపాల్, ఎర్రం రామకృష్ణ, కొదుమూరి మోహన్ రావు, విన్నేమోరీ వెంకట సుబ్బారావు, కాజా వెంకటేశ్వరరావు, తుమ్మలపల్లి రవీందర్, వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ పాలకవర్గ ప్రధాన కార్యదర్శి దేవత అనిల్ కుమార్, ఆలయ పూజారి కిరణ్ పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అడిషనల్ డీసీపీ అడ్మిన్

**ఖమ్మం క్రైమ్,ఆగస్టు 15 ప్రభాతవార్త.**



80వ.భారత స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం పోలీస్ కమీషనర్ కార్యాలయం లో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు పోలీస్, హోంగార్డు, మినిస్ట్రీయల్ స్టాఫ్ సిబ్బందికి స్వాత్రంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలోశ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ స్కూల్ లో 80వ భారత స్వాత్రంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ చైర్ పర్సన్ శ్రీమతి నిష్ఠాశర్మ జెండా ఆవిష్కరించారు. ఆనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచారు. సిఏఆర్ హెడ్ క్వార్టర్స్‌సిటీ ఆర్మడ్ రిజర్వు హెడ్ క్వార్టర్స్ ఏ ఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్‌లో పంద్రాగస్టు వేడుకలు

**ఖమ్మం ఆగస్టు 15 (ప్రభాత వార్త):**



స్టెమ్‌స్పార్క్ రెజోనెన్స్ స్కూల్ శ్రీనగర్ ప్రాంగణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్స్ కొండా శ్రీధర్‌రావు, కొండా కృష్ణవేణి విచ్చేసి జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ బ్రిటిష్ నిరంకుశ పాలనలో భారతావని పేదరికం, అవిద్యతో అభివృద్ధి లేకుండా అణిచివేయబడిందని, నాటి భారత స్వాతంత్ర్య సమరయోధుల అలుపెరగని పోరాటం వారి త్యాగాల వలన సిద్ధించిన స్వాతంత్ర భారతదేశాన్ని ప్రపంచంలోనే ఉత్తమ దేశంగా ఎదగడానికి కారణమైంది అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరక్టర్ కొండా కృష్ణవేణి, ప్రిన్సిపాల్,బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గీతాంజలిలో ఘనంగా స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు

**ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 15 (ప్రభాత వార్త):**



ఖమ్మం పట్టణంలోని శ్రీనివాసనగర్‌లోని గీతాంజలి విద్యానికేతన్ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘన ంగా నిర్వహించారు. తొలుత పాఠశాల డైరెక్టర్లు టి.పద్మ, టి.అరుణ్‌లు స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన దేశ నాయకుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. పాఠశాల కరస్పాం డెంట్ టి.వి. అప్పారావు జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# సింగరేణికి కొత్త బలం.. భవిష్యత్తుకు బలమైన పునాది

**కొత్త బ్లాకులతో విస్తరణకు శ్రీకారం**

**రాష్ట్ర విద్యుత్ అవసరాలే తొలి ప్రాధాన్యం**

**సింగరేణి ప్రకాశం స్టేడియంలో**

**పంద్రాగస్టు సెంట్రల్ వేడుకలు**

**పాల్గొన్న సింగరేణి సీఎండీ బుద్ధా ప్రకాష్ జ్యోతి**

**కొత్తగూడెం, ఆగష్టు 15 ప్రభాతవార్త:**

ఒకప్పుడు బొగ్గు ఉత్పత్తికే పరిమితమైన సింగరేణి.. ఇప్పుడు కొత్త గనులు, కీలక ఖనిజాలు, ఆధునిక సాంకేతికత, వ్యాపార విస్తరణతో భవిష్యత్తు వైపు అడుగులు వేస్తోంది. కొత్త బొగ్గు బ్లాకుల సాధన సంస్థకు మరింత బలాన్ని చేకూర్చగా.. ఇతర రంగాల్లోకి విస్తరించే ప్రయత్నాలు సింగరేణి భవిష్యత్ ప్రస్థానానికి కొత్త దిశను చూపుతున్నాయని సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి తెలిపారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో నిర్వహించిన సెంట్రల్ ఫంక్షన్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన సింగరేణి ప్రస్తుత పరిస్థితి, భవిష్యత్ లక్ష్యాలను వివరించారు.

**రెండు బ్లాకులు.. వందల మిలియన్ టన్నుల బొగ్గు**

సింగరేణి ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న తాడిచర్ల2 బ్లాక్‌కు మైనింగ్ లీజు లభించిందని సీఎండీ తెలిపారు. ఈ బ్లాక్ ద్వారా సుమారు 340 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే అవకాశం ఉందని, దాదాపు 40 ఏళ్లపాటు మైనింగ్ కొనసాగించవచ్చన్నారు. మరోవైపు మణుగూరు ప్రాంతానికి కీలకమైన పీకే ఓసీ2 డిప్‌సైడ్ బ్లాక్ సింగరేణి వశం కావడం ద్వారా సుమారు 120 మిలియన్ టన్నుల బొగ్గును వెలికితీసే అవకాశం లభించిందన్నారు. ఈ రెండు బ్లాకులు భవిష్యత్తులో సింగరేణి ఉత్పత్తి సామర్థ్యానికి వెన్నుదన్నుగా నిలుస్తాయని పేర్కొన్నారు.

**బొగ్గు దాటి.. కీలక ఖనిజాల వైపు**

సింగరేణి భవిష్యత్ విస్తరణ కేవలం బొగ్గుకే




పరిమితం కాదని సీఎండీ స్పష్టం చేశారు. క్రిటికల్ మినరల్స్ రంగంలోకి ప్రవేశిస్తున్న సంస్థ.. కర్ణాటకలోని దేవదుర్గ ప్రాంతంలో బంగారం, రాగి ఖనిజాల అన్వేషణకు లైసెన్సు పొందిందన్నారు. అదే విధంగా ఓపెన్‌కాస్ట్ గనుల్లో లభించే రేర్ ఎర్త్ ఎలిమెంట్స్‌ను వెలికితీసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని తెలిపారు. కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన జియో సైన్స్ ల్యాబొరేటరీ ఈ అన్వేషణలకు కీలకంగా మారనుందని వివరించారు.

**సింగరేణి ముందున్న అసలు సవాలు ఇదే..**

కొత్త గనులు వస్తున్నప్పటికీ పోటీ మార్కెట్లో నిలబడాలంటే తక్కువ ఖర్చుతో నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేయాల్సిందేనని సీఎండీ స్పష్టం చేశారు. రక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూనే ఉత్పత్తి, ఉత్పాదకత పెంచాలని సూచించారు. భారీ యంత్రాలు, మానవ వనరులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని.. ఖర్చులను నియంత్రించాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ఆధునిక మైనింగ్ విధానాలు, సాంకేతికతను విస్తృతంగా వినియోగించడం ద్వారా సంస్థను మరింత పోటీ సామర్థ్యంతో ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.

**రాష్ట్ర విద్యుత్‌కు సింగరేణి అండ**

తెలంగాణలో విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అవసరమైన బొగ్గును సమర్థవంతంగా సరఫరా చేయడం సింగరేణి ప్రధాన బాధ్యతగా కొనసాగుతుందని సీఎండీ తెలిపారు. ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి ఉత్పత్తి అవుతున్న బొగ్గును ఎస్టీపీపీకి తరలించడం సంస్థ చరిత్రలో ముఖ్యమైన మైలురాయిగా పేర్కొన్నారు.

**సంక్షేమంతో పాటు సంస్థ బలోపేతం**

కార్మిక సంక్షేమానికి యాజమాన్యం కట్టుబడి ఉందని సీఎండీ తెలిపారు. వైద్య సేవలను మరింత మెరుగుపరచడంలో భాగంగా రామగుండం ఏరియా ఆసుపత్రిలో క్యాథ్ ల్యాబ్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. "సింగరేణి భవిష్యత్తు కేవలం కొత్త గనుల్లో లేదు.. ప్రతి ఉద్యోగి పనితీరు, భద్రత, ఉత్పాదకత, సంస్థ పట్ల అంకితభావంలో ఉంది" అనే సందేశంతో సీఎండీ తన ప్రసంగాన్ని ముగించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కకు సంస్థ అభివృద్ధికి అందిస్తున్న సహకారానికి సీఎండీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి సూర్య నారాయణ, డైరెక్టర్(ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (పర్సనల్ మరియు ఫైనాన్స్) గౌతమ్ పోట్రు, ఐఏఎస్, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం. తిరుమలరావు, గుర్తింపు, ప్రాతినిధ్య, అధికార సంఘాల నాయకులు వి.సీతారామయ్య, త్యాగరాజన్, పెద్ది నర్సింహులు, వివిధ విభాగాల జీఎంలు, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల నుంచి ఎంపికైన ఉత్తమ కార్మికులను, అధికారులను సంస్థ సీఎండీ తో పాటు అతిథులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో అలరించాయి.

## కోర్ట్ లో ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**కొత్తగూడెం లీగల్, ఆగష్టు 15 ప్రభాతవార్త:**



కొత్తగూడెం జిల్లా కోర్టులో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.ప్రేమలత పోలీసుల వందనాన్ని స్వీకరించిన అనంతరం జాతీయ పతకాన్ని ఎగురవేసి ప్రారంభిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోంది అని అన్నారు. నేను అనే భావన నుండి మనం అనే భావనతో ఉంటే మనలో అసమానతలు ఉండవన్నారు. స్వాతంత సాధనకు అమరుల త్యాగాలను యువత స్ఫూర్తిగా తీసుకోవన్నారు.. అనంతరం స్వాతంత్ర దినోత్సవ న్ని పురసష్కరించుకొని న్యాయవాదులకు, న్యాయశాఖాధికారులకు, సిబ్బంది కి నిర్వహించిన వివిధ క్రీడల్లో గెలుపొందిన వారికీ బహుమతులు అందచేశారు. న్యాయమూర్తులు రాజేందర్, కవిత కర్నాటి, పూజిత, రవికుమార్, జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కిరణ్ కుమార్ ముదల్కర్, ప్రధాన కార్యదర్శి మహేష్ గడిపెల్లి, కార్యవర్గ సభ్యులు గడదాసు నాగరాజు, బానోత్ దేవదాస్, ఉమా, దొడ్డ ప్రసాద్, సంధ్యారాణి, సీనియర్,జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## సహకార సంఘం అద్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం

**కొత్తగూడెం టౌన్, ఆగష్టు 15 ప్రభాతవార్త:**




80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కొత్తగూడెం సహకార సంఘంలో అధ్యక్షులు మండే వీర హనుమంతరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సంఘ సభ్యులకు రైతులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు సంఘము నుండి గేదెల రుణములు, పంట రుణములు తీసుకొని సకాలంలో వడ్డీ చెల్లించి సంఘ అభివృద్ధికి, వ్యక్తిగతంగా రైతుల అభివృద్ధికి సంఘం పాటుపడుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్ కర్నాటకపు రామచంద్ర రావు సంఘ సిబ్బంది పాల్గొన్నారు. అదే విధంగా గరీబుపేట పంచాయతీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో సర్పంచ్ దివ్య తేజ ఉపేందర్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఉపసర్పంచ్ వెంకన్న, పాలకవర్గం, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

**సొసైటీ అధ్యక్షులు కొత్వాల**

**పాల్వంచ టౌన్, ఆగష్టు 15 ప్రభాతవార్త:**



రైతు సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు, డి.సి.ఎం.ఎస్ మాజీ ఛైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. 80 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ కార్యాలయం ఎదుట కొత్వాల పతాకావిష్కరణ చేశారు. సొసైటీ వైస్ ప్రెసిడెంట్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామ్మోహన్ రావు, కనగాల నారాయణరావు చౌగాని పాపారావు, భూక్యా కిషన్ మరియు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ**

**కొత్తగూడెం క్రైమ్, ఆగష్టు 15 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన మహనీయుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా మనకు లభించిన స్వేచ్ఛను కాపాడుకుంటూ దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వ పరిరక్షణలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని ఎస్పీ అన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ శాంతిభద్రతలను పరిరక్షి ంచడంతో పాటు నేరాల నివారణలో మరింత సమర్థవంతంగా పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పోలీసు అధికారులకు, సిబ్బందికి సూచించారు. అనంతరం పోలీసు అధికారులకు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు,అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ వేడుకల్లో పోలీసు అధికారులు, సిబ్బంది, చిన్నారులు పాల్గొన్నారు.



## సైనికుడి చేతుల మీదుగా త్రివర్ణ పతాకం

**కొత్తగూడెం విలేఖరుల వినూత్న సెల్యూట్**

**కొత్తగూడెం టౌన్, ఆగష్టు 15 ప్రభాతవార్త:**



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కొత్తగూడెం విలేఖరులు ప్రత్యేక సందేశాన్ని చాటిచెప్పారు. ఆగస్టు 15న కొత్తగూడెం ప్రెస్ క్లబ్లో నిర్వహించిన జాతీయ పతాక కార్యక్రమంలో పలు కీలక సైనిక ఆపరేషన్లతో పాటు అబ్దుల్ కలాంకు పర్సనల్ టీంలో పాల్గొన్న రిటైర్డ్ ఆర్మీ అధికారి మెరైన్ కమాండ్ ఫోర్సుకు చెందిన కొత్తగూడెం బిడ్డ వేముల సతీష్ కుమార్ చేతుల మీదుగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. మెరైన్ కమాండ్ ఫోర్సులో తెలంగాణ నుంచి నలుగురు ఉండగా అందులో మన కొత్తగూడెం జిల్లా నుంచి ఏకైక వ్యక్తి సతీష్ కావడం మన గర్వకారణం. దేశ సరిహద్దుల్లో సేవలందించిన మాజీ సైనికుడిని స్వాతంత్ర్య వేడుకలకు ముఖ్య అతిథిగా ఆహ్వానించి గౌరవించడం కొత్తగూడెం ప్రెస్ క్లబ్బులో కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్వాతంత్రం కోసం ఎందరో త్యాగాలు చేశారు. స్వాతంత్రం అనంతరం దేశ సరిహద్దులను కాపాడేందుకు సైనికులు నిరంతరం సేవలందిస్తున్నారు. అలాంటి సైనికుడి చేతుల మీదుగా జాతీయ పతాకాన్ని ఎగురవేయించడం ద్వారా ఆయన సేవలకు గౌరవం తెలిపారు. ఈ ప్రోగ్రాంలో సీనియర్ రిపోర్టర్లు మోటమర్రి రామకృష్ణ, లోగాని శ్రీనివాస్, వెలుగు స్టాఫ్ రిపోర్టర్ పోతు రాజేందర్, సాక్షి స్టాఫ్ రిపోర్టర్ కృష్ణ గోవింద్, జనం సాక్షి స్టాఫ్ రిపోర్టర్ ఇమంది ఉదయ్ కుమార్, తెలంగాణ వాణి స్టాఫ్ రిపోర్టర్ అఫ్జల్ పఠాన్, విలేకరులు ఎర్ర ఈశ్వర్, జునుమాల రమేష్, కృష్ణారావు, కలాం, కృష్ణంరాజు, రేష్వంత్ పండుగ , రామకృష్ణ ,దశరథ్ రజువా, ప్రభాకర్ రెడ్డి, రాజేష్, హుస్సేన్, చాంద్, లింగయ్య, జంపన్న తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ రవాణా వ్యవస్థ మెరుగుదల ప్రభుత్వ ప్రాధాన్యత..

## డిప్యూటీ సీఎం భట్టి

**బోనకల్, ప్రభాతవార్త:**

గ్రామీణ రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం, గ్రామీణ ప్రాంతాల రూపురేఖలను మార్చడమే లక్ష్యంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు శనివారం పలు కీలక అభివృద్ధి పనులకు వేడుకగా శంఖుస్థాపనలు చేశారు. బోనకల్ మండలంలో రూ. 7.66 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ముఖ్యమైన అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి శంకుస్థాపనలు చేశారు. బోనకల్ మండలం చొప్పకట్లపాలెం గ్రామం నుండి దబ్బాకుపల్లి గ్రామం వరకు రూ. 4 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న



బీటీ లింక్ రోడ్డు పనులకు, చొప్పకట్లపాలెం ఎస్సీ కాలనీలో రూ. 1.06 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత రహదారుల (ఇంటర్నల్ సీసీ రోడ్లు) నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. బీటీ రోడ్డు నిర్మాణంతో గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం కానున్నాయి. అనంతరం రామాపురం గ్రామం నుండి పాతర్లపాడు వరకు రూ. 2.60 కోట్ల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు కూడా డిప్యూటీ సీఎం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.

గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచుతామని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రహదారుల నిర్మాణంతో గ్రామాలకు మెరుగైన రవాణా వసతులు అందుబాటులోకి వస్తుండటంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఎస్ ఈ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఈ యుగంధర్ రావు, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, బోనకల్ తాసిల్దార్ సుధాకర్ వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్య ద్వారానే సామాజిక వికాసం.. డిప్యూటీ సీఎం భట్టి

## యంగ్ ఇండియా స్కూల్ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన భట్టి

**బోనకల్, ప్రభాతవార్త:**

విద్య ద్వారానే సామాజిక వికాసం సాధ్యం అవుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. అక్షరమే ఆయుధంగా మలుచుకొని తెలంగాణ బిడ్డలు చదువుకొని బాగా ఎదగాలన్నారు. అక్షరం ద్వారానే అంతరాలు లేని సమాజం నిర్మాణ అవుతుందన్నారు. శనివారం మండలం లక్ష్మీపురం లో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను క్షేత్ర స్థాయిలో డిప్యూటీ సీఎం, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, నిర్మాణ పనుల్లో ఎక్కడ ఆలస్యం అలసత్వం ఉండకూడదని గుత్తేదారులకు, అధికారులకు తెలిపారు. యంగ్ ఇండియా



పాఠశాల పనులను మరింత వేగవంతం చేయాలని గుత్తేదారులను ఆదేశించారు. నిర్మాణ కార్మికుల సంఖ్యను పెంచుకుని, పనులను మరింత వేగవంతం చేయాలన్నారు. నిర్మాణంలో ఉన్న తరగతి గదులను, హాస్టల్ సముదాయాలను, సైన్స్, కంప్యూటర్స్ ఇతర ల్యాబ్ భవనాలను డిప్యూటీ సీఎం పరిశీలించారు. కిచెన్, డైనింగ్ హాల్ లో జరుగుతున్న నిర్మాణ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. జూనియర్ హాస్టల్స్ విభాగానికి సంబంధించి నాలుగు నిర్మించాల్సి ఉండగా ఇప్పటికే మూడు పూర్తయ్యాయని అధికారులు డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఇతర నిర్మాణాలను



కూడా కేలండర్ ప్రకారం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కుల, మత, వర్గ, ప్రాంత, ధనిక, పేద తారతమ్యాలు లేకుండా అందరూ ఒకేచోట చదువుకోవాలని లక్ష్యంతోనే ఈ పాఠశాలలను రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం అన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఒకే చోట విద్యను అభ్యసిస్తే వసుధైక కుటుంబ భావన అందరిలోనూ ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఇఈ బుగ్గయ్య, ఆర్ అండ్ ఎస్ ఈ యుగంధర రావు, పిఆర్ ఎస్ ఈ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, తాసిల్దార్ సుధాకర్. అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# నిజమైన దేశభక్తులు కమ్యూనిస్టులే.

**...చింతకాని ప్రభాతవార్త ఆగస్టు 15**

స్వాతంత్ర ఉద్యమ సమయంలో లేని వాళ్ల దాని కోసం పోరాటం చేయని వారు నేడు దేశభక్తు లుగా చలామణి అవుతున్నారని సిపిఎం డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు తెలిపారు స్థానికసిపిఎం పార్టీ కార్యాలయంలో 80 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగరవేసారు డివిజన్ కార్యదర్శి మ డిపల్లి గోపాలరావు మాట్లాడుతూ నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వ ఈ దేశంలో మతాల మధ్య కులాల మధ్య ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతూ తన రాజకీయ మనుగడ నిలుపుకునేందుకు ప్రయత్నం చేస్తుందని ఆయన అన్నారు అంతేకాకుండా భారత రాజ్యాంగాన్ని కూడా మార్చేందుకు ప్రయత్నించిందని మత విద్వేషాలు రెచ్చగొడుతుందని తెలిపారు బిజెపి నాయకులు కేవలం వారు మాత్రమే దేశభక్తులని మిగతా వారు ఎవరు దేశభక్తులు కాదని ప్రభుత్వ విధానాలు ప్రశ్నిస్తే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తే వీరు దేశద్రోహులని రాజ్యద్రోహం కేసులు పెడుతు న్నారని మండిపడ్డారు బిజెపి వారు నిజమైన దేశభక్తులు కాదనీ వారి దేశానికి ద్రోహం చేసిన వారన్నారు భారత స్వతంత్ర ఉద్యమంలో కమ్యూనిస్టులుగా ఉన్నవాళ్లు సోషలిస్టులుగా ఉన్నవాళ్లు భగత్ సింగ్ ,రాజ్ గురు సుఖదేవ్ అల్లూరి సీతారామరాజు సుభాష్ చంద్రబోస్ లాంటి ఎంతోమంది దేశ స్వాతంత్రం కోసం పోరాటాల చేసి ప్రాణాలర్పించారని తెలియజేశారు ఒక్కరైనా నాడు ఉన్న ఆర్ఎస్ఎస్ కార్యకర్త పైన గాని నాయకుడు పైన గాని ఒక్క కేసు గాని ఒక పోరాటం గాని చేసిన చరిత్ర ఉందా అని ఒకరైన స్వాతంత్ర ఉద్యమంలోలో ప్రాణాలు అర్పించారా అని ఆయన ప్రశ్నించారు ఆనాడు ఆర్ఎస్ఎస్ స్వతంత్ర ఉద్యమానికి వ్యతిరేకంగా బ్రిటిష్ వారికి అనుకూలంగా పని చేసిందని నేడు బిజెపి



ప్రభుత్వం దేశ ప్రజల బాగోగులు పక్కనపెట్టి అమెరికాకు ట్రంప్ కు ఊడిగం చేస్తున్నారని భారత దేశ సార్వభౌమత్వాన్ని అమెరికాకు తాకట్టు పెట్టారని చెప్పారు అందుకే భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని సమానత్వాన్ని లౌకిక తత్వాన్ని కాపాడుకునే దానికోసం సిపిఎం పార్టీ పనిచేస్తుందని ఆ రకంగా తెలియజేయడానికి ఈరోజు స్వతంత్ర వేడుకలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు తోటకూర వెంకట నరసయ్య బల్లి వీరయ్య ఉపేందర్ నన్నక కృష్ణమూర్తి మడిపల్లి కిరణ బాబు పులియజ్ఞ నారాయణ మేకపోతుల శీను లోయ అనిత గడ్డం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# గోపాలపురం కమ్యూనిటీ హాల్ వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కామేపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త:**

కామేపల్లి పంచాయతీ పరిధిలోని గోపాలపురం ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద తొలిసారి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. 80వ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ నాయకులు, వార్డు మెంబర్ ఏనూటి శ్రీను ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నా రు. ఈ సందర్భంగా శ్రీను జాతీయ జెండాను ఆవిష్క రించి వేడుకల విశిష్టతను వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమాన్ని వివరించారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తొలిసారి ఘనంగా నిర్వహించిన ఈ వేడుకలలో మాజీ సర్పంచ్ అజ్మీర రాందాస్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ రాయల లక్ష్మయ్య, కాంగ్రెస్ నాయకులు గుడివాడ శ్రీనివాస్, అజ్మీర అఖిల్, ఏనూటి బాబు, గంపల అచ్చిబాబు, కురం సుధాకర్, అజ్మీర నాగు, కాలనీవాసులు, గ్రామస్తు లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





# ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**చింతకాని ప్రభాత వార్త**



80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మండలం లో శనివారం ఘనంగా నిర్వహించారు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో, విద్యాసంస్థలు, రాజకీయ పార్టీల కార్యాలయాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు వందేమాతరం గీతం ఆలాపన తో స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ప్రారంభమయ్యాయి తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ బాబ్జి ప్రసాద్ పోలీస్ స్టేషన్ కార్యాలయాలలో ఎస్సై గజ్జల నరేష్ ,ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీ సుంచు శ్రీనివాసరావు, చింతకాని ఆసుపత్రిలో డాక్టర్ ఎండి అల్తాఫ్, సిపిఎం కార్యాలయంలో ఆ పార్టీ డివిజన కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, చింతకాని సొసైటీ కార్యాలయంలో చైర్మన్ కొండపల్లి శేఖర్ రెడ్డి,మత్కేపల్లి మార్కెట్ యార్డులో చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు ఐకెపి కార్యాలయంలో ఏపిఎం నాగ పుల్లారావు తదితరులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు శ్రీ గ్లోబల్ నాగులవంచ విద్యాసంస్థల్లో అధినేత ఇనుకుల్లా దివాకర్ రెడ్డి , ఆయా గ్రామాల ప్రభుత్వ కార్యాలయాల్లో పాఠశాలల్లోజాతీయ జెండాను ఎగరవేశారు

# పలువురికి ఉత్తమ ప్రశంసల అవార్డులు...







**.చింతకాని ప్రభాతవార్త**

స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనపరిచిన ప్రభుత్వ ఉద్యోగులకు శనివారం డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేశారు ఇందులో భాగంగా చింతకాని తాసిల్దార్ బాబ్జి ప్రసాద్, తాసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్గా పనిచేస్తున్న స్వరూప , జగన్నాధపురం రైతు వేదికలో అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న భక్తుల కార్తీక్, వసతి గృహ సంక్షేమ అధికారిగా కొత్త వెంకటేశ్వరరావు కు ఉత్తమ ప్రశంస పుష్కరాలు అందుకున్నారు ఉత్తమ అవార్డులు అందుకున్న అధికారులకు మండలంలో పలువురు ప్రముఖులు రాజకీయ నాయకులు ప్రశంసల జల్లు కురిపించారు

# మండలంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు...

**. బోనకల్, ప్రభాతవార్త :**



మండలంలో 80 వ స్వతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ సుధాకర్. మండల పరిషత్ కార్యాలయం వద్ద స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి. ప్రభుత్వ కళాశాల వద్ద ప్రిన్సిపాల్. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ ఎం రవి. ఎన్ఎస్పి సబ్ డివిజన్ వద్ద డి ఈ తమ్మారపు వెంకటేశ్వర్లు. పి హెచ్ పి వద్ద డాక్టర్ కావ్య. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ బానోత్ జ్యోతి. బోనకల్ కోపరేటివ్ సొసైటీ వద్ద అధ్యక్షులు చావా వెంకటేశ్వరావు. మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద. వివిధ ప్రభుత్వ ప్రైవేట్ కళాశాలలోను. వివిధ పార్టీ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగరవేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మణరావు. సూపరిటెంట్ ప్రభాకర్. ఏపిఎం కే వెంకటేశ్వర్లు. ఆర్ఐ ఎస్ నరసింహారావు. ఆర్ ఐ మైథిలి. రాజకీయ పార్టీ నాయకులు వెంగళ ఆనందరావు. దొండపాటి నాగేశ్వరరావు. బానోత్ కొండ. గాలి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు

# భద్రాద్రి కొత్తగూడెం సమగ్ర అభివృద్ధే లక్ష్యం

## రైతు సంక్షేమం నుంచి పర్యాటకం, విద్య అన్ని రంగాలకు ప్రాధాన్యం

ప్రగతి మైదానంలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు...

గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు, పర్యాటక అభివృద్ధి

పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

అలరించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు...

**కొత్తగూడెం, ఆగస్టు 15 ప్రభాతవార్త:** స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాల స్ఫూర్తితో దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం ప్రగతి మైదానంలో ఏర్పాటు చేసిన అధికారిక వేడుకల్లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా ఎస్పీ రోహిత్ రాజులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు అనంతరం గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా పోలీసులు నిర్వహించిన కవాతు వందనాన్ని స్వీకరించారు ఓపెన్ టాప్ జీప్ లో ప్రజలకు అభివాదం చేశారు .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమం నుంచి యువత ఉపాధి, మహిళా సాధికారత నుంచి పేదల సంక్షేమం, విద్య-వైద్యం నుంచి సాగునీరు, పారిశ్రామిక అభివృద్ధి వరకు అన్ని రంగాలకు సమ ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తెలిపారు. "సీతారాముల నడయాడిన పవిత్ర భూమి.. సింగరేణి, కేటీపీఎస్ వంటి పారిశ్రామిక సంస్థలకు నిలయం.. గోదావరి, కిన్నెరసాని నదులతో ప్రకృతి అందాలకు నెలవు అయిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం" అని పేర్కొన్నారు.

### సీతారామ ప్రాజెక్టుతో సాగునీటి విప్లవం

ఉభయ జిల్లాల రైతులకు సాగునీరు అందించే సీతారామ ఎత్తిపోతల పథకానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తెలిపారు. ప్రధాన కాలువ, మూడు పంపుహౌస్‌ల పనులు పూర్తయ్యాయని, ఎన్కూర్ లింక్ కెనాల్ ద్వారా 1,11,818 ఎకరాల నాగార్జునసాగర్ ఆయకట్టుకు నీరు అందించామని చెప్పారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు ఆశించిన స్థాయిలో లేకపోయినా గోదావరి జలాలను సీతారామ ఎత్తిపోతల ద్వారా మళ్లించి రైతుల పంటలను కాపాడగలిగామని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా 1,57,574 ఎకరాలకు కొత్తగా సాగునీరు, మరో 42,935 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. పెద్దవాగు, తాలిపేరు, కిన్నెరసాని ప్రాజెక్టుల ద్వారా 37,060 ఎకరాలకు, చిన్న నీటిపారుదల వనరుల ద్వారా మరో 1.29 లక్షల ఎకరాలకు పైగా సాగునీరు అందుతోందని తెలిపారు.

### రహదారులు, రవాణాకు పెద్దపీట

జిల్లాను నలువైపులా ప్రధాన ప్రాంతాలతో అనుసంధానించేలా రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి తెలిపారు. జగదల్‌పూర్-అమరావతి జాతీయ రహదారి నిర్మాణం పూర్తయిందని, కొత్తగూడెం-హైదరాబాద్ వయా వలిగొండ రహదారి పనులు పురోగతిలో ఉన్నాయని చెప్పారు. కొత్తగూడెం-ఇల్లెందు-జగ్గయ్యపేట, భద్రాచలం - ఏటూరునాగారం - కౌతాల రహదారులతో పాటు కొత్తగూడెం- ములకలపల్లి- దమ్మపేట మీదుగా ఏలూరు వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి కొత్త ప్రతిపాదనలు రూపొందించామని తెలిపారు.



### భద్రాచలం ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధికి రూ.350 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని భద్రాచలాన్ని దేశంలోనే ప్రముఖ ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. భద్రాచలం వద్ద గోదావరిపై రెండో వంతెన పూర్తయిందని, వరదల నుంచి పట్టణాన్ని రక్షించేందుకు కరకట్ట విస్తరణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. పాండురంగాపురం-మల్కాన్‌గిరి రైల్వే లైన్ మంజూరైందని, భక్తుల సౌకర్యార్థం సారపాక వరకు పనులను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

### గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు, పర్యాటక అభివృద్ధి

కొత్తగూడెంలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు ఫీజిబిలిటీ రిపోర్టు ఆధారంగా భూసేకరణ తదితర చర్యలు చేపడుతున్నామని మంత్రి వెల్లడించారు. భద్రాచలంలో ఆదివాసీల చరిత్ర, సంస్కృతిని తెలియజేసేలా ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేశామని, కొత్తగూడెంలో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరుతో దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. భద్రాచలం, పర్ణశాల, కిన్నెరసాని ప్రాంతాలను అనుసంధానించి పర్యాటకంగా అభివృద్ధి చేస్తే యువతకు భారీగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు.

### రైతు సంక్షేమమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యం

జిల్లాలో 63,614 మంది రైతులకు రూ.455.33 కోట్ల రుణమాఫీ చేశామని మంత్రి తెలిపారు. జిల్లాలో ఇప్పటికే 91,438 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు జరుగుతోందని, భద్రాద్రి కొత్తగూడెంను తెలంగాణ ఆయిల్‌పామ్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఆయిల్‌పామ్‌తో పాటు కోకో, మిర్చి, పత్తి ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించి రైతుల ఆదాయం, యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పేదలు, మహిళలకు ప్రభుత్వ అండగా జిల్లాలో 9.67 లక్షల మందికి పైగా ప్రజలు ఆహార భద్రత పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. జిల్లాలో 1,88,964 మంది విద్యుత్ వినియోగదారులు గృహజ్యోతి పథకం ద్వారా ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఇప్పటివరకు 5.44 కోట్ల ఉచిత ప్రయాణాలు జరిగాయని వెల్లడించారు. ఇందిరా మహిళా శక్తి, స్త్రీ నిధి ద్వారా మహిళా సంఘాలకు రుణాలు అందిస్తూ స్వయం ఉపాధి, వ్యాపారాలకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద జిల్లాలో ఇప్పటివరకు 19,008 ఇళ్లను లబ్ధిదారులకు అందించామని తెలిపారు.

### విద్య, వైద్య రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యం

ప్రభుత్వ వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులు రూ.230 కోట్లతో కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. జిల్లాలో ఐదు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని, గ్రామీణ ప్రాంతాల పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని చెప్పారు. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని, బూర్గంపాడు, అశ్వాపురం, పినపాక, గుండాల ప్రాంతాల్లో నాలుగు కొత్త డయాలసిస్ కేంద్రాలు మంజూరు చేశామని తెలిపారు.

### ఆదివాసీ సంక్షేమానికి ప్రత్యేక దృష్టి

గిరిజనులు అధికంగా నివసించే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తెలిపారు. రహదారులు, విద్య, వైద్యం, తాగునీరు, విద్యుత్, ఉపాధి అవకాశాలను మరింత మెరుగుపరుస్తామని చెప్పారు. "భద్రాద్రి కొత్తగూడెంను కేవలం పరిశ్రమల జిల్లాగా కాకుండా వ్యవసాయం, పరిశ్రమలు, పర్యాటకం, విద్య, వైద్యం, ఆదివాసీ సంక్షేమం, యువత ఉపాధి, మహిళా సాధికారతలో ముందుండే సమతుల్య అభివృద్ధి జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం" అని మంత్రి స్పష్టం చేశారు.

### ప్రజల భాగస్వామ్యంతోనే సమగ్ర అభివృద్ధి

జిల్లా అభివృద్ధి ఒక్క ప్రభుత్వంతోనే సాధ్యం కాదని, ప్రజల భాగస్వామ్యం, ప్రజాప్రతినిధుల సహకారం, అధికార యంత్రాంగం సమన్వయం, ఉద్యోగుల కృషి, ప్రజల సూచనలు అవసరమని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలను కాపాడుతూ అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. జిల్లా అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి, జిల్లా కలెక్టర్, అధికారులు, ప్రజాప్రతి నిధులు, ఉద్యోగులు, పాత్రికేయులు, జిల్లా ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు మాదకద్రవ్యాల నియంత్రణకు కృషి చేస్తున్న ఎస్పీ, పోలీసు అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినం దించారు. జిల్లాలోని అన్ని శాఖలు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శకటాలను పరిశీలించారు వివిధ పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి అనంతరం స్వాతంత్ర సమరయోధులను సన్మానించారు ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులు అధికారులకు ప్రశంస పత్రాలను అందజేశారు.



# స్మార్ట్ రేషన్ కార్డులతో పేద కుటుంబాలకు సంక్షేమ పథకాల భరోసా...

**ఖమ్మం జిల్లాలో 62 వేల కొత్త రేషన్ కార్డులు..**

**సుమారు 2 లక్షల మందికి ప్రయోజనం**

**ప్రతి నియోజకవర్గంలో రూ. 200 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు**

**మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం..**

**స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త;** స్మార్ట్ రేషన్ కార్డులతో పేద కుటుంబాలకు సంక్షేమ పథకాల భరోసా లభిస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఖమ్మం ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ నేడు స్వాతంత్ర్య దినోత్సవాన్ని కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ఘనంగా నిర్వహించుకుంటున్నామని అన్నారు. బ్రిటిష్ పాలనలో శతాబ్దాల పాటు బానిసలుగా జీవించిన భారతీయులు స్వాతంత్రం కోసం ఎన్నో పోరాటాలు చేశారని , 1885లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆవిర్భవించిన అనంతరం బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా సాగిన స్వాతంత్ర్య ఉద్యమంలో ఎందరో పోరాట యోధులు ప్రాణత్యాగం చేశారని, మరెందరో దశాబ్దాల పాటు జైళ్లలో గడిపారని గుర్తు చేశారు. వారి త్యాగాలు, పోరాటాల ఫలితంగానే నేడు భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా ఆవిర్భవించిందని, ప్రజలు తమ ప్రభుత్వాలను తామే ఎన్నుకుంటూ స్వేచ్ఛగా జీవించే అవకాశం లభించిందని పేర్కొన్నారు.ప్రజాప్రభుత్వం రాష్ట్రంలోని పౌరులకు రేషన్ కార్డుల ద్వారా కొత్తగా అదనంగా డిజిటల్ కార్డులను అందజేసి ఎటువంటి ఆహార కొరత లేకుండా ప్రజలకందరికీ అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టామని, రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలు ఉండగా 1,06,28,092 కుటుంబాలకు రేషన్ కార్డులు అందిస్తున్నామని, 3.42 కోట్లకు పైగా లబ్ధిదారులకు నెలకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్నబియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. మార్కెట్‌లో కిలో సన్నబియ్యం ధర రూ.55 వరకు ఉన్నప్పటికీ పూర్తి ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తూ పేదలకు ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, సన్నబియ్యం పంపిణీ చేయకుండా దొడ్డు బియ్యం మాత్రమే పంపిణీ చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి కొత్త లబ్ధిదారులకు ప్రయోజనం కల్పించామని తెలిపారు.రేషన్ కార్డు కేవలం బియ్యం పొందేందుకు మాత్రమే కాకుండా పేద కుటుంబాలకు అన్ని సంక్షేమ పథకాలకు అర్హత కల్పించే ముఖ్యమైన ఆధారమని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచామని, కొత్త రేషన్ కార్డు పొందిన కుటుంబాలు కూడా ఆరోగ్యశ్రీ ప్రయోజనం పొందుతాయని అన్నారు.రేషన్ కార్డుల ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్ల వంటి సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందవచ్చని తెలిపారు. ప్రజా ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుందని, ప్రభుత్వంలోని ప్రతి రూపాయిని పేద కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు వినియోగిస్తున్నామని చెప్పారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఇప్పటివరకు ఆర్టీసీకి రూ.10,700 కోట్లు చెల్లించామని తెలిపారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని, గురుకుల విద్యార్థుల డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచామని చెప్పారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో రూ.200 కోట్ల వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నామని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళలకు ఇందిరమ్మ చీరలు, పేద కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం కోసం రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నామని పేర్కొన్నారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 62 వేల కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి సుమారు 2 లక్షల మందికి ప్రయోజనం కల్పించామని తెలిపారు. జిల్లాలో మొత్తం 4,72,267 రేషన్ కార్డులు ఉన్నాయని చెప్పారు. సన్నబియ్యం పంపిణీ విజయవంతంగా కొనసాగుతోందని,ప్రస్తుతం ప్రతి కుటుంబానికి నెలకు సుమారు రూ.2,500 నుంచి రూ.3,000 వరకు ఆదా అవుతోందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా బియ్యం పంపిణీ మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం నియోజకవర్గాల వారీగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను ఉప ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రభుత్వ శాఖల శకటాలు ప్రత్యేక ఆకర్షణ..**

**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

**ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త:** 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ అమెరికన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం అన్ని రంగాల్లో వేగంగా ముందుకు సాగుతోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్, ప్రణాళిక శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉదయం పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ కవాతు నుంచి గౌరవ వందనం స్వీకరించి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులకు హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు పెంచే మహత్తర లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.



### రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత:

రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రైతు భరోసా పథకం ద్వారా జిల్లాలో 3,41,913 మంది రైతులకు రూ.427.97 కోట్లు, పంట రుణమాఫీ క్రింద 1,31,760 మంది రైతులకు రూ.912.10 కోట్లు, రైతు బీమా ద్వారా 803 మంది రైతు కుటుంబాలకు రూ.40.15 కోట్లు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. అదేవిధంగా 44,568 మంది రైతుల నుంచి రూ.681.49 కోట్ల విలువైన 2,83,956.397 మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేశామని చెప్పారు. యాసంగి 2025-26లో 20,085 మంది రైతుల నుంచి 14,62,411.60 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.346.82 కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా చెల్లించామని తెలిపారు.జిల్లాలోని 129 రైతు వేదికలు, 62 వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ల ద్వారా ప్రత్యామ్నాయ పంటలు, ప్రకృతి వ్యవసాయం, వాతావరణ పరిస్థితులకు అనుగుణమైన సాగు పద్ధతులపై రైతులకు నిరంతర శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 3,098 ఎకరాల్లో కొత్తగా ఆయిల్‌పామ్ సాగు చేపట్టేందుకు రూ.29.37 కోట్ల రాయితీ అందించామని, సూక్ష్మ నీటి సేద్య పథకం క్రింద 3,082 ఎకరాల్లో డ్రిప్, స్ప్రింక్లర్ వ్యవస్థలు ఏర్పాటు చేసి రూ.7.37 కోట్ల రాయితీ అందించామని తెలిపారు.

### విద్యారంగంలో ఖమ్మం జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానం:

సెంట్రలైజ్డ్ మెకనైజ్డ్ కిచెన్ వ్యవస్థను రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గురుకుల, రెసిడెన్షియల్ విద్యాసంస్థలకు విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఖమ్మం జిల్లాలో బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో 66 వేల 882 మంది విద్యార్థుల నమోదు జరిగిందని తెలిపారు. ఫౌండేషనల్ లిటరసీ, న్యూమరసీలో ఖమ్మం జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉండగా, పర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్‌లో 5వ స్థానంలో ఉందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందించేందుకు ఖమ్మం, పాలేరు, మధిర, వైరా, సత్తుపల్లి నియోజకవర్గాల్లో ఒక్కొక్కటి రూ.200 కోట్ల వ్యయంతో మొత్తం 5 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నా మని చెప్పారు. వైరా నియోజక వర్గంలోని ఏన్కూర్, సత్తుపల్లి నియోజక వర్గంలోని తల్లాడ, పాలేరు నియోజక వర్గంలోని తిరుమలాయపాలెం, మధిర నియోజక వర్గంలోని సిరిపురంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని చెప్పారు. మధిరలో నూతనంగా మంజూరైన ఇంజనీరింగ్ కళాశాలకు యూనివర్సిటీ అనుమతులు లభించాయని, ప్రస్తుత సంవత్సరం పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

### వైద్య రంగంలో ఆధునిక సదుపాయాల కల్పన:

ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రూ.23.75 కోట్లతో 50 పడకల క్రిటికల్ కేర్ భవనాన్ని పూర్తి చేశామని చెప్పారు. డిగి స్కాన్, 2D ECHO, అల్ట్రాసౌండ్, 20 వెంటిలేటర్లు, క్యాథ్ ల్యాబ్, తదితర ఆధునిక పరికరాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వైరాలో రూ.37.50 కోట్లతో 100 పడకల ఏరియా ఆసుపత్రి, కూసుమంచిలో రూ.45.50 కోట్లతో 100 పడకల ఏరియా ఆసుపత్రి, తిరుమలాయపాలెం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను రూ.26 కోట్లతో 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసే పనులు కొనసాగుతున్నాయని చెప్పారు.

### సాగునీటి ప్రాజెక్టులతో కొత్త ఆయకట్టు:

సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా పాలేరు లింక్ కాలువతో 1,38,790 ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు అందించ నున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. మున్నేరు-పాలేరు లింక్ కాలువను రూ.107.65 కోట్లతో నిర్మిస్తున్నామని, జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని రూ.630.30 కోట్లతో చేపట్టామని చెప్పారు. మధిర, ఎర్రుపాలెం మండలాల్లోని నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టుకు అదనపు నీరు అందించే పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు.18లి 8.69 కిలోమీటర్ల కాలువ ద్వారా 7,115 ఎకరాల కొత్త ఆయకట్టు, 1,18,933 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ లక్ష్యంగా పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. ఖమ్మం నగరంలో మున్నేరు వరదల నియంత్రణకు రూ.525.36 కోట్లతో రక్షణ గోడ నిర్మిస్తున్నామని తెలిపారు.

# అర్హులను వదలొద్దు.. అనర్హులకు ఉచితాలు ఇవ్వొద్దు...


**పదవులు శాశ్వతం కాదు..**

**ప్రజల కోసం చేసిన పనులే శాశ్వతం**

**స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**కొత్తగూడెం, ఆగష్టు 15 ప్రభాతవార్త:** అర్హులైన పేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సంక్షేమ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. అర్హులను వదలొద్దని, అనర్హులకు ఉచిత సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించవద్దని సూచించారు. రాష్ట్రంలో పేదవాడు ఆకలితో ఉండకూడదని, ఆకలి అనే మాట వినిపించకూడదనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ఆహార భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. శనివారం కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ గణేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... ఆహార భద్రతలో భాగంగా అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డులు అందిస్తూ కుటుంబంలోని ప్రతి సభ్యునికి నెలకు ఆరు కిలోల చొప్పున ఉచితంగా బియ్యం అందిస్తున్నామని తెలిపారు. ఉచిత సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన పేదలకే చేరాలని, అర్హత లేని వారు వాటిని పొందకుండా నిజమైన లబ్ధిదారులకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఆహార భద్రత కార్డులు కలిగి ఉండి, ప్రస్తుతం అర్హత లేని వారు తమ రేషన్ కార్డులను ప్రభుత్వానికి స్వచ్ఛందంగా తిరిగి అందించాలని మంత్రి కోరారు. అనర్హులు తమ కార్డులను ప్రభుత్వానికి రిటర్న్ చేయడం ద్వారా ఆ కార్డుల ద్వారా అందే ఆహార భద్రత ప్రయోజనాలు నిజమైన పేద కుటుంబాలకు చేరే అవకాశం కలుగుతుందని అన్నారు. అర్హత లేని వారు ప్రభుత్వ ప్రయోజనాలు పొందడం వల్ల నిజమైన పేదలకు అన్యాయం జరుగుతుందని, కొత్తగూడెం బైపాస్ రోడ్డుకు రూ.420 కోట్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. ఎయిర్‌పోర్ట్ కోసం గుర్తించిన స్థలాన్ని పరిశీలించేందుకు కేంద్ర మంత్రిని కలిసి ఫిజిబులిటీ రావాలని కోరినట్లు వెల్లడించారు. ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుతో జిల్లా అభివృద్ధికి మరింత అవకాశం ఏర్పడుతుందని అన్నారు. కొత్తగూడెం నుంచి హైదరాబాద్‌కు మరో జాతీయ రహదారిని మంజూరు చేయించామని, దీంతో హైదరాబాద్‌కు తక్కువ సమయంలో చేరుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. జిల్లాలో రవాణా సౌకర్యాలను మరింత మెరుగుపరిచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అదేవిధంగా పాండురంగాపురం నుంచి మల్కాన్‌గిరి వరకు రైల్వే లైన్ మంజూరు చేయించామని మంత్రి తెలిపారు. ఈ రైల్వే లైన్ ద్వారా జిల్లాకు రైల్వే అనుసంధానం మరింత మెరుగుపడటంతో పాటు పారిశ్రామిక, వాణిజ్య కార్యకలాపాలకు ఊతం లభిస్తుందని అన్నారు. జిల్లాలో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా భూవిజ్ఞానం, స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ప్రయోజనాలు చేరే అవకాశం మరింత మెరుగుపడుతుందని అన్నారు. సింగరేణి రిటైర్డ్ కార్మికులు, అంగన్వాడి, ఆశ కార్యకర్తలు రెండు లక్షల లోపు తక్కువ ఆదాయం కలిగిన కుటుంబాలకు కూడా ఆహార భద్రత ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.

**జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ...** ప్రతి అర్హ కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు అందించాలనే ఉద్దేశంతో నియోజకవర్గాల వారీగా కార్డుల పంపిణీ చేపట్టామని తెలిపారు. జిల్లాలోని ఐదు నియోజక వర్గాల్లో మొత్తం 3,14,308 లామినేటెడ్ స్మార్ట్ పీడీఎస్ రేషన్ కార్డులు జారీ చేసినట్లు వెల్లడించారు. నియోజకవర్గాల వారీగా కొత్తగూడెంలో 86,001, పినపాకలో 76,321, భద్రాచలంలో 41,291, అశ్వారావుపేటలో 65,484, ఇల్లెందులో 45,211 స్మార్ట్ పీడీఎస్ రేషన్ కార్డులు జారీ చేసినట్లు వివరించారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారుల వివరాలు మరింత పారదర్శకంగా నమోదవుతాయని, అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థవంతంగా అందించేందుకు వీలవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ కొత్తగూడెం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మధ్యాహ్నం శాఖ అధికారి కిషోర్ బాబు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పౌరసరఫరాల శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, రేషన్ డీలర్లు, లబ్ధిదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# సీతారామ డిస్ట్రిబ్యూటరీ కాలువల పనుల్లో జాప్యం వద్దు.

**భూసేకరణను వేగవంతం చేయాలి.**
**నెలాఖరులోగా నీటిని విడుదల చేసేలా చర్యలు**
**మారెళ్లపాడు ఎత్తిపోతల పనులను వేగవంతం చేయాలి.**
**రైతులకు న్యాయమైననష్టపరిహారం చెల్లిస్తాం: తుమ్మల**





అశ్వాపురం,ప్రభాతవార్త,

సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కాలువల పనుల్లో ఇక ఎలాంటి జాప్యం లేకుండా భూసేకరణను వేగవంతం చేసి పనులను పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. శనివారం బిజీ కొత్తూరు వద్ద సీతారామ ఎత్తిపోతల పథకం పంప్‌హౌస్‌ను శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తో కలిసి పరిశీలించారు. డిస్ట్రిబ్యూటరీ కాలువలకు సంబంధించిన భూసేకరణ, పైప్‌లైన్ పనులు, ఇతర నిర్మాణ పనుల పురోగతిని ఇరిగేషన్ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం పంపును ఆన్ చేసి నీటిని దిగువకు విడుదల చేశారు.సీతారామ ప్రాజెక్టును పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చి రైతులకు సాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణానికి అవసరమైన భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని, సేకరించిన భూములను రైతులు వెంటనే సంబంధిత అధికారులకు అప్పగించేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. భూములు అప్పగించిన వెంటనే రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. .రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, ప్రాజెక్టు నిర్మాణానికి రైతులు సహకరించాలని కోరారు.పైప్‌లైన్ ఏర్పాటు చేసిన భూముల్లో పనులు పూర్తయిన అనంతరం రైతులు భూమి పైభాగంలో తిరిగి వ్యవసాయం చేసుకునే అవకాశం ఉంటుందని మంత్రి తెలిపారు. రైతులకు అవసరమైన నష్టపరిహారం చెల్లిస్తామని స్పష్టం చేశారు. కొంతమంది రైతుల కారణంగా పెద్ద సంఖ్యలో రైతులకు ప్రయోజనం చేకూర్చే ప్రాజెక్టు పనులు నిలిచిపోకూడదన్నారు. ఎక్కువ మంది రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా సాగునీటి ప్రాజెక్టు పనులను పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు.సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కాలువల పనులను వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తి చేయడం ద్వారా సుమారు మూడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. నాగార్జునసాగర్ ఆయకట్టుకు అదనంగా సీతారామ ప్రాజెక్టు ద్వారా కొత్తగా సుమారు మూడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందన్నారు. ఈ భారీ ప్రాజెక్టు ద్వారా వేలాది మంది రైతులకు ప్రయోజనం కలుగుతుందని, ప్రాజెక్టు ప్రయోజనాలను రైతులకు అందించేందుకు భూసేకరణను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నెలాఖరులోగా సీతారామ ఎత్తిపోతల పథకం నుంచి నీటిని విడుదల చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని మంత్రి తెలిపారు. ఇప్పటికే కొంత ఆలస్యం జరిగిందని, ఇకపై ఒక్కరోజు కూడా జాప్యం లేకుండా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.గోదావరిలో ప్రవాహం ఉన్నప్పుడే నీటిని ఎత్తిపోసుకునేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడే సమయంలో సీతారామ ప్రాజెక్టు నీరు రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని ,తుమ్మల చెరువు నిండడం ద్వారా సాగునీటి ప్రయోజనాలతో పాటు పర్యాటక అభివృద్ధికి కూడా అవకాశం ఏర్పడుతుందన్నారు. బూర్గంపాడు మండలంలో సుమారు 25 వేల ఎకరాలకు సాగునీరు అందించి సుభిక్షంగా పంటలు పండించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆగస్టు నుంచే ఆరుతడి పంటలకు నీరు అందించే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను మంత్రి తుమ్మల పరిశీలించారు.పనులు ఇంకా పూర్తి కాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి,భూసేకరణతో పాటు నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవానికి రైతులే కొబ్బరికాయ కొట్టి ప్రారంభించాలన్నారు. .ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు రైతులు ప్రజాప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## మహనీయుల త్యాగాలను ఆదర్శంగా తీసుకోవాలి

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 15:



మణుగూరు మండలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం దేశభక్తి, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే శపాయం వెంకటేశ్వర్లు పాల్గొని పట్టణంలోని పలు ప్రాంతాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంతో పాటు 14 టైర్, 12 టైర్ యూనియన్ ఆఫీసులు, బొగ్గు ముఠా, గుమాస్తాల సంఘం కార్యాలయాలు, గాంధీ బొమ్మ సెంటర్, మాంటిస్సోరి స్కూల్, అశోక్‌నగర్ మస్జిద్ ఏరియాలోని బైక్ మెకానిక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొని మువ్వన్నెల జెండాను ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు.

ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగానే నేడు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని, వారి పోరాట స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు, యువత క్రమశిక్షణ, దేశభక్తితో మెలిగి దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, బైక్ మెకానిక్‌లు, మహిళలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగరేణిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





మణుగూరు, ప్రభాతవార్త,

మణుగూరు ఏరియా జిఎం కార్యాలయ ప్రాంగణంలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ఉద్యోగులు పరిసర ప్రాంత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.202627 ఆర్థిక సంవత్సరానికి మణుగూరు ఏరియాకు నిర్దేశించిన 96.26 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి ఇప్పటివరకు 46.82 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించి 134 శాతం ప్రగతి నమోదు చేసినట్లు చెప్పారు. పికెఓసి డీప్ సైడ్ బ్లాక్ సాధించడంతో ఏరియాలో మరో 20 ఏళ్ల పాటు బొగ్గు తవ్వకాలకు అవకాశం ఏర్పడిందన్నారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన 9 మంది ఉత్తమ ఉద్యోగులను సన్మానించారు. కొత్తగూడెం కార్పొరేట్ స్థాయిలో ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన పి. మధుసూదన్ రావును ప్రత్యేకంగా అభినందించారు. ఏరియాలో సిఎస్ఆర్, కార్మిక సంక్షేమ కార్యక్రమాలను నిబద్ధతతో ముందుకు తీసుకెళ్తున్నామని ఆయన పేర్కొన్నారు.ఈ వేడుకల్లో ఏజీఎం (పర్సనల్ )ఎస్. రమేష్, సేవ అధ్యక్షురాలు దుర్గం సుమతి, ఎస్వో టూ జీ ఎం డి.వి. రామారావు, యూనియన్ నాయకులు వై. రాంగోపాల్, వి. కృష్ణం రాజు, మధన్ నాయక్, అధికారులు, కార్మికులు, ఉపాధ్యాయులు వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## నేతాజీ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో .....



మణుగూరు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ స్టేడియంలో నేతాజీ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. క్లబ్ గౌరవ అధ్యక్షులు నాసిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించగా, సభ్యులు జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రావులపల్లి రామమూర్తి, వడ్డాణం రమేష్, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, తిరుపతి రావు, ప్రసాద్, శ్రీనివాస్, గోల్డ్ శంకర్, హేమాద్రి, భద్రు, హత్తిరామ్, ఏలియా, ఇతర సభ్యులు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగులుగా తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది

.పినపాక, ప్రభాత వార్త, ఆగస్టు 15.



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ కార్యాలయానికి చెందిన నలుగురు ఉద్యోగులకు ఉత్తమ ఉద్యోగులుగా సేవా అవార్డులు లభించాయి. తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ రమేష్, సర్వేయర్ నరేష్, జీపీఓ వెంకటమ్మ ఈ అవార్డులను అందుకున్నారు. భద్రాచలంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ చేతుల మీదుగా అవార్డులను స్వీకరించారు.విధుల్లో ఉత్తమ సేవలు అందించినందుకు గుర్తింపుగా ఈ అవార్డులు అందజేశారు.ఈ సందర్భంగా పలువురు అధికారులు,సిబ్బంది వారికి శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు.

## కొమరం లక్ష్మణరావుకు ప్రశంసా పత్రం



మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 15:

రైతులకు విశిష్ట సేవలు అందిస్తూ, ఆధునిక సాగు పద్ధతులు మరియు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్న మణుగూరు వ్యవసాయ విస్తరణ అధికారి డా. కొమరం లక్ష్మణరావు ఉత్తమ వ్యవసాయ విస్తరణ అధికారిగా ప్రశంసా పత్రం అందుకున్నారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావుకు వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక రైతులు అభినందనలు తెలిపారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు. .

పినపాక, ప్రభాత వార్త, ఆగస్టు 15.



మండల వ్యాప్తంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయంలో ప్రభుత్వ అధికారులు పౌరులు నాయకులు ప్రజలు సంఘం సభ్యులు జాతీయ జెండాను ఆవిష్కరించి మహనీయులు త్యాగాలను స్మరించుకున్నారు. యువకులు మువ్వెన్నాల జెండా పట్టుకొని ద్విచక్ర వాహనాల ర్యాలీతో జైహింద్ నినాదాలతో హోరెత్తించారు. తాసిల్దార్ కార్యాలయం తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సంకీర్త్ , ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ నాగయ్య,అటవీ శాఖ కార్యాలయం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం, స్థానిక ఇ బయ్యారం పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు ఆయా శాఖ అధికారులు,సిబ్బంది మహనీయుల త్యాగాలు స్పందించుకుంటూ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## అద్దంకి నరేష్‌కి సేవా పురస్కారం

మణుగూరు, ప్రభాత వార్త, ఆగస్టు 15:



మణుగూరు తహసిల్దార్ అద్దంకి నరేష్ శనివారం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట చేతుల మీదుగా "సేవా పురస్కార పత్రం" అందుకున్నారు. ప్రభుత్వ అధికారిగా క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరిస్తూ, నిబద్ధతతో అందించిన సేవలకు ఆయన ఈ "సర్వీస్ ఎక్సలెన్స్" పురస్కారాన్ని దక్కించుకున్నారు. రెవెన్యూ అధికారులు, కార్యాలయ సిబ్బంది ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# చెన్నంగలగడ్డలో స్వాతంత్ర్య సంబరాలు

**ఇల్లందు అర్బన్, ఆగస్టు 15,**

ప్రభాతవార్త:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లందు మండలం చెన్నంగలగడ్డ ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. నామా నాయక్ మాట్లాడుతూదేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.





విద్యార్థులు దేశభక్తి భావాలను పెంపొందించుకోవడంతో పాటు విద్యలో రాణించాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో సుమారు రూ.6 వేల విలువైన బహుమతులను అందించిన దాతలను పాఠశాల యాజమాన్యం అభినందించింది. విద్యార్థుల అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు.విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.




### తీజ్ పండగ నిర్వహించిన ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి

**గుండాల, ఆగస్టు 15 ప్రభాతవార్త**

: ఎకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ( ఈ ఎం ఆర్ ఎస్ )లో వివిధ వర్గాలకు చెందిన విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారని, ఇలాంటి విద్యాసంస్థల్లో తీజ్ పండగ కార్యక్రమాన్ని నిర్వహించడంపై ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి సనప విష్ణు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాలు లేకుండా పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వహించి ఉంటే, దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. . ప్రస్తుతం లంబాడ-ఆదివాసి రిజర్వేషన్ అంశంపై వివిధ స్థాయిల్లో చర్చలు, ఉద్యమాలు కొనసాగుతున్న నేపథ్యంలో విద్యాసంస్థల్లో వివాదాలకు దారితీసే అవకాశం ఉన్న కార్యక్రమాలను నిర్వహించేటప్పుడు అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తుందని అన్నారు.తమ డిమాండ్లపై అధికారులు తక్షణమే స్పందించకపోతే, ఈ ఎం ఆర్ ఎస్ ఎదుట ప్రజాస్వామ్య పద్ధతిలో ఆదివాసి విద్యార్థి తల్లిదండ్రులు ధర్నా చేపడతామని అన్నారు.ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి కల్తీ లక్ష్మణ్, నాగరాజు, బుచ్చయ్య, లిపిన్ పాల్గొన్నారు

# మువ్వన్నెల జెండా నీడన.. ఇల్లందు దేశభక్తి పరవశం

**ఇల్లందు, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇల్లందు పట్టణంలో శనివారం దేశభక్తి వెల్లివిరిసింది. వాడవాడలా మువ్వన్నెల జెండాలు రెపరెపలాడగా.. ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ శాఖ, న్యాయస్థానం, మున్సిపల్ కార్యాలయం, మున్సిపల్ వార్డుల్లో జాతీయ జెండాలను ఘనంగా ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ అధికారులు, ప్రజాప్రతినిధులు దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ప్రజాసేవలోనే నిజమైన దేశభక్తి ఎమ్మెల్యే కోరం కనకయ్యఎమ్మెల్యే క్యాంపు







కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని అన్నారు. ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయడమే నిజమైన దేశభక్తి అని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రజలకు మెరుగైన మౌలిక వసతులే లక్ష్యం చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ జాతీయ జెండాను ఎగురవేశారు. పట్టణ ప్రజలకు మెరుగైన తాగునీరు, పారిశుద్ధ్యం, మౌలిక వసతులు, ప్రజా సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయడం మున్సిపల్ పాలకవర్గం బాధ్యత అన్నారు. స్వాతంత్ర్య స్ఫూర్తితో ఇల్లందును మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు అందరూ సహకరించాలని కోరారు.ప్రజల భద్రతే పోలీసుల తొలి కర్తవ్యం డీఎస్పీ యు. వెంకన్నబాబుడీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ యు. వెంకన్నబాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రజలకు శాంతియుతమైన, సురక్షితమైన వాతావరణం కల్పించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని అన్నారు. చట్టాలను గౌరవిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.చట్టాన్ని గౌరవిస్తేనే సమాజంలో శాంతి సీఐ తాటిపాముల సురేష్‌పోలీస్ స్టేషన్‌లో సీఐ తాటిపాముల సురేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్రం మనకు హక్కులతో పాటు బాధ్యతలను కూడా అందించిందన్నారు. ప్రతి పౌరుడు చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడే సమాజంలో శాంతి, సామరస్యం నెలకొంటాయని పేర్కొన్నారు.రాజ్యాంగ విలువలను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత జడ్జి.స్వరూప కాటంకోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి స్వరూప కాటం జాతీయ జెండాను ఆవిష్కరించారు. రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు, స్వేచ్ఛలను కాపాడుకుంటూనే ప్రతి పౌరుడు తన బాధ్యతలను నిర్వర్తించాలని అన్నారు. న్యాయం, సమానత్వం, సోదరభావం వంటి రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచించారు.ప్రజా సమస్యల పరిష్కారమే అధికారుల బాధ్యత తహసీల్దార్ షా ఖాసీమ్‌తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ షా ఖాసీమ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు పారదర్శకంగా, సత్వరంగా అందేలా అధికారులు పనిచేయాలని అన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించడమే ప్రభుత్వ యంత్రాంగం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.గ్రామాల అభివృద్ధితోనే దేశ ప్రగతి ఎంపీడీవో దన్‌సింగ్ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో దన్‌సింగ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచవచ్చని సూచించారు.వార్డుల్లోనూ ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణమున్సిపల్ పరిధిలోని వివిధ వార్డుల్లో ఆయా కౌన్సిలర్ల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. స్థానిక ప్రజలు, యువత, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు.

### ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.



**గుండాల, ఆగస్టు 15 ప్రభాతవార్త :**

మండలంలో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం వివిధ



గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సంగీత, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బాలరాజు, గుండాల పోలీస్ స్టేషన్లో సిఐ తిరుపతి, ప్రగతి విద్యాలయంలో కరస్పాండెంట్ తాటిపల్లి సత్యనారాయణ, గురుకుల కళాశాలలో ప్రిన్సిపల్ విప్పా సత్యనారాయణ, గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ కారం భద్రయ్య, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ మునిగంటి కృష్ణయ్య, ప్రెస్ భవన్లో అధ్యక్షులు వ్యాసారపు తిరుపతి మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. వీరితోపాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జెండాను ఆవిష్కరించారు. వివిధ గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఆయా గ్రామ పంచాయతీ సర్పంచులు మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేశారు.

## ఇల్లందు బిడ్డకు ఘన సన్మానం

**ఇల్లందుఅర్బన్, ప్రభాతవార్త:**

14వ నంబర్ బస్తీలోని మార్గదర్శిని ఉన్నత పాఠశాలలో శనివారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల పూర్వ విద్యార్థిని, కేంద్ర ప్రజా సేవా సంఘం నిర్వహించిన సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి భారత పరిపాలనా సేవకు ఎంపికైన లక్ష్మీ రచన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లక్ష్మీ రచన జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. తమ పాఠశాలలో చదువుకున్న విద్యార్థిని దేశంలోని ప్రతిష్ఠాత్మక పరిపాలనా సేవకు ఎంపిక కావడం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. శాసనసభ సభ్యుడు



కోరం కనకయ్య లక్ష్మీ రచనకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దాని సాధనకు క్రమశిక్షణతో కృషి చేయాలని సూచించారు. లక్ష్మీ రచన మాట్లాడుతూ సరైన ప్రణాళిక, పట్టుదల, అంకిత భావం, నిరంతర శ్రమ, క్రమశిక్షణతో సాధించవచ్చని విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి తనకు నచ్చిన రంగంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దానిని సాధించే వరకు నిరంతరం కృషి చేయాలని అన్నారు.తాను ఈ స్థాయికి చేరుకోవడంలో తన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు అందించిన ప్రోత్సాహం ఎంతో



కీలకమని తెలిపారు. లక్ష్మీ రచన భారత పరిపాలనా సేవకు ఎంపిక కావడం పట్ల పాఠశాల డైరెక్టర్లు దమ్మాల పాటి వెంకటేశ్వరరావు, యాదగిరి రాంబాబు, అర్వపల్లి వి.ఎస్.ఆర్. కృష్ణ, దమ్మాల పాటి నాగేంద్ర ప్రసాద్, కొంగర బ్రహ్మం, యాద గిరి కృష్ణార్జునరావు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకు న్నాయి. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రముఖులు పాల్గొన్నారు.




# అంగరంగ వైభవంగా పంద్రాగస్టు వేడుకలు

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 15 ప్రభాతవార్త:** అశ్వారావుపేట మండల వ్యాప్తంగా శనివారం పంద్రాగస్టు వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, గాంధీబొమ్మ సెంటర్‌లోని మహాత్మగాంధీ విగ్రహం వద్ద, రింగ్‌రోడ్ సెంటర్‌లో, మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ జూపల్లి శశికళ, పోలీస్ స్టేషన్ వద్ద, మండల పరిషత్ కార్యాలయంలో, రెవెన్యూ కార్యాలయం వద్ద, ప్రభుత్వ వైద్యశాలలో, మండల విద్యా వనరుల కేంద్రంలో, ఐకెపి కార్యాలయం వద్ద ఎపిఎం,



ఇజిఎస్ కార్యాలయం వద్ద ఎపిఒ, తపాలా కార్యాలయం, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, అటవీశాఖ, ఎక్సైజ్ కార్యాలయం వద్ద, మైనార్టీ గురుకుల పాఠశాలలో, ఆర్‌టిఏ కార్యాలయం వద్ద, వ్యవసాయ కళాశాలలో కళాశాల డీన్, ప్రెస్‌క్లబ్, పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ఎస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగురవేశారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవం గురించి, జాతీయ పతాక ఆవశ్యకత గురించి వక్తలు మాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధులు కలలు కన్న భారత నిర్మాణం కోసం ప్రతీ పౌరుడు తనవంతు బాధ్యతను నిర్వర్తించాలన్నారు. కార్యక్రమాలలో ఆయా సంఘాల బాధ్యులు, అధికారులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 15 ప్రభాతవార్త:**



మండల కేంద్రం అశ్వారావుపేట ప్రధాన రింగ్ రోడ్ సెంటర్‌లో నిర్వహించిన భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ విగ్రహం సమానత్వానికి ప్రతీక అని, సామాజిక న్యాయానికి చిహ్నమని, ప్రతి పేద కుటుంబానికి ఆశాజ్యోతిగా, ప్రతి యువకుడికి స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. అంబేద్కర్ జీవితం మనందరికీ ఆదర్శమన్నారు. చిన్నతనంలోనే కుల వివక్షను ఎదుర్కొని చదువుతో ప్రపంచాన్ని గెలిచారని కొనియాడారు. పుట్టుక మన చేతిలో ఉండదు, కానీ జీవితాన్ని ఎలా తీర్చిదిద్దుకోవాలో మన చేతిలోనే ఉంటుందని ఆయన మనకు గొప్ప సందేశం ఇచ్చారన్నారు. మన దేశానికి ఆయన అందించిన అత్యంత గొప్ప కానుక రాజ్యాంగం అని స్పష్టం చేశారు. రాజ్యాంగం ద్వారా ప్రతి భారతీయుడికి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అందించినందుకే ఆయనను భారత ప్రజాస్వామ్య శిల్పిగా పిలుస్తామన్నారు. యువత బాబాసాహెబ్ జీవితాన్ని చదవాలని, రాజ్యాంగాన్ని తెలుసుకుని విద్యను ఆయుధంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. బాబాసాహెబ్ చెప్పిన మార్గంలో సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, మానవ గౌరవం కోసం మనమందరం కలిసి ముందుకు సాగుదామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, అల్లాడి వెంకట రామారావు, నూనె హనుమంతరావు, బూసి పాండురంగ, నండ్ర రమేష్, జి నెహ్రూ, ముప్పిడి శ్యామ్ సుధాకర్, అంబేద్కర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సాగు భూముల కోసం చేస్తున్న నిరవధిక సమ్మెకు తాటి మద్దతు

**అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 15 ప్రభాతవార్త:**



గిరిజన సాగు భూములకు పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ అశ్వారావుపేట మండలం వేదాంత పురం గ్రామంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు శనివారం మద్దతు తెలిపారు. సమ్మె శిబిరాన్ని సందర్శించిన ఆయన రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. తరతరాలుగా సాగు చేసుకుంటున్న రెవెన్యూ భూములకు పట్టా హక్కు పత్రాలు, పట్టా పాస్ పుస్తకాలు అందించాలని డిమాండ్ చేశారు. "మీ భూములకు హక్కు పత్రాలు అందే వరకు మీ తరఫున పోరాటం చేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను" అని రైతులకు హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో

### అంగరంగ వైభవంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 15 ప్రభాతవార్త:**



అశ్వారావుపేట ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో దాదాపు దశాబ్ద కాలం తరువాత80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కంచర్ల భాస్కరరావు జెండా ఎగురవేసారు. జాతీయ జెండా ఆవిష్కరణతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఈ సందర్భంగా వక్తలు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ"స్వాతంత్ర్యం కేవలం ఒక రోజు వేడుక కాదు, ప్రతి రోజు దేశ ప్రగతికి కృషి చేయడమే నిజమైన దేశభక్తి" అని ఉద్బోధించారు. ఈ క్రమంలో భాస్కరరావు మాట్లాడుతూ, "మన ఊర్లో ఎన్నో సంవత్సరాలుగా ఛాంబర్ యూనియన్ కొనసాగుతోంది కానీ మనకంటూ ప్రత్యేకంగా ఒక కార్యాలయం లేదు. ఈసారి నా ఆధ్వర్యంలో కార్యాలయం కోసం స్థలం సేకరించడానికి ముందుకు వచ్చాము. మీ అందరి సహకారంతో, నా వంతుగా నా తల్లిదండ్రుల పేరున రూ.5,00,116 విరాళంగా ఇస్తున్నాను అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మిఠాయిలు, టిఫిన్లు, క్యాప్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చాంబర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**దమ్మపేట రూరల్ ఆగస్టు 15 ప్రభాతవార్త :**



80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను స్థానిక గీతాంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రిన్సిపాల్ మేడిది వెంకటరత్నం జెండా ఆవిష్కరించారు. అనంతరం స్వతంత్ర దినోత్సవం గురించి ముఖ్యమైన సందేశాన్ని విద్యార్థిని, విద్యార్థులకు వివరించారు. జాతీయ నాయకుల వేషాధారణ, ఎఫ్ ఏ వన్ పరీక్ష, క్రీడలలో ప్రథమ, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, సి కె నాగార్జున చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థిని ,విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**మండలపల్లి లో**....మండలపల్లి ఎక్స్ రోడ్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన స్వతంత్ర దినోత్సవ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు తనగల తిరుపతిరావు ముఖ్యఅతిథిగా పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం జెండా ఆవిష్కరించారు. స్వాతంత్ర కోసం పోరాడిన సమరయోధుల ను స్మరించుకున్నారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతిని తదితరులు పాల్గొన్నారు.

**జనసేన పార్టీ ఆధ్వర్యంలో**...దమ్మపేట జనసేన పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు ఎస్.కె రెహమాన్ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మల్కారం రోడ్ లోని జనసేన పార్టీ దిమ్మ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయగీతం ఆలపించి అందరికి మిఠాయిలు పంపిణీ చేశారు. పాఠశాలలో చదువులో బాగా రాణిస్తున్న విద్యార్థినిలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన వార్డు సభ్యురాలు దాస రోజు సరిత రామారావు ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్యాగధనుల అమరత్వంతోనే స్వాతంత్ర్యం

**దమ్మపేట, ఆగస్టు 15 ప్రభాతవార్త:**



భారత దేశంలో బ్రిటిష్ అరాచక పాలన అంతం కావాలని 200 సంవత్సరాల పైగా ప్రాంతాలకు అతీతంగా మతాలకతీతంగా ఎందరో త్యాగధనుల అమరత్వం పొందబట్టే తెల్ల దొర్లను పార్రద్రోలి స్వతంత్రం సాధించుకున్నామని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ అన్నారు. శనివారం 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు సిఐటియు కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా మువ్వన్నెల జెండాను సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాజ్యం సాధించిన ఈ 80 సంవత్సరాల కాలంలో పాలకుల విధానాల ఫలితంగా పేదరికం, ధరలు, నిరుద్యోగం పెరిగాయాని, వ్యవసాయ రంగం నాశనం అయ్యింది అని, అంతిమంగా ప్రజల కొనుగోలు శక్తి దారుణంగా పడిపోయింది అని అన్నారు. ప్రజాసమస్యలు పైన నికరంగా పోరుడుతుంది ఎర్రజెండాయేనని, కమ్యూనిస్టులు కొంత బలహీనంగా ఉన్న కమ్యూనిస్టుల ఏజెండా బలంగ ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మురహరి రఘు, కవులూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, ఆగస్టు 15 ప్రభాతవార్త:**



దమ్మపేట మండలంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శనివారం పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండలంలోని పట్వారిగూడెం గ్రామంలో సుమారు రూ.10 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఖబరిస్తాన్ ప్రహరీ గోడ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం రంగువారిగూడెం గ్రామంలో ఇటీవల ప్రమాదానికి గురైన ఎర్ర రాంబాబుకి అలాగే దమ్మపేట టీటీడీ కళ్యాణ మండపం వద్ద మద్దల గంగా భవానికి ఒక్కొక్కటి రూ. 1,00,000 విలువైన ఉచిత వికలాంగుల ట్రైసైకిళ్లను పంపిణీ చేశారు. అదేవిధంగా అంకంపాలెం గ్రామంలో ఇటీవల మరణించిన అడపా వీర్రాజు పెద్ద కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో స్థానిక కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.






# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

వైరా టౌన్ ఆగస్టు 15 (ప్రభాతవార్త)

వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వీరంశెట్టి సీతారాములు ఆధ్వర్యంలో వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, వైరా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ. భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను సైతం త్యాగం చేసి సాధించిన స్వేచ్ఛను ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన బాధ్యత ఉందన్నారు. మహాత్మా గాంధీ, భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు తదితర స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం అంటే



కేవలం విదేశీ పాలన నుంచి విముక్తి మాత్రమే కాదని, ప్రతి పేదవాడికి ఆత్మగౌరవంతో జీవించే అవకాశం, ప్రతి యువతకు విద్య–ఉపాధి అవకాశాలు, ప్రతి కుటుంబానికి సంక్షేమం, ప్రతి గ్రామం అభివృద్ధి చెందేలా పనిచేయడమే నిజమైన స్వాతంత్ర్య స్ఫూర్తి అని అన్నారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు నాయకత్వంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. వైరా నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువచ్చి ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. దేశ సమైక్యత, సమగ్రతను కాపాడుతూ కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సోదరభావంతో కలిసి పనిచేసి బలమైన, అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,రాష్ట్ర మార్కు ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, సినియర్ కాంగ్రెస్ నాయకులు రాంపుడి రోశయ్య , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పమ్మి అశోక్, డాక్టర్స్ సెల్ జిల్లా అధ్యక్షులు కాపా మురళీకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దొడ్డ పుల్లయ్య, పాలేటి నరసింహారావు, పోదిలి హరినాద్,ఆత్మ కమిటీ చైర్మన్ మట్టూరి వెంకటేశ్వరరావు, మచ్చా బుజ్జి, బి.డి.కే రత్నం,ఏదునూరి సీతారాములు, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతగాని జైపాల్, కన్నెగంటి నగేష్ గరిడేపల్లి వెంకటేశ్వర్లు మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల ఉత్తమ పంచాయతీరాజ్ ఏఈగా మలిశెట్టి సూర్యనారాయణకు అవార్డు.



ఏన్కూరు,ఆగస్టు 15, ప్రభాత వార్త :

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా..ఖమ్మం జిల్లాలోని పేరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఏ న్కూరు మండల ఉత్తమ పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ)గా యం.సూర్యనారాయణ ఎంపికయ్యారు. మండలంలో పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన అభివృద్ధి పనులను సమర్థవంతంగా నిర్వహించినందుకు ఆ యనను ఉత్తమ ఏఈగా ఎంపిక చేశారు.ఈ సందర్భంగా..రాష్ట్ర డిప్యూటీ సీఎం.. ఆర్థిక ప్రణాళికల శాఖ మంత్రి భ ట్టి విక్రమార్క చేతుల మీదుగా యం. సూర్యనారాయణ అవార్డుతో..పాటు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా సూర్యనారాయణకు ఉత్తమ అవార్డు రావడం పట్ల అధికారులు..ప్రజాప్రతినిధులు..సహచర ఉద్యో గు లు సూర్యనారాయణను ప్రత్యేకంగా అభినందించారు.తన విధులను సమర్థవంతంగా నిర్వహించినందుకు గుర్తిం పు లభించడం పట్ల సూర్యనారాయణ సంతోషం వ్యక్తం చేశారు

# అవినీతి రహిత సమానత్వ స్వాతంత్ర్యాన్ని నిర్మిద్దాం..

కొణిజర్ల ఆగస్టు 15 ప్రభాత వార్త:

మహనీయులు కలలు కన్న అవినీతి రహిత సమానత్వ సమాజ స్వాతంత్ర్యాన్ని నిర్మించుకొని.. సామాజికాభివృద్ధి చెంది ప్రపంచంతో అగ్రగామిగా పోటీ పడి వృద్ధి చెందాలని స్థానిక కొణిజర్ల మండల తహశీల్దార్ నారపోగు అరుణ ఉద్బోధించారు. శనివారం ఆగస్టు15న 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కొణిజర్ల మండలంలో అన్ని ప్రభుత్వ ,ప్రైవేటు సంస్థలు,కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగరవేసి , మువ్వన్నెల జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఉపేంద్రయ్య , తాహశీల్దార్ కార్యాలయంలో తాహశీల్దార్ నారపోగు అరుణ జాతీయ జెండా ఎగరవేసి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా తాహశీల్దార్ అరుణ మాట్లాడుతూ.. మహనీయుల త్యాగాల ఫలమే... దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించుకుని 80 ఏళ్లుగా స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నామని, నాటి కరువు,



ఆకలి కేకల స్థితిగతుల నుండి నేటివరకూ అంచెలంచెలుగా మెరుగుపడుతూనే..ఇతర దేశాల్లో కరువు, విపత్తులు సంభవిస్తే వారికి మన దేశం నుండి సహాయం అందించి బాసటగా నిలబడే దశకు చేరుకున్నామని, దాంతోపాటు ఒకప్పుడు విదేశాల నుండి అనేక రకాల ఆహార, ఇతర వస్తువులు,దిగుమతి చేసుకోవడమే ఉండేది దాన్ని కూడా అధిగమించి అంతే మొత్తంలో మనం కూడా విదేశాలకు ఎగుమతి చేసే స్థాయిలోకి ఎదిగామని, రక్షణ ,పరిశోధన రంగాల్లో అగ్రరాజ్యం తో పాటు పోటీపడుతూ ముందు వరుసలో అభివృద్ధి చెంది ప్రపంచ పటంలో గర్వంగా నిలబడ్డామని తెలిపి, ఇలా అనేక రంగాల్లో అభివృద్ధి చెందినప్పటికీ దేశంలో ఇంకా మరో 20 శాతం పేదరిక సమస్య ప్రజలను వేధిస్తూనే ఉందని, సమాజంలో అవినీతి , అసమానత్వ భావనలతో కూడిన ధోరణి వికృత రూపం దాల్చి మనుషుల మధ్య ఘర్షణ వాతావరణాన్ని సృష్టిస్తూ ఛీడలా పట్టిపీడిస్తున్నాయని, ఇట్టి కుళ్ళు పట్టిన అసమానతలన్నింటినీ సమూలంగా రూపుమాపాలంటే దేశ ప్రజలందరూ అవినీతికి తావు లేకుండా ఏకమై "మేము మనం" అనే భావనతో ముందుకు సాగి ..రాబోయే వందేళ్ల స్వాతంత్ర్య దినోత్సవానికల్లా అవినీతి రహిత సమానత్వ స్వాతంత్ర్యాన్ని నిర్మించి, ప్రపంచ పటంలో అగ్రగామిగా నిలబెట్టుకుందామని పిలుపునిచ్చి , స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆయా శాఖల మండల అధికారులు, సిబ్బంది, పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు, పాల్గొన్నారు,

## కొణిజర్ల మండలకేంద్రంలోనే ప్రజావాణి...

## అధికారులు విధిగా హాజరు కావాలి.. ఎంపీడీవో

కొణిజర్ల ఆగస్టు 15 ప్రభాత వార్త:

ఇకనుండి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లాలో అన్ని మండల కేంద్రాల్లో గల మండల పరిషత్ కార్యాలయాల్లో నిర్వహించాలానే జిల్లా కలెక్టర్ ఆదేశాల్లో భాగంగా స్థానిక మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ని ర్వ హి ం చ డ ం జరుగుతుందని..పరిషత్, రెవెన్యూ పరిధికి సంబంధించిన 27 శాఖల అధికారులందరూ విధిగా హాజరు



కావాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉపేంద్రయ్య ఓ ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలను నేరుగా సంబంధిత శాఖల ద్వారా తెలుపుకుని పరిష్కరించుకునేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని తెలిపారు. ప్రతి సోమవారం జరిగే ప్రజావాణికి ఆయా శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు, వాటిపై తీసుకునే చర్యలను కూడా ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని చెప్పారు. దీంతో దరఖాస్తుల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రజావాణికి హాజరుకాని అధికారుల వివరాలను నమోదు చేసి, అదే రోజు ఆయా శాఖలకు చెందిన జిల్లా స్థాయి ఉన్నతాధికారులకు సమాచారం అందించడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఏన్కూరులో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

ఏన్కూరు,ఆగస్టు 15, ప్రభాత వార్త

:మండలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అధికారులు..ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు.వివి ధ ప్రభుత్వ కార్యాలయాలతో పాటు..25 గ్రామపంచాయతీలలో త్రివర్ణ పతాకాలను ఎగరవేశారు.మండల తాహ సిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శేషగిరిరావు..పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ నార బోయిన సంధ్య..మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పల్లి భాగ్యశ్రీ,వ్యవసాయశాఖ కార్యాలయంలో వ్యవసాయ అధికారి నరసింహారావు.. ఎం ఆర్ సి భవనములో మండల విద్యాశాఖ అధికారి వాసవి దేవి..ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధి కారి డాక్టర్ నంద్యాల బాలకృష్ణ..విద్యుత్ కార్యాలయంలో ఏఈ ముడిదే ఉమాకాంత్..మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ గుగ్గులోతు లచ్చిరాం నాయక్..ఇందిరా కాంతి పథకం కార్యాలయంలో



ఏపీయం శ్యామ్ కుమార్.. ఉపాధి హామీ పథకం కార్యాలయంలో ఏపీవో చిత్తలూరి సూరయ్య..ప్రభుత్వ ఆయుర్వేద హాస్పటల్ లో వైద్యాధి కారి డాక్టర్ శంకర్..సొసైటీ కార్యాలయంలో సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు జాతీయ జెండాను ఎగు రవేసి..జెండాకు వందనం చేశారు.అదే విధంగా అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో సర్పంచులు..ప్రభుత్వ ప్రాథమిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రాఘవరావు..తెలంగాణ రాష్ట్ర గురుకుల బా లుర పాఠశాలలో..ప్రిన్సిపాల్ మేము రాజు,కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ (ఎస్ హెచ్ ఓ ) లావణ్య, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం..వివిధ ప్రభుత్వ పాఠశాలలో ఆ యా ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేశారు.అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తిని చాటారు.జాతీయ గీతాలాపనతో కార్యక్రమం దేశభక్తి వాతావర ణంలో కొనసాగింది.ఈ సందర్భంగా అధికా రులు మాట్లాడుతూ..దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను..ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని..వారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ వేడుకలలో వివిధ శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు,సిబ్బంది,విద్యార్థులు,ఉపాధ్యాయులు ు,ఉప సర్పంచులు,పంచాయతీ కార్య దర్శులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

సత్తుపల్లి ఆగస్టు 15 ప్రభాతవార్త

80వ స్వాతంత్రయ దినోత్సవ వేడుకలు సత్తుపల్లి పట్టణం లోని ప్రభుత్వ, ప్రైవేటు, కార్యాలయాల్లో శనివారం మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మున్సిపల్ కార్యాలయంలో 100 అడుగుల జాతీయ జెండాను వద్ద, మహాత్మా గాంధీ విగ్రహం వద్ద, మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా, వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత వేణు, కౌన్సిలర్ మందపాటి ప్రభాకర్ రెడ్డి లుమువ్వన్నెల జెండాలు ఎగరవేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. ఏసీ పికార్యాలయంలో ఏసీపీ వసుంధర యాదవ్ ఐపిఎస్ , పోలీస్ స్టేషన్లో సీఐ తుమ్మలపల్లి శ్రీహరి, మండల రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ పున్నం సత్యనారాయణ, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో సూపర్డెంట్ డాక్టర్ సూర్యనారాయణ, మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,మండల పరిషత్ కార్యాలయంలో





ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు, రవాణా ప్రాంతీయ కార్యాలయంలో, బ్రేకింగ్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టార్ శ్రీనివాస్ పంచాయతీరాజ్ కార్యాలయంలో డిఈ సాయికుమార్, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ ఎన్ రాజేశ్వరరావు, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడిఏ శ్రీనివాస్ రెడ్డి, లు మువ్వన్నెల జెండాలను ఎగురవేశారు. తదితర కార్యాలయాల్లో అయ శాఖల అధికారులు మువ్వన్నెలు జెండాలు ఎగరవేశారు. ఈ కార్యక్రమాల్లో కమీషనర్ కే నరసింహం, మేనేజర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

**పంచాయతీ కార్యాలయాల్లో....**

మండలంలోని పలు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు నరుకుల్ల రాజేశ్వరి అప్పారావు, భీమిరెడ్డి అరుణ, మందపాటి మోనిక రెడ్డి, కాకర్ల రేవతి, ధారావతు సునీత కృష్ణ, దొడ్డ రాజేంద్రప్రసాద్ అమ్ములు, తదితర సర్పంచులు 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరుపుకొన్నారు.




## రీజియన్ స్థాయి ఉత్తమ ఉద్యోగులుగా సత్తుపల్లి ఆర్టీసీ టీం

**ఆర్ఎం చే ప్రశంస పత్రాలు, నగదుబహుమతిఅందజేత**

సత్తుపల్లి ఆగస్టు 15 ప్రభాతవార్త



80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ఖమ్మం రీజియన్ పరిధిలో ఉత్తమ ఉద్యోగులుగా సత్తుపల్లి ఉద్యోగులు నిలిచారు. సత్తుపల్లి డిపో ఉత్తమ ఉద్యోగులకు ఖమ్మం రీజినల్ మేనేజర్ ఏ. సరిరాం నగదు బహుమతి తో పాటు ప్రశంస పత్రాలను శనివారం అందజేశారు. జిల్లాలో అత్యధికంగా స్పెషల్ హైర్ బుకింగ్ చేసి మొదటి స్థానంలో నిలిచిన కిన్నెర. ఆనందరావు, డి.దేవయ్య హైయెస్ట్ ఇన్సెంటివ్ సెకండ్ ప్లేస్, బి రాంబాబు టీం డ్రైవర్ హైయెస్ట్ ఇన్సెంటివ్ సెకండ్ ప్రైజ్, కే. కృష్ణ బెస్ట్ కే ఎం పి ఎల్ సెకండ్ ప్రైస్, వీరితోపాటు ఆఫీస్ నుండి ఎస్కె మస్తాన్ బి ప్రత్యేక బహుమతిని ఖమ్మం రీజినల్ మేనేజర్ నుండి అందుకున్నారు. సత్తుపల్లి డిపో నుండి ఖమ్మం రీజినల్ స్థాయిలో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికై రీజనల్ మేనేజర్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్న ఉద్యోగులను సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీ ్మనారాయణ ప్రత్యేకంగాఅభినందించారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన ఉద్యోగులు కూడా తమ తమ విధులలో ప్రత్యేకతను చాటుకుని సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగులను డిపో మేనేజర్ గురజాల లక్ష్మీ ్మనారాయణ తోపాటు తోటి ఉద్యోగులు ప్రత్యేకంగాఅభినందించారు.

# సింగరేణిలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**జిఎం కార్యాలయంలో జెండా ఎగరవేసిన జిఎం వెంకటాచారి...**

సత్తుపల్లి ఆగస్టు 15 ప్రభాత వార్త

సత్తుపల్లి సింగరేణి ఏరియా పరిధిలోని ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం, జె.వి.ఆర్, కిష్టారం ఓపెన్ కాస్ట్, జె వి ఆర్ సి హెచ్ పి లలో శనివారం 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో జనరల్ మేనేజర్ సరికొండ వెంకటాచారి, జేవియర్ ఓపెన్ కాస్ట్ లో ప్రాజెక్ట్ అధికారి ఎన్వీఆర్ ప్రహ్లాద్, కిష్టారం ఓపెన్ కాస్ట్ లో ప్రాజెక్ట్ అధికారి సునీల్ వర్మ, జేవియర్ సిహెచ్ పి లో డీజీఎం సాయినాథ్ లు మువ్వన్నెల జెండాలు ఎగరవేశారు. అనంతరం పంద్రాగస్టు యొక్క విశిష్టతను వారు అధికారులకు కార్మికులకు వివరించారు. ఉత్తమ ఉద్యోగులను సన్మానించిన జీఎం....సత్తుపల్లి సింగరేణి ఏరియా పరిధిలోని జెవిఆర్ కిష్టారం ఓపెన్ కాస్ట్ గనులలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగస్తులను పంద్రాగస్టు సందర్భంగా ఉత్తమ



ఉద్యోగులుగా ఎంపిక చేసి సింగరేణి పివిఎన్ఆర్ కాలనీలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అనంతరం ఏరియా జనరల్ మేనేజర్ సరికొండ వెంకటాచారి ఉత్తమ ఉద్యోగు లనుఅభినందిస్తూ వారికి సర్టిఫికెట్ లు మెమొంటోళ్లు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. జిఎం కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన ఎస్ ఈ సివిల్ రవికుమార్, డిస్పెన్సరీ ఆస్పటల్ డాక్టర్ నరసింహారావు, జేవిఆర్ఓసి కార్పొరేట్లో కాటంనేని శ్రీధర్, హెడ్ స్టాఫ్ నర్స్ షేక్ ఆశా బేగం, జే వి ఆర్ ఓ సి, ఐ వెంకట్ రెడ్డి, తాడూరి చారి, సిహెచ్ మోహన్, కిష్టారం ఓసి లో విధులు నిర్వహిస్తున్నఆళ్ల శ్రీనివాస్ , సాగర్ లను జేవిఆర్ఓసి, కిష్టారం ప్రాజెక్టు అధికారులు ఎన్వీఆర్ ప్రహ్లాద్, సునీల్ వర్మ,ఎస్ఓ టు జి ఎం బొల్లం శ్రీనివాస్, లు తదితర ఉద్యోగులు పాల్గొనగా ముఖ్యఅతిథిగా సింగరేణి జిఎం వెంకటాచారి హాజరై సర్టిఫికెట్లో మెమెంటోలు ఇచ్చి వారిని శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, ఐఎన్టియుసి, కార్మిక నాయకులు ఇతర ఉద్యోగులు హాజరైన వారిలో ఉన్నారు.



## సత్తుపల్లి నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షులుగా హనుమంతరావు

సత్తుపల్లి ఆగస్టు 15 ప్రభాత వార్త



సత్తుపల్లి పట్టణం లోని జవహర్ నగర్ కు చెందిన ఉప్పు హనుమంతరావు ను జాతీయ బీసీ సంక్షేమ సంఘం సత్తుపల్లి నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గా నియోజకవర్గ సంఘ కార్యాలయంలో శనివారం నాడు ఆ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ నియామక ఉత్తర్వులు అంద చేశారు. 80వ పంద్రాగస్టు దినోత్సవ వేడుకలు కార్యాలయంలో శ్రీనివాస్ మువ్వన్నెల జెండా ఎగరవేశారు.ఈ సందర్భంగానారాయణ వరపుశ్రీనివాస్మాట్లాడుతూబీసీల హక్కుల పరిరక్షణకు, వారి సంక్షేమానికి ఉప్పు హనుమంతరావు కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సత్తుపల్లి నియోజకవర్గంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘాన్ని మరింత బలోపేతం చేసి, బీసీ వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.ఉప్పు హనుమంతురావు మాట్లాడుతు తనపై నమ్మకంతో జాతీయ బీసీ సంక్షేమ సంఘం సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించిన ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలిపారు. బీసీల అభ్యున్నతి కోసం సంఘం నాయకులు, కార్యకర్తల సహకారంతో నిబద్ధతతో పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోసోషల్ మీడియా జిల్లా ఇన్చార్జ్ మరీదు ప్రసాద్, రజక సంఘం సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు విరివాడ నాగభూషణం, యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కోమటి తిరుమలరావు, విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్షులు తమ్మిశెట్టి గణేష్, దేవుళ్ళ శీను, బీసీ సంఘం నాయకులు షేక్ బాజీ, షేక్ ఖలీల్, రహీం, ఖాదర్ బాబా, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఏఎస్ఐగా ఎంపికైన ప్రతాపరెడ్డి

**డీసీఎం బట్టి నుంచి ప్రశంసా పత్రాన్ని అందుకున్న ఏఎస్ఐ**

సత్తుపల్లి ఆగస్టు 15 ప్రభాతవార్త



సత్తుపల్లి పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న గాదే ప్రతాపరెడ్డి నీ ఉత్తమ ఉద్యోగిగాఉన్నతాధికారులు ఎంపిక చేశారు. 80వ పంద్రాగస్టు సందర్భంగా జిల్లా కేంద్రమైన ఖమ్మం పోలీస్ పేరేడ్ గ్రౌండ్లో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, ఖమ్మం కమిషనర్ ఆఫ్ పోలీస్ సునీల్ దత్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన ఏఎస్ఐ ప్రతాపరెడ్డికి ప్రశంసా పత్రాన్ని అందించారు. సత్తుపల్లి సీఐ తుమ్మలపల్లి శ్రీహరి, ఎస్ఐలు వీరప్రసాద్ ,ప్రదీప్, అశోక్ కుమార్, పోలీస్ సిబ్బంది ఉత్తమ ఏఎస్ఐగా ఎంపికైన ప్రతాపరెడ్డిని అభినందించారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

కల్లూరు, ఆగష్టు 15 ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని పలు ప్రభుత్వ ప్రైవేటు సంస్థలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ కార్యాలయాలలో ఆయా శాఖల అధికారులు ప్రైవేట్ సంస్థల కార్యాలయాలు లో యాజమాన్యాలు మరియు ప్రధానోపాధ్యాయులు ఆయా పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో ఆటపాటల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు కల్లూరు లోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో అజయ్ యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య ఉద్యమకారుల చరిత్రలను వివరించారు. ప్రజా ప్రతినిధులు అయిన కౌన్సిలర్లు సర్పంచులు అదేవిధంగా పలు శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# ఏపీ మట్టి దోపిడిని అడ్డుకున్న తెలంగాణ రైతులు

### అర్ధరాత్రి మట్టి మాఫియా దందా...వాహానాలను అడ్డుకున్న వైనం

నేలకొండపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ మట్టిని దర్జాగా ఏపీ కి చెందిన మట్టి మాఫియా దండుకుంటుంది. అగ్రహించిన రైతాంగం రాత్రి వాహానాలను అడ్డుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. తెలంగాణ సరిహద్దు గ్రామమైన నేలకొండపల్లి మండలం లోని కట్టుకాచారాం గ్రామం వద్ద శుక్రవారం అర్ధరాత్రి టిప్పర్లు ను అడ్డుకున్నారు. ఇటీవల గత కొద్ది రోజులు గా ఏపీ కి చెందిన బడా కాంట్రాక్టర్లు ఎలాంటి అనుమతులు లేకుండా తెలంగాణ లోని మట్టిని తరలిస్తున్నారు. రాత్రి పూట ఏపీ లోని



ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం. బలుసుపాడు గ్రామం మీదుగా మట్టిని పెద్ద ఎత్తున తరలిస్తున్నారు. హైద్రాబాద్‌విజయవాడ హైవే కు కేవలం రెండు కిలో మీటర్ల దూరం ఉండటంతో ఇక్కడ మట్టిని ఎంపిక చేసుకున్నారు. ఇక్కడి మట్టిని భారీ గా తరలించి పెద్ద ఎత్తున లాభాలు గడిస్తున్నారు. అక్రమంను కొంత మంది నిలదీయటంతో అక్రమార్కులు మాకు అన్ని అనుమతులు ఉన్నాయని దబాయించి, దౌర్జన్యం కు దిగారు. విషయం తెలుసుకున్న స్థానిక రైతులు పెద్ద ఎత్తున ఘటనా స్థలం కు చేరుకుని అక్రమార్కులను ఎదురించారు. తెలంగాణ కు చెందిన తమ మట్టి ని ఏపీ నాయకులు అక్రమంగా తరలించటాన్ని వ్యతిరేకిస్తూ స్థానిక రైతులు రాత్రి టిప్పర్లు ను అడ్డుకున్నారు. టిప్పర్లు ను సీజ్ చేసి బాధ్యుల పై చర్యలు తీసుకునే వరకు కదలనీయమని రైతులు బీష్మించుకున్నారు. తెలంగాణ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని, మట్టి సంపద ను ఏపీ అక్రమార్కుల నుంచి కాపాడాలని నినాదాలు చేశారు. అర్ధరాత్రి స్థానిక రైతులు సహాసించి ఈ అక్రమతంతును నిలదీసి మట్టి తరలింపును అడ్డుకున్నారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నేలకొండపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్తః

80వ దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం నేలకొండపల్లి మండలం నందు అత్యంత ఘనంగా నిర్వహించారు. వివిద ప్రభుత్వ, ప్రయివే కార్యాలయాల పై జాతీయ త్రివర్ణ పతాకాలను ఎగురవేసి వేడుకలు జరిపారు. నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపిడివో యం.యర్రయ్య.



స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ పి.రాంప్రసాద్, స్థానిక మండల బిఆర్ఎస్ కార్యాలయం నందు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నందు వ్యవసాయ



మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణ నందు గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ నందు ఎస్సై పి. శ్రీనివాసరెడ్డి, విద్యుత్ కార్యాలయం వద్ద ఏఈ రవి, జాతీయ జండాలను ఎగురవేసారు. అలాగే, పైనంపల్లి, నాచేపల్లి, చెన్నారం, నేలకొండపల్లి, బోదులబండ, మోటాపురం పిఏసిఎస్ ల నందు ఆయా సంఘాల అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, తన్నీరు సత్యనారాయణ, వందనపు నాగేశ్వరరావు, తీగ రమణయ్య, అనంతు కాశయ్య, భాగం హేమంతరావు జాతీయ పతాకాలను ఎగురవేశారు. అంతేకాక, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, ప్రభుత్వ హాస్పిటల్ వద్ద, ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ నందు, ఎస్.బి.ఐ, ఆంధ్రా బ్యాంక్, ఎన్జీబిబ్యాంక్ వద్ద, వివిద స్వచ్ఛంద సంస్థలు, ఆటో కార్మిక సంఘాలు, ప్రయివేట్ ఎలక్ట్రిషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోను జాతీయ త్రివర్ణ పతాకాలను ఎగుర వేసారు. అలాగే, మండలం లోని వివిద



గ్రామపంచాయతీ కార్యాలయాలు, పలు ప్రయివేట్ కార్యాలయాలు, అనేక కూడళ్ళలోను, వివిద సెంటర్ల వద్ద పలువురు రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖులు జాతీయ జండాలను ఎగురవేసారు. అనంతరం, మిఠాయిలను పంపిణీ చేసారు.

# దేశభక్తి నినాదాలతో.. బైక్ ర్యాలీ హోరు!

### జాతీయ జెండాలతో యువత సందడి
### ఏదులాపురంలో మహాదేవ్ జిమ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

ప్రభాతవార్త, ఖమ్మం రూరల్

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏదులాపురం మున్సిపాలిటీలోని వరంగల్ క్రాస్‌రోడ్డు దేశభక్తి నినాదాలతో మార్మోగింది. మహాదేవ్ జిమ్ (ఏసీ) ఆధ్వర్యంలో శనివారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. జిమ్ కోచ్ సల్లూరి పృథ్వి నేతృత్వంలో జరిగిన ర్యాలీలో జిమ్ సభ్యులు, యువత, కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ స్ఫూర్తిని చాటారు

### .జాతీయ జెండాలతో యువత కదలిక

28వ వార్డు షాబాద్‌నగర్ నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ 29, 30, 32, 27, 5, 6, 7వ వార్డుల మీదుగా సాగింది. ద్విచక్ర వాహనాలపై జాతీయ జెండాలను చేతబూనిన యువత ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. దీంతో ప్రధాన రహదారులు జాతీయ జెండాలతో కళకళలాడాయి.యువతలో



దేశభక్తి పెంపే లక్ష్యంఈ సందర్భంగా సల్లూరి పృథ్వి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను నేటి తరానికి గుర్తుచేస్తూ యువతలో దేశభక్తి, జాతీయ భావాన్ని మరింత పెంపొందించాలనే ఉద్దేశంతో బైక్ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. దేశభక్తితో పాటు యువత ఆరోగ్యంపై దృష్టి సారించేలా అవగాహన కల్పించడం కూడా కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. ర్యాలీలో మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, కరుణాకర్‌రెడ్డి, భూక్యా సురేష్‌నాయక్, గుర్రం రాకేష్‌రెడ్డి, అక్కినేపల్లి దేవయ్యచారి, తరుణ్, సంజయ్, బాబీ, ఉదయ్‌రాజా, వెంకట్, సాగర్, ఉమేష్, నాగరాజు, చక్రి, అరుణ్, మహేష్, నవీన్, వినయ్, సందేశ్, షరీఫ్, షంషు, గౌతమ్, గోపాల్, నరేష్, కుమార్, తాతారావు, ప్రశాంత్, వేణు, కృపాచరణ్, అవినాష్, రాజేష్, సాయిరామ్, సాయికృష్ణ, దినేష్, దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.








## పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎన్నికపై అభిప్రాయ సేకరణ

### ~మెజార్టీ సభ్యులు మాజీ సర్పంచ్ రాయపూడి నవీన్ వైపు మొగ్గు...

!నేలకొండపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త:



నేలకొండపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కోసం శనివారం నేలకొండపల్లి లోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు అభిప్రాయ సేకరణ కార్యక్రమం చేపట్టారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోవిందరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల అభిప్రాయ సేకరణను ప్రారంభించారు. తొలుత పట్టణ అధ్యక్ష పదవి కోసం పోటీలో ఉండే పేర్లు ఇవ్వాలని కోరటంతో పట్టణం కు చెందిన 11 మంది కాంగ్రెస్ నాయకులు తమ పేర్లును కమిటికి అందించారు. వారిలో నేలకొండపల్లి మాజీ సర్పంచ్ రాయపూడి నవీన్, కనమర్లపూడి రమేష్, లక్కం ఏడుకోండలు, కొడిరెక్క వినోద్, సుభాన్, లింగం శ్రీను, కె.సీతారాములు, మేకపోతులు సురేష్. కాశబోయిన మల్లయ్య, గుడిబోయిన వెంకటేశ్వర్లుతో పాటు మరొకరు పోటీ కి సిద్దమని రంగంలో నిలిచారు. కాగా, 11 మందితో మండల కమిటీ ప్రతినిధులు ప్రత్యేకంగా చర్చించారు. అధ్యక్ష పదవి కోసం ఒకరి పేరును సూచించాలని కోరారు. మెజార్టీ అభ్యర్థులు నేలకొండపల్లి మాజీ సర్పంచ్ రాయపూడి నవీన్ పేరును సూచించినట్లు సమాచారం. అదే విధంగా పట్టణంకు చెందిన సీనియర్ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు దాదాపు వంద మందిని విడి విడిగా 11 మంది అభ్యర్థిత్వం పై అభిప్రాయం చెప్పాలని సూచించారు. ఈ మేరకు అత్యధికంగా మాజీ సర్పంచ్ రాయపూడి నవీన్ వైపు మెగ్గ చూపారు. మొత్తం మీద రాయపూడి నవీన్ పేరు ఏకగ్రీవంగా ప్రకటించే అవకాశం ఉంది.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేడుకలు

కూసుమంచి, ఆగస్టు 15 (ప్రభాతవార్త) :



పాలేరు నియోజకవర్గం కూసుమంచి ఎమ్మెల్యే పొంగులేటి క్యాంపు కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు జాతీయ జెండాఎగురవేసి, దేశ స్వాతంత్రం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సీతారాములు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం మనందరి బాధ్యత అని అన్నారు. దేశ సమైక్యత, సమగ్రతను కాపాడుతూ ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయం ఇంచార్జ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కూసుమంచి మండల పార్టీ అధ్యక్షులు బజ్జూరి వెంకటరెడ్డి, చైర్మన్లు, వైస్ చైర్మన్లు, సర్పంచులు, ఉపసర్పంచులు, పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## నేడు రాయల స్మారక పుస్తకావిష్కరణ

కూసుమంచి ఆగష్టు 15(ప్రభాతవార్త )

: విప్లవ యోధుడు ఆదర్శ కమ్యూనిస్టు రాయల చంద్రశేఖర్ పుస్తకావిష్కరణ సభ ఆగస్టు 16న ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నట్లు చంద్రశేఖర్ జీవిత సహసరి రాయల విమల శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభకు ప్రముఖ పత్రికా సంపాదకులు సతీష్ చందర్ హాజరవుతారన్నారు. పలు విప్లవ, వామపక్ష పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని రాయల చంద్రశేఖర్ జీవితం, ఆయన సుదీర్ఘ విప్లవ ప్రస్థానం, అనుభవాలు, ఉద్యమ జీవితంలోని మానవీయ కోణాలపై ప్రసంగిస్తారని తెలిపారు. ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, అభ్యుదయవాదులు, మిత్రులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ పుస్తకావిష్కరణ సభను విజయవంతం చేయాలని కోరారు.

# స్వాతంత్ర్య వేడుకల్లోనూ వర్గపోరు!

**రెండుగా చీలిన బూర్గంపాడు పంచాయతీ?**
**జెండా నీడలోనూ జట్టు కట్టని పాలకులు!**
**సర్పంచ్ ఓ వైపు.. ఉపసర్పంచ్ మరో వైపు!**
**పండుగ వేళ పంచాయతీలో పంచాయితీ!**
**14 మంది సభ్యులు.. వేడుకలకు ఆరుగురే!**
**జాతీయ పండుగకూ తప్పని 'కుర్చీ' లొల్లి!**
**పాలకుల పోరుతో**
**పంచాయతీ పరువు బజారుపాలు!**
**దేశమంతా ఒక్కటైతే.. బూర్గంపాడులో రెండుగా**
**జాతీయ పండుగ వేడుకలకూ విభేదాల సెగ**
**అధికారుల జోక్యంతోనైనా విభేదాలకు**
**తెరదించాలని గ్రామస్తుల డిమాండ్**

**బూర్గంపాడు, ఆగస్టు 15 (ప్రభాతవార్త):**

దేశమంతా 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని దేశభక్తి భావంతో ఘనంగా జరుపుకుంటున్న వేళ.. బూర్గంపాడు గ్రామపంచాయతీలో మాత్రం వర్గపోరు మరోసారి బహిర్గతమైంది. గ్రామ ప్రజాప్రతినిధుల మధ్య నెలకొన్న విభేదాలు ఏకంగా జాతీయ పండుగ వేడుకలపైనా ప్రభావం చూపడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. మొత్తం 14 మంది వార్డు సభ్యులు ఉండగా.. సర్పంచ్‌తో కలిసి కేవలం ఆరుగురు సభ్యులే స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొనడం.. ఉపసర్పంచ్‌తో పాటు మిగిలిన ఎనిమిది మంది సభ్యులు వేడుకలకు దూరంగా ఉండటం ఆశ్చర్యానికి గురిచేసింది.

**కుర్చీతో మొదలై.. వర్గపోరుగా**

బూర్గంపాడు పంచాయతీలో సర్పంచ్, ఉపసర్పంచ్ మధ్య విభేదాలు తొలినాళ్లలోనే చిన్నచిన్న అంశాలతో ప్రారంభమై.. క్రమంగా తీవ్రరూపం దాల్చినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. 'కుర్చీ' వ్యవహారంతో మొదలైన వివాదం అనంతరం చెక్‌పవర్, అభివృద్ధి పనులు, నిర్ణయాధికారం తదితర అంశాల వరకు వెళ్లినట్లు ప్రచారం జరుగుతోంది. తొలినాళ్లలో కలిసి పనిచేసిన ఇరువురు ప్రజాప్రతినిధులు ఇప్పుడు ఒకే వేదికపై కనిపించని పరిస్థితి ఏర్పడిందని స్థానికులు పేర్కొంటున్నారు.

**స్వాతంత్ర్య వేడుకల్లోనూ చీలిక**

జాతీయ పతాకం కింద దేశమంతా ఒక్కటిగా నిలిచిన రోజున.. గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులు మాత్రం రెండు వర్గాలుగా విడిపోవడం విమర్శలకు తావిస్తోంది. పంచాయతీ పరిధిలోని సమస్యలపై ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన పాలకులు.. జాతీయ పండుగ కార్యక్రమంలో కూడా కలిసిరాకపోవడం పట్ల పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం అంటే ప్రతి భారతీయుడూ గర్వంగా జరుపుకునే జాతీయ పండుగ. అలాంటి పవిత్రమైన రోజున వ్యక్తిగత, రాజకీయ విభేదాలకు ప్రాధాన్యం ఇచ్చి ప్రభుత్వ కార్యక్రమాలకు దూరంగా ఉండటం సమంజసం కాదని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. పదవుల కోసం పోరాటం ఉండొచ్చు.. అభిప్రాయ భేదాలు ఉండొచ్చు.. కానీ జాతీయ పతాకం ముందు మాత్రం అందరూ ఒక్కటిగా నిలవాల్సిందే అని పలువురు పేర్కొంటున్నారు.



**ఈవోపై ఆరోపణలు**

నూతన కార్యనిర్వహణాధికారి సంపత్ శ్రీనివాసు బాధ్యతలు చేపట్టిన తర్వాత కొంతకాలం పంచాయతీ వ్యవహారాలు సాఫీగానే సాగాయని స్థానికులు చెబుతున్నారు. అయితే ఇటీవల ఈవో ఒక వర్గానికే ప్రాధాన్యం ఇస్తున్నారంటూ ఉపసర్పంచ్ వర్గం ఆరోపిస్తున్నట్లు సమాచారం. గ్రామ సమస్యలు, అభివృద్ధి పనుల పరిష్కారంలో జాప్యం జరుగుతోందని ఆ వర్గం అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఆరోపణలపై ఈవో సంపత్ శ్రీనివాసును వివరణ కోరగా.. రాజకీయంగా ఉన్న విభేదాలు తనకు తెలియవని తెలిపారు. గ్రామసభ, స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలకు అందరికీ ఆహ్వానాలు పంపినట్లు చెప్పారు. సంతకాల సేకరణలో ఉపసర్పంచ్ సంతకం చేయనని తెలిపారని, అయితే ఆరుగురు వార్డు సభ్యులు స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్నారని, మిగిలిన వారు సంతకాలు చేసినప్పటికీ కార్యక్రమానికి హాజరు కాలేదని వివరించారు.

**గత ఈవోపైనా ఆరోపణలు**

ఇదే పంచాయతీలో గతంలోనూ ఈవో వ్యవహారశైలిపై ఇరువర్గాల నుంచి ఆరోపణలు వచ్చినట్లు స్థానికులు గుర్తుచేస్తున్నారు. పంచాయతీ నిధుల వినియోగం, ఒక వర్గానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు అప్పట్లో వినిపించినట్లు చెబుతున్నారు. అనంతరం బదిలీ ప్రక్రియలో భాగంగా నూతన ఈవో రావడంతో పరిస్థితి కొంతకాలం సద్దుమణిగిందని స్థానికుల వాదన.

**అభివృద్ధికి ఎవరు బాధ్యులు?**

పంచాయతీలో వర్గపోరు ముదురుతుండటంతో దాని ప్రభావం గ్రామాభివృద్ధిపై పడకూడదని ప్రజలు కోరుతున్నారు. తాగునీరు, పారిశుద్ధం, సీసీ రోడ్లు, వీధిలైట్లు, విద్యుత్ స్తంభాలు తదితర మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించాల్సిన సమయంలో ప్రజాప్రతినిధులు పరస్పర ఆరోపణలకు పరిమితం కావడం సరికాదని అంటున్నారు. స్వాతంత్ర్య వేడుకల రోజే పంచాయతీలో కనిపించిన ఈ విభజన.. ఇకనైనా ఇరువర్గాల మధ్య ఉన్న విభేదాలకు ముగింపు పలకాల్సిన అవసరాన్ని స్పష్టం చేస్తోందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి ప్రజల కోసం కలిసి పనిచేయాలని కోరుతున్నారు.

**అధికారుల జోక్యానికి డిమాండ్**

సర్పంచ్, ఉపసర్పంచ్ మధ్య నెలకొన్న విభేదాలకు మండల పంచాయతీ అధికారి, ఎంపీడీవో స్థాయి అధికారులు వెంటనే జోక్యం చేసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇరువర్గాలతో చర్చించి సమన్వయం తీసుకురావడంతోపాటు పంచాయతీ పాలన సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. జాతీయ పండుగ వేడుకల వేదికపైనైనా బూర్గంపాడు పంచాయతీ ఒక్కటిగా నిలవాల్సింది. కానీ అక్కడ కూడా రెండు వర్గాలుగా కనిపించడం.. ప్రజాప్రతినిధుల మధ్య విభేదాలు ఏ స్థాయికి చేరాయో చెప్పకనే చెబుతోంది. ఇప్పటికైనా 'కుర్చీ' కోసం మొదలైన లొల్లిని పక్కనపెట్టి.. గ్రామాభివృద్ధి కోసం కలిసి పనిచేస్తారా? లేక వర్గపోరు కొనసాగిస్తారా? అన్నది వేచి చూడాల్సిందే.

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

**-దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలి.**
**-జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**
**-ప్రజా సంక్షేమం, అభివృద్ధి ఫలాలు ప్రతి గడపకు చేరేలా ఉద్యోగులు కృషి చేయాలి**
**-కలెక్టర్ క్యాంప్ ఆఫీస్, జడ్పీ కార్యాలయాలలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.**
**-జాతీయ జెండాను అవిష్కరించిన జిల్లా కలెక్టర్.**

**ఖమ్మం కలెక్టరేట్, ఆగస్టు 15 (ప్రభాతవార్త):**

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, మహనీయుల ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో శనివారం జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అంతకుముందు జాతిపిత



మహాత్మాగాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అనంతరం జిల్లా పరిషత్ కార్యాలయంలో జాతిపిత మహాత్మాగాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని కలెక్టర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, నేటి స్వేచ్ఛ వెనుక ఎన్నో త్యాగాలు ఉన్నాయన్నారు. ప్రజలు బాధ్యతతో దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ఉద్యోగులు నిబద్ధతతో సేవ చేయాలని, దేశ ఐక్యత, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు కలలు కన్న సమసమాజ స్థాపన, సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి హక్కులతో పాటు బాధ్యతలను కూడా కల్పించిందని, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతూ ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేయాలని అధికారులకు సూచించారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజలకు చేరేలా అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ ప్రజలందరూ పరస్పర సోదరభావంతో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికీ అందేలా సమష్టి కృషి చేయాలని, ఖమ్మం జిల్లాను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో దీక్షారైనా, పంచాయతీ రాజ్ ఎస్ఈ వెంకటరెడ్డి, ఈఈ మహేష్‌బాబు, కలెక్టర్ క్యాంప్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వికాస్ స్కూల్లో రెపరెపలాడిన మువ్వన్నెల జండా

**ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 15 ప్రభాత వార్త:**



ఖమ్మం గట్టయ్య సెంటర్ లోని వికాస్ పాఠశాలలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. పంద్రాగస్టు సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ లావణ్య జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్య సాధించడం కోసం ఎందరో మహనీయుల త్యాగ ఫలితంగా సాధించుకున్న ఫలాలు , భవిష్యత్తు తరాలకు మార్గదర్శకంగా ఉండాలని, ప్రతి ఒక్కరు దేశ అభ్యున్నతి కోసం పాటుపడాలని ఆకాంక్షించారు. భావి భారత పౌరులుగా ఎదగాలని, ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.





# మారెళ్ళపాడుకు తొలగిన అడ్డంకి

**బిఆర్ఎస్ నాయకుల ప్రత్యేక చొరవ**

**నిర్మాణం జరగనున్న పైప్ లైన్ .త్వరలో తుమ్మలచెరువు కు చేరనున్న గోదావరి జలాలు.**



అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 15:

బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుల ప్రత్యేక చొరవతో మారెళ్ళ పాడు పనులు పునః ప్రారంభం కానున్నాయి.భూ నిర్వాసితుల ఆందోళనతో మారెళ్ళ పాడు పైప్ లైన్ పనులు నిలిచి తుమ్మలచెరువు కు గోదావరి జలాలు తరలించడం జాప్యం కావడంతో ఈ మేరకు వేల ఎకరాల సాగుభూమి బీడు భూములుగా మారుతున్న నేపథ్యంలో బిఆర్ఎస్ మండల నాయకులు శనివారం మారెళ్ళ పాడు భూ నిర్వాసితులను అశ్వాపురం లోని తెలంగాణ భవన్ కు పిలిపించి వారి సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా భూ నిర్వాసిత రైతులు మాట్లాడుతూ తాము కూడా రైతులమేనని సాటి రైతుల భూములకు సాగునీరు అందిస్తామంటే అడ్డుపడే వాళ్ళం కాదని, కానీ మాకు అందాల్సిన నష్టపరిహారంలో ఎటువంటి కదలిక లేదని,జాప్యం జరుగుతుందని, కొంతమంది అధికార పార్టీ నాయకులు మాపై ఒత్తిడిని తీసుకువచ్చి తాత్కాలిక కౌలు డబ్బులు ఇస్తామని మాట్లాడుతున్నారని,ఇది సబబు కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.భూ నిర్వాసితుల సమస్యను తెలుసుకున్న బిఆర్ఎస్ మండల నాయకులు మాజీ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కందుల కృష్ణార్జునరావు నేపథ్యంలోని నిర్వాసితులతో కూడిన బృందం ఇరిగేషన్ సిఈ శ్రీనివాస్ రెడ్డి తో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా 19 మంది రైతులు 2.36 ఎకరాల భూమిని కోల్పోతున్నామని,కోల్పోయే భూమి విషయంలో కొంతమంది అధికార పార్టీ నాయకులు మమ్మల్ని ఇబ్బందులు పెడుతున్నారని, కౌలు ఇస్తామంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ క్రమంలో సి ఈ శ్రీనివాసరెడ్డి నిర్వాసిత రైతులతో మాట్లాడుతూ తప్పకుండా 90 రోజుల్లో నష్టపరిహారం చెల్లిస్తామని, రెండు మూడు రోజుల్లో ప్రైమరీ నోటిఫికేషన్ ఇస్తామని, ప్రస్తుతం ఉన్న పంటకు కూడా నష్టపరిహారం ఇస్తామని, భూనిర్వాసితుల కోరిక మేరకు ఈ పైప్ లైన్ ప్రాంతంలో ఉన్నటువంటి కుంటలకు నిరంధించేటట్లు ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలియజేయడంతో నిర్వాసితులు అంగీకారం తెలిపారు. ఈ నేపథ్యంలో ఆదివారం నుండి పనులు ప్రారంభంకానున్నాయి. పనుల నిర్మాణం శరవేగంగా పూర్తి చేసుకుని ఈ నెలాఖరులోగా తుమ్మలచెరువు గోదావరి జలాలు చేరనున్నాయి.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ ఈ ఉమామహేశ్వరరావు, ఈ ఈ తెల్లం వెంకటేశ్వరరావు, డి ఈ శ్రీనివాస్,బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు కందుల కృష్ణార్జునరావు, గొల్లగూడెం సర్పంచ్ కొండ్రు సోమయ్య, ఉప సర్పంచ్ బొల్లినేని గణేష్,భూ నిర్వాసితులు రాసాల రమేష్, దావ వీరస్వామి,కుంజా శ్రీను, తదితరరైతులు పాల్గొన్నారు.

# పాత జ్ఞాపకాలతో కొత్త తరానికి ప్రోత్సాహం

అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు15:



మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్ సి 2006-07 బ్యాచ్ ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. తాము విద్యనభ్యసించిన పాఠశాలతో తమకున్న అనుబంధాన్ని కొనసాగిస్తూ, 2006-07 పదో తరగతి బ్యాచ్ సభ్యులు ప్రస్తుత పదో తరగతి విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా చదువుల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 2006-07 బ్యాచ్ సభ్యుల ఆధ్వర్యంలో బహుమతులను అందజేసి అభినందించారు. విద్యార్థులు మరింత కష్టపడి చదివి,ఉన్నత లక్ష్యాలను సాధించి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మరియు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని బ్యాచ్ సభ్యులు ఆకాంక్షించారు. మాకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలపై ఉన్న అభిమానంతో,మేము పొందిన ప్రోత్సాహాన్ని నేటి తరానికి అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని బ్యాచ్ సభ్యులు తెలిపారు.తాము పదో తరగతి విద్యనభ్యసించి 20 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, 2006-07 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఒకచోట చేరి తమ బాల్య జ్ఞాపకాలను,పాఠశాలతో ఉన్న అనుబంధాన్ని మరియు తమకు విద్యను అందించిన గురువులను స్మరించుకున్నారు.పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూనే, ప్రస్తుత విద్యార్థుల భవిష్యత్తుకు తమ వంతు ప్రోత్సాహం అందించడం ద్వారా ఒక మంచి సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపడంతో పాటు, పూర్వ విద్యార్థులు,పాఠశాల ప్రస్తుత విద్యార్థుల మధ్య ఉన్న అనుబంధానికి ప్రతీకగా నిలిచింది.ఈ కార్యక్రమానికి సహకరించిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పురమ సతీష్,వల్లంగి రాము,సామకూరి సాగర్,తులసి హేమ శ్రీ,గంధం బాలకృష్ణ,రెడ్డిరాజుల శ్రీకాంత్ పాల్గొన్నారు.

## మణుగూరుఎలైట్ క్రికెట్ అకాడమీ ఘనత

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 15:





మణుగూరు లోని ఎలైట్ క్రికెట్ అకాడమీ కి చెందిన టీజీటీ కౌశిక్, ఎస్వీ మోక్షిత్ వర్మలు రాష్ట్ర ప్రాబబుల్స్‌కు ఎంపికయ్యారు. పినపాక ఏజెన్సీ ప్రాంతంలోని మణుగూరు నుంచి ఇద్దరు క్రీడాకారులు స్టేట్ ప్రాబబుల్స్‌కు ఎంపిక కావడం విశేషం. చిన్ననాటి నుంచే క్రమశిక్షణతో సాధన చేస్తూ వీరు ఈ ఘనత సాధించారు. వీరి ఎంపిక పట్ల అకాడమీ హెడ్ కోచ్ డేవిడ్ రిచర్డ్స్ హర్షం వ్యక్తం చేస్తూ, ఖమ్మం జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ చెకూరి వెంకటేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులకు అకాడమీ ప్రతినిధులు, క్రీడాభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యా సామగ్రి పంపిణీ

అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 15:



తుమ్మలచెరువు ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం సుమారు 60 మంది విద్యార్థులకు నోట్‌బుక్స్, ప్యాడ్స్, పెన్నులను కుమారి సోమా భువనేశ్వరి పంపిణీ చేశారు. మొండికుంటకు చెందిన శ్రీ శివ భువనేశ్వరి ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ ప్రొప్రైటర్ సోమ శ్రీధర్ రెడ్డి వారి కుమార్తె భువనేశ్వరి చేతుల మీదుగా విద్యార్థులకు విద్యా సామగ్రిని అందజేశారు. విద్యార్థులను చదువుపై ప్రోత్సహించేందుకు విద్యా సామగ్రి అందించడం అభినందనీయమని పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎట్టి నరేష్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు,ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలకు చీరల పంపిణీ



మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 15:

మణుగూరు పట్టణంలోని వాసవీ సురక్ష బస్టాండ్ వద్ద మణుగూరు వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ దోసపాటి వెంకటేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నిరుపేద మహిళలకు, మున్సిపల్ సిబ్బందికి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షుడు దోసపాటి నాగేశ్వరరావు, వాసవి క్లబ్ అధ్యక్షుడు శ్యామ్, ప్రతినిధులు బండారు నరసింహారావు, చిత్తలూరి రమేష్, శేషు బాబు, బ్రహ్మయ్య, గౌరీ శంకర్, మోహన్ రావు, చంద్ర శేఖర్, మురహరి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.



అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 15:

మండలంలో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, రాజకీయ కార్యాలయాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకలను ఉద్దేశించి పలువురు వక్తలు మాట్లాడుతూ ఎందరో మహానుభావులు త్యాగాలు ఫలితమే ఈరోజు మనం స్వాతంత్ర దినోత్సవ జరుపుకుంటున్నామని భారత దేశ స్వేచ్ఛ సౌభ్రాతృత్వానికి పెద్ద పీఠిక అని, కుల మత వర్గ విభేదాలు లేకుండా నడిచే స్వేచ్ఛ స్వతంత్ర దేశమని అన్నారు. అనంతరం ప్రతి ఒక్కరికి మిఠాయిలు పంచుకుంటూ భారతదేశ నినాదాలు పలికారు.

## ఉత్తమ సేవా అవార్డులు అందుకున్న ఎంపీడీఓ,ఏపీఓ



.పినపాక, ప్రభాత వార్త, ఆగస్టు 15.

ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని పలువురు అధికారులు ఉత్తమ సేవా అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి పొట్రూ సంకీర్త్, ఏపీఓ వీరభద్రస్వామి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు. ఉత్తమ సేవా అవార్డులను పొందిన అధికారులకు పలువురు ప్రముఖులు సహచర ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

## యువత మహనీయుల బాటలో నడవాలి.

అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 15:

అశ్వాపురం పోలీస్ స్టేషన్ నందు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మువ్వన్నెల జెండాను సిఐ సి.హెచ్ ఎల్లయ్య ఎగరేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత మహనీయుల బాటలో నడవాలని పిలుపునిచ్చారు. భారత స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ,వారు కలలుగన్న స్వేచ్ఛ, సమానత్వం,అభివృద్ధి, సమ సమాజ నిర్మాణం కోసం మనమంతా ఐక్యంగా ముందుకు సాగాలని, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల ఆశయాలే మనకు స్ఫూర్తని అన్నారు.మండల ప్రజలందరికీ 80 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ లు సురేష్,శాంతి,ఎఎస్ఐ లు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మణుగూరులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 15:**

మణుగూరు మండలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రతీ వీధిలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు, రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు, బ్యాంకులు, యూనియన్ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.





పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో , జడ్జి





సూరిరెడ్డి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు నందు, జీఎం దుర్గం రామచందర్ ఏరియా జీఎం కార్యాలయంలో, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో, డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి డీఎస్పీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

అలాగే తహసీల్దార్ అద్దంకి నరేష్, సీఐ పాటి నాగబాబు, ఎఫ్ఆర్ఓ ఉపేందర్, ఎంపీడీఓ శ్రీకాంత్ , ఎంఈఓ స్వర్ణజ్యోతి, ఆర్టీసీ డీఎం కె.శ్యామ్‌సుందర్, బీటీపీఎస్ సీఈ బి.బిచ్చన్న, ఎక్సైజ్ సీఐ రాజిరెడ్డి, ప్యాక్స్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, లయన్స్ క్లబ్, వాసవి క్లబ్, ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్, టీబీజీకేఎస్, ఏఐటీయూసీ, హెచ్ఎంఎస్, ఐఎన్‌టీయూసీ నాయకులు, వివిధ పార్టీల నాయకులు, పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఎగురవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. ప్రైవేటు పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల పంపిణీలో నూతన విధానం.

## 17వ తేదీ నుంచి ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్ యాప్ ద్వారా మాత్రమే ఎరువులు పంపిణీ.నరసింహారావు.

**ఏన్కూరు,ఆగస్టు 15, ప్రభాతవార్త:**

రైతులకు ఎరువులు పారదర్శకంగా..అవసరానికి అనుగుణంగా..సులభతరంగా అందించేందుకు కేంద్ర ప్రభుత్వం.. దేశ వ్యాప్తంగా ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్ అనే నూతన డిజిటల్ విధానాన్ని అమలులోకి తీసుకువచ్చింది.ఈ విధానములో భాగంగా..2026 ఆగస్టు 17వ తేదీ నుండి రైతులకు ఎరువులు పంపిణీ పూర్తిగా ఈ యాప్ ద్వారానే నిర్వహించబడుతుంది.ఇప్పటి వరకు అమలులో ఉన్న విధానాలకు భిన్నంగా..ఇకపై రైతులు తమ సాగు అవసరాలకు అనుగుణంగా ముందుగానే యాప్ లో నమోదు చేసుకుని ఎరువులను బుక్ చేసుకోవాల్సి ఉంటుంది.రైతు వి వరాలు..సాగు భూమి..పంట వివరాలు.అవసరమైన ఎరువుల సమాచారం.. ఆధారంగా ఎరువుల పంపిణీ ప్రక్రియ జరుగుతుంది.దీనివలన రైతులకు అవసరమైన ఎరువుల ప్రణాళిక మరింత సమర్థవంతంగా రూపొందించబడటం తో పాటు పంపిణీ ప్రక్రియలో పారదర్శకత పెరుగుతుంది.యాప్ లో రైతులు ఎలా నమోదు చేసుకోవాలి?రైతులు తమ ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లో గూగుల్ ప్లే స్టోర్ ద్వారా ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్ ను డౌన్ లోడ్ చేసుకొని న మోదు చేసుకోవాలి.ఫార్మర్ ఐడి ఉన్న రైతులు ఫార్మర్ ఐడి లేదా..ఆధార్ సంఖ్య ద్వారా లాగిన్ అయ్యి..ఆధార్ కు అనుసంధానమైన మొబైల్ నెంబరుకు వచ్చే ఓటీపీ ద్వారా తమ వివరాలను ధృవీకరించుకోవచ్చు.ఈ ప్రక్రియ పూ ర్తయిన తర్వాత రైతు భూమి వివరాలు స్వయం చాలకంగా యాప్ లో అందుబాటులోకి వస్తాయి.ఫార్మర్ ఐడి లేని రైతులు ఆధార్ సంఖ్యతో ఈ కేవైసీ పూర్తి చేసి..ఓటీపీ ధృవీకరణ అనంతరం నమోదు ప్రక్రియను కొనసాగించవచ్చు.భూమి వివరాలు కనిపించకపోతే ఏమి చేయాలి?కొంత మంది రైతుల భూమి వివరాలు ఫార్మర్ రిజిస్ట్రీలో అందుబాటులో లేకపోవచ్చు. అలాంటి సందర్భాలలో యా ప్ లో ఉన్న సింక్ ల్యాండ్స్ విత్ ఫార్మర్ రిజిస్ట్రీ సదుపాయాన్ని ఉపయోగించి భూమి వివరాలను సమకాలికరించుకోవచ్చు.అయినప్పటికీ భూమి వివరాలు అందుబాటులోకి రాకపోతే యాడ్ క్లెయిమ్ ల్యాండ్ ద్వారా భూమి వివ రాలను నమోదు చేసుకునే అవకాశం కల్పించబడింది.ఇందులో రైతులు తమ యాజమాన్య హోదా లేదా..సాగు దారునిగా సంబంధించిన వివరాలను నమోదు చేసి..భూమి వివరాలను సమర్పించవచ్చు. పంట వివరాలు నమోదు తప్పనిసరి :భూమి వివరాలు నమోదు పూర్తయిన తర్వాత రైతులు ప్రస్తుత సీజన్ లో సాగు చేయబోయే పంటను తప్పనిసరి గా ఎంపిక చేయాలి.అనంతరం ఏ భూమికి ఎరువులు అవసరమో..ఆ భూమిని ఎంపిక చేసి ఆయా పంటలకు అవ సరమైన ఎరువుల వివరాలను నమోదు చేయాలి.యాప్ లో భూమి విస్తీర్ణం..మరియు ఎంపిక చేసిన పంట ఆధారముగా జనరల్ ఫర్టిలైజర్ రికామండేషన్ (జీ.ఎఫ్. ఆర్ )కూడా అందుబాటులో ఉంటుంది.రైతులు అవసరాన్ని బట్టి సూచించిన పరిణామాన్ని లేదా తమ అవసరానికి అనుగుణ పరిమాణాన్ని ఎంపిక చేసుకోవచ్చు.ఎరువులు బుకింగ్..క్యూ ఆర్ కోడ్ విధానం :రైతులు తమకు అనుకూలమైన ఎరువులు విక్రయ కేంద్రాన్ని ఎంపిక చేసిన తర్వాత దరఖాస్తు సమర్పిస్తే..యాప్ లో క్యూర్ ఆర్ కోడ్ మరియు టోకెన్ నెంబర్ రూపొందుతుంది.క్యూఆర్ కోడ్ ఆధారంగా రైతులు ఎరువులను పొం దవచ్చు.రైతు స్వయంగా లేదా తాను అధీకరించిన వ్యక్తి ద్వారా కూడా ఎరువులు స్వీకరించే సౌకర్యము యాప్ లో కల్పించబడింది.రైతులకు కలిగే ప్రయోజనాలు :ఈ నూతన విధానం ద్వారా రైతుల వివరాలు..సాగు భూమి..సాగు పంట ఆధారంగా ఎరువుల అవసరాన్ని ముం దుగానే అంచనా వేయడం సులభమవుతుంది.అలాగే ఎరువుల పంపిణీ ప్రక్రియ మరింత పారదర్శకంగా..క్రమ బ ద్ధంగా సాగేందుకు అవకాశం కలుగుతుంది.రైతులు తమ దరఖాస్తు స్థితిని యాప్ ద్వారా తెలుసుకోవడంతో పాటు సులభంగా ఎరువులు పొందగలుగుతారు

**.పూర్తిస్థాయిలో సహకరించాలి : మండల వ్యవసాయ శాఖ అధికారి నరసింహారావు.**

రైతులు ఎరువులు అవసరం వచ్చిన తరువాత కాకుండా.. ముం దుగానే ఎఫ్.ఎఫ్.ఎస్. యాప్ ను డౌన్ లోడ్ చేసుకుని నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలి.ఫార్మర్ ఐడి..ఆధార్ మొబైల్ నెంబర్..భూమి వివరాలు సిద్ధంగా ఉంచుకొని



నమోదు పూర్తి చేసుకోవాలి. యాప్ వినియోగంలో ఏవైనా సందేహాలు..లేదా నమోదు ఇబ్బందులు ఎదురైనట్లయితే..తమ గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈవో) లేదా ఎరువుల విక్రయ కేంద్రాలను సంప్రదించి అవసరమైన సహాయం పొందవచ్చు.రైతులు ఈ నూతన విధానాన్ని సద్వినియోగం చేసుకొని.. 2026 ఆగస్టు 17వ తేదీ నుండి అమలులోకి రానున్న ఎఫ్.ఎఫ్.ఎస్ విధానానికి పూర్తిస్థాయిలో సహక రించాలి.

# ఇంటర్ టాపర్స్ కు నగదు అందజేత

**కారేపల్లి ఆగస్టు 15 ప్రభాతవార్త**

ఇంటర్ ఫస్టియర్ లో టాపర్స్ గా నిలిచిన విద్యార్థులకు స్థల దాత నేదునూరి నరేష్ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా విద్యార్థులకు నగదును అందజేశారు. కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇంటర్లో టాపర్స్ గా నిలిచిన వారికి 7000 రూపాయలు నగదును నేదునూరి విటల్ నేదునూరి నరేష్ వారి అమ్మ జ్ఞాపకార్థం విద్యార్థులకు అందజేశారు. అలాగే భయ్యా శ్రీలత 202627 సంవత్సరంలో టాపర్స్ గా నిలిచిన వారికి 25 వేల రూపాయల నగదును అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ విజయ కుమారి మాట్లాడుతూ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం సహకారంతో మోలిక వసతులను అందిస్తున్నట్లు తెలిపారు. కళాశాలలో చదివే ఇంటర్ విద్యార్థులకు పోటీ పరీక్షల్లో పాల్గొనే విధంగా శిక్షణ ఇవ్వడంతో పాటు ఉన్నత చదువులు చదివేందుకు వీలుగా అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులకు ఉత్తమ స్థాయి ర్యాంకులు వచ్చే క్రమంలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# విద్యార్థులు దేశభక్తిని తమ విధులలో చూపించాలి

**వైరా టౌన్ ఆగస్టు 15 (ప్రభాతవార్త)**



విద్యార్థులు తమ దేశభక్తిని కేవలం మాటలు ద్వారానే కాకుండా, తమ కార్యక్రమాల ద్వారా చూపించాలని స్థానిక వైరా పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పుష్పాల రామారావు విద్యార్థులకు పిలుపునిచ్చారు. శనివారం వైరా పట్నంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ నవీన జ్యోతి ఆధ్వర్యంలో జరిగిన కళాశాలలో గత సంవత్సరం గ్రూప్ టాపర్స్ సాధించిన విద్యార్థిని విద్యార్థులకు తమ తల్లిదండ్రులు జ్ఞాపకార్థం ప్రోత్సాహక బహుమతి అందజేసే కార్యక్రమంలో పాల్గొంటూ. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, విద్యార్థులు దేశభక్తిని కేవలం రెండు మూడు రోజుల కార్యక్రమంలో మాత్రమే గుర్తుంచుకోకుండా,ప్రతినిత్యం తమ అభివృద్ధి గురించి, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేరుస్తూ తమ ధైనిందని కార్యక్రమములో మంచి క్రమశిక్షణతో ముందు ఉండాలని అదే దేశభక్తి అని తెలియజేశారు. ఈ సందర్భంగా మరొక ముఖ్య అతిథి వైరా పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి డాక్టర్ కాపా చంద్రకళ మాట్లాడుతూ, విద్యార్థులు విద్యనభ్యసిస్తూ తమ రంగాల్లో ముందుండాలని తమ ఉద్యోగం గురించి కాకుండా ఇతరులకు ఉద్యోగాలు ఇచ్చేటట్టు తయారు కావాలని ఆకాంక్షించారు.ఇలాంటి మంచి కార్యక్రమాల వలన విద్యార్థులలో స్ఫూర్తి పెరుగుతుందని తెలిపారు . ఈ సందర్భంగా గత విద్యా సంవత్సరం కళాశాల టాపర్స్ గా నిలిచిన వై మోనిక, వి నాగ లత,బి మానస, జీ ప్రభాస్, టి వరుణ్, సిహెచ్ మనోజ్, కె వరుణ్ సాయి, హంసమాలిక, నాగలక్ష్మి, పి మను శ్రీ ,వై పూజిత, నాగలక్ష్మి విద్యార్థిని విద్యార్థులకు మెమొంటోతో పాటు సర్టిఫికెట్ ఫైల్స్ ను స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ పోలీస్ పి రామారావు మరియు మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి డాక్టర్ కాపర్ చంద్రకళ అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా కళాశాల పూర్వ విద్యార్థి, ప్రస్తుత సాఫ్ట్వేర్ ఉద్యోగి అమిర కళాశాల టాపర్స్ గా నిలిచిన మోనిక, నాగ లత, హంస మాలిక, వై పూజితకు, 6000 రూపాయలు ప్రోత్సహక బహుమతి అందజేయడం జరిగింది. కళాశాల కామర్స్ అధ్యాపకుడు కంచర్ల శ్రీకాంత్ సిఈసి టాపర్ నాగ లతా కు డిగ్రీ కి సంబంధించిన పుస్తకాలు కొరకు 1500 రూపాయలు ప్రోత్సాహ బహుమతి ఇవ్వడం జరిగింది. వ్యాసరచన పోటీలో బహుమతి పొందిన వారికి కళాశాల అర్థశాస్త్ర అధ్యాపకురాలు మరియు స్టూడెంట్ కౌన్సిలర్ స్వప్న, వివిధ పోటీలలో బహుమతి పొందిన విద్యార్థుల విద్యార్థులకు సీనియర్ అధ్యాపకులు వీరస్వామి, గ్రంథ పాలకులు నక్క ప్రసాద్ బాబు,తెలుగు అధ్యాపకులు బండి ఈశ్వర్ బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల తరఫున కెమిస్ట్రీ లెక్చరర్ కవిత కు మరియు నాన్ టీచింగ్ సిబ్బంది రజితకు ప్రోత్సాహ సన్మానం చేయడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, కళాశాల అభివృద్ధికి తమ సాయి శక్తుల కృషి చేస్తు, సహకరిస్తున్న స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి రామారావు కి ధన్యవాదాలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా వారి సహకారం ఎల్లప్పుడూ ప్రభుత్వ జూనియర్ కళాశాల వైరాకు అందజేయాలని కోరారు. అదే విధంగా కళాశాల అభివృద్ధికి ఎంత సహకారం అందజేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ చంద్రకళ కి కళాశాల తరఫున ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు చేసిన నృత్యాలు సభికులను అలరించాయి, ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక ,అధ్యాపకేత్ర సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి భరోసా కల్పించడమే లక్ష్యం

**కారేపల్లి ఆగస్టు 15 ప్రభాత వార్త**

నేడు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తో పాటు కుటుంబానికి భరోసా కల్పించడమే నా లక్ష్యంగా పనిచేస్తున్నానని గ్రామీణ ప్రాంతాల్లో నడవలేక వివిధ అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న వారికి అందుబాటులో ఉండే విధంగా ఖమ్మం జిల్లా కేంద్రంగా మిషన్ వాక్ కేంద్రం ఏర్పాటుకు నిర్ణయించినట్లు మిషన్ వాక్ సేవా ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ బాదావత్ రవి అన్నారు. సింగరేణి మండలం కొత్త తండా గ్రామపంచాయతీ లో 80 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మిషన్ వాక్ స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని కొత్త తండా గ్రామంలో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ నేడు యువత ఉన్నత చదువులు చదివి ఎలాంటి ఉపాధి అవకాశాలు లేక నిర్వీర్యం అవుతున్న క్రమంలో వారిలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీసి వారి భవిష్యత్తుకు భవిష్యత్తుకు బలం చేకూర్చాలని సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. నేటి యువతలో ఉన్న ప్రతిభను గుర్తించడంతోపాటు వారిలో నైపుణ్య సామర్థ్యాన్ని పెంచే విధంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. అదేవిధంగా వారి కుటుంబం కు ఉపాధి మార్గాన్ని చూపించడంతోపాటు ఆత్మస్థైర్యం కల్పిస్తామన్నారు. యువకులకు అందుబాటులో ఉండే విధంగా ఉచిత శిక్షణ ఇవ్వడంతో పాటు ఉద్యోగ మార్గదర్శకత్వం యువతకు ఉపాధి కుటుంబానికి భరోసా కల్పించే విధంగా సేవా కార్యక్రమాలు ఉంటాయన్నారు.

# ఉత్తమ సేవలకు..ఉప ముఖ్యమంత్రి“చే పురస్కారం.

**కొణిజర్ల ఆగస్టు 15 ప్రభాత వార్త:**

ఉద్యోగమంటే బతకడం కోసమే కాదని... కష్టపడి చదువుకొని సాధించిన ఉద్యోగం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే నిజమైన సేవ అని నిరూపిస్తూ తాను చేస్తున్న ఉద్యోగ బాధ్యతలను ప్రజలకు అత్యంత చేరువలో సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలు, నాయకులు, ఉన్నతాధికారుల ప్రజల మన్ననలకు తోడు, ఇన్చార్జ్ ఎంపీడీవో“గా అదనపు బాధ్యతలు చేపడుతూనే జిల్లా స్థాయిలో గుర్తింపు తెచ్చుకొని ఉత్తమ మండల పరిషత్ అధికారిగా అవార్డుకు ఎంపికై , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు చేతుల మీదుగా ప్రశంశా పత్రాన్ని అందుకోవడం గర్వకారణంగా ఉందని స్థానిక కొనిజర్ల ఎంపీడీవో ఉపేంద్రయ్య అన్నారు. శనివారం ఆగస్టు 15న 80వ స్వాతంత్ర్య



దినోత్సవం పురస్కరించుకొని జిల్లాస్థాయిలో ఉత్తమ ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన వారికి ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంశా పత్రం అవార్డుకి ఎంపిక చేయడం జరుగుతుంది. అందులో భాగంగా.. స్థానిక కొణిజర్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఇన్చార్జి ఎంపీడీవో) గా విధులు నిర్వహిస్తున్న ఆర్ ఉపేంద్రయ్య“కు ఉత్తమ మండల పరిషత్ అధికారి“గా అవార్డుకు ఎంపికయ్యారు. ఈ అవార్డును ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన జాతీయ జెండా ఆవిష్కరణ, కార్యక్రమం అనంతరం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు చేతులమీదుగా ఇన్చార్జ్ ఎంపీడీవో ఆర్ ఉపేంద్రయ్య అందుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఎంపీడీవో మాట్లాడుతూ ఉత్తమ అధికారిగా అవార్డు అందుకోవటం సంతోషంగా ఉందని, ఇంకా బాధ్యతతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని, హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ జిల్లా పంచాయతీరాజ్ అధికారి, తోటి అధికారులు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపిపారు. ఉత్తమ మండల అధికారిగా ప్రశంస పత్రాన్ని అందుకోవడంతో పలువురు మండల నాయకులు అధికారులు ప్రజలు అభినందనలు తెలిపి ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించి, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# స్వేచ్ఛ ఐక్యత దేశభక్తి స్ఫూర్తితో ముందుకు సాగుదాం

**కామేపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త:**

స్వేచ్ఛ, ఐక్యత, దేశభక్తి స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని టిడిపి మండల నాయకులు వెగ్గలం సత్యనారాయణ పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన కామేపల్లి లోని టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ సీఎం ఎన్టీఆర్ విగ్రహం వద్ద శనివారం 80వ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ స్వాతంత్రం మనకు లభించిన వరమ న్నారు. వీరుల త్యాగఫలమని స్పష్టం చేశారు. వీరుల ఆశయాలను ముందుకు తీసుకు వెళ్ళవలసిన కర్తవ్యం అందరి పైన ఉందన్నారు. మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంటుంద న్నారు. ఈ వేడుకల్లో సర్పంచ్ అజ్మీర బుల్లి, మాజీ సర్పంచ్ అజ్మీర హరి నాయక్, బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, మండల నాయకులు అజ్మీర రాజు నాయక్, టీడీపీ, బిఆర్ఎస్ మండల నాయకులు అజ్మీర శంకర్, చిప్పలపల్లి శ్రీనివాసరావు, అజ్మీర బుజ్జి, సెల్ పాయింట్ వెంకట్, వెంకన్న, కిషన్ పాల్గొన్నారు.

# కామేపల్లి లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కామేపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త:**

కామేపల్లి లో 80వ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం కన్నుల పండుగగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాలను ఆవిష్కరించి వేడుకల విశిష్టతను వివరించారు. స్వీట్స్ పంపిణీ చేశారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కేవీ శ్రీనివాసరావు, ఎంపీడీవో కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ పి. అజయ్ కుమార్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో బి. తారా దేవి, పోలీస్ స్టేషన్ లో పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పి. శ్రీకాంత్ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అజ్మీర బుల్లి, హరిజన వాడ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ టీచర్ పిడమర్తి ఉపేంద్రమ్మ, ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ఎ. శైల, గ్రంథాలయంలో లైబ్రేరియన్ ఎం. నవీన్ కుమార్, ఎన్టీఆర్ విగ్రహం వద్ద టిడిపి మండల నాయకులు వెగ్గలం సత్యనారాయణ, గోపాలపురం ఎస్సీ కాలనీలోని కమ్యూనిటీ హాల్ వద్ద వార్డు సభ్యులు ఏనూటి శ్రీను జాతీయ



జెండాలను ఆవిష్కరించారు. అదే విధంగా కామేపల్లి సొసైటీ కార్యాలయంలో సొసైటీ చైర్మన్



పుచ్చకాయల వీరభద్రం, ఇందిరాగాంధీ సెంటర్ లో ఉప సర్పంచ్ అజ్మీర నాగమణి, మహాత్మా గాంధీ సెంటర్ లో ఎర్ర తిరుపతిరావు, రాజీవ్ గాంధీ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గింజల నరసింహారెడ్డి, బస్టాండ్ సెంటర్ లో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కన్నమాల రాంబాబు, స్వామి వివేకానంద సెంటర్ లో బిజెపి మండల అధ్యక్షులు జర్పుల రామారావు పతాకాలను ఆవిష్కరించారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి ఆదర్శంగా నిలిచిన విద్యార్థులకు పాఠశాల హెచ్ఎం ఏ. శైల అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో నగదు బహుమతులను తాళ్లగూడెం గ్రామానికి చెందిన నాగరాజు అందజేశారు.



హైస్కూల్ విద్యార్థులు జాతీయ నాయకులు,



స్వాతంత్రం కొరకు పోరాడిన యోధుల వేషధారణలు, త్రివర్ణ పతాకాలతో గ్రామ పురవీధుల్లో డప్పు వాయిద్యాలతో నిర్వహించిన ప్రదర్శన, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో అలరించా యి. ఘనంగా నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్స వ వేడుకల్లో ఎంపీడీవో ధరావత్ సోమ్లాల్, ఎంపీ ఓ వివిఎస్ శాస్త్రి, డిప్యూటీ తాసిల్దార్ రఫీ, పిఆర్ ఏఈ వేములపల్లి కేశవరావు, ఆర్ఐ క్రాంతి కుమార్, జిపిఓ అనిల్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి షేక్ ఫత్తే మహమ్మద్, జిల్లా నాయకులు తోటకూరి శివయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, మాజీ సర్పంచులు అజ్మీర రాందాస్ నాయక్, అజ్మీర హరినాయక్, అజ్మీర అర్జున్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ రాయల లక్ష్మయ్య, అజ్మీర రాజు నాయక్, అజ్మీర రవి, భూక్య సీతారాములు, అజ్మీర శివ నాయక్, భూక్య శ్రీను నాయక్, పోలూరి రామచంద్రయ్య, దీవెల రంగయ్య, కొమ్మినేని భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత పాఠశాలలో సభా వేదికను నిర్మించిన పూర్వ విద్యార్థిని ఏలూరి దుర్గ

**కామేపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త:**



కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో మండల కేంద్రమైన కామేపల్లి కి చెందిన పూర్వ విద్యార్థిని ఏలూరి దుర్గ రూ.2 లక్షలతో విద్యార్థులు, ఉపాధ్యాయు ల సౌకర్యార్థం సభా వేదికను నిర్మించారు. తాను చదువుకున్న పాఠశాల పై అభిమానంతో ఆమె సభా వేదికను సొంతంగా నిర్మించడం జరిగింది. శనివారం ఘనంగా పాఠశాలలో నిర్వహించి న80వ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పూర్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలమంచిలి నాగేశ్వరరావు, తండ్రి ఏలూరి రాధాకృష్ణ, గ్రామ పెద్దలు గొట్టుపర్తి శివాజీ, సుందర్ లాల్, సర్పంచ్ అజ్మీర బుల్లి హరి నాయక్, ఉప సర్పంచ్ అజ్మీర నాగమణి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ. శైల చేతుల మీదుగా అట్టి సభా వేదికను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల పై చూపిన అభిమానం, విద్యార్థులు, ఉపాధ్యాయుల సౌకర్యార్థం సభా వేదికను నిర్మించడంలో ప్రత్యేక కృషి, పట్టుదలను వారు ప్రశంసించారు. దుర్గాను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని విద్యారంగంలో రాణించాలని పిలుపు నిచ్చారు. పూర్వ హెచ్ఎం ఎలమంచిలి నాగేశ్వరరావును శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. 10వ, త రగతిలో అత్యున్నత మార్కులు సంపాదించిన విద్యార్థులకు తాళ్లగూడెం గ్రామానికి చెందిన నాగరాజు నగదు బహుమతులు అందజేశారు. పాఠశాలకు ఆర్ఓ ప్లాంట్ అందజేసిన పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు జయలక్ష్మిని కూడా హెచ్ఎం ఏ. శైల శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై పోలీసుల మెరుపు దాడి

### కారు, నగదు, సెల్ ఫోన్లు స్వాధీనం

**కామేపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త:**

ముచ్చర్ల శివారులో పేకాట స్థావరం పై టాస్క్ ఫోర్స్ పోలీసులు, స్థానిక పో లీసులు శనివారం ఆకస్మికంగా దాడి చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం పట్టణానికి చెందిన ఆరు గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.53,650 నగదు, 5 సెల్ ఫోన్లు, కారు ను స్వాధీనం చేసుకొని సీజ్ చేయడం జరిగిందని కామేపల్లి ఎస్సై పి. శ్రీకాంత్ తెలిపారు. మరో 8 మంది వ్యక్తులు పరారీ అయినట్లు తెలిపారు. పేకాట ఆడిన అందరిపైన కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## పొన్నెకల్లు ఉన్నత పాఠశాలలో పదో తరగతి

# టాపర్లకు నగదు బహుమతులు అందజేత



**కామేపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం పొన్నెకల్లు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 80వ, స్వాతంత్ర్య దినోత్స వ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం జరిగిన సమావే శంలో ముఖ్య అతిథిగా హాజరైన డీసీసీ జనరల్ సెక్రెటరీ గింజల నరసింహారెడ్డి, సర్పంచ్ గుగులోత్ భూమిక మాట్లాడుతూ పాఠశా ల విద్యార్థులు, ఉపాధ్యాయు లకు అవసరమైన మౌలిక సదుపాయాలను గ్రామ పంచాయతీ ద్వారా కల్పించి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. పొన్నెకల్లు గ్రామానికి చెందిన ఎన్ ఆర్ ఐ కోదాటి వెంకట్ పాఠశాలకు గతంలో విద్యార్థులకు త్రాగునీటి కొరకు మినరల్ వాటర్ మిషన్, కంప్యూటర్ ను విరాళంగా అందజేశారు. గత రెండు సంవత్సరము నుండి పదవ తరగతి పరీక్షలో అత్యుత్తమ మార్కులు సాధించిన ప్రథమ, ద్వితీయ, తృతీయ విద్యార్థులకు నగదు పారితో షికము అందజేశారని, ఈ సంవత్సరం కూడా పదో తరగతి పరీక్షలో స్కూల్ ప్రథమ స్థాయిలో మార్కులు సాధించిన విద్యార్థికి 10,000 రూపాయల నగదును సర్పంచ్ భూమిక చేతుల మీదుగా అందజేయగా రెండో స్థానం మార్కులు సాధించిన వారికి 7500 రూపాయలు నగదును గింజల నరసింహారెడ్డి అందజేశారు. మూడో స్థానంలో మార్కులు సాధించిన విద్యార్థికి 5000 రూపాయలనగదు చెరుకు మల్ల రంగయ్య అందజేయటం జరిగింది. ఎన్ ఆర్ ఐ కోదాటి వెంకట్ దాతృత్వం పట్ల గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు. అనంతరం ప్రభుత్వం ద్వారా సరఫరా చేసిన యూనిఫామ్ దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కోటేశ్వరమ్మ, ఉప సర్పంచ్ మల్లెల వసంతరావు, గ్రామ శాఖ అధ్యక్షులు వల్లభనేని అశోక్, మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శి వసంత, పాలకవర్గ సభ్యులు శిలాసాగర్పు నాగేశ్వరరావు, ఆలేటి రజిత కిరణ్, చెరుకుమల్ల వెంకయ్య , గ్రామ సమైక్య అధ్యక్షురాలు కిన్నెర అనిత, గుగులోత్ వీరన్న, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గద్దల నాగరాజు, మాలపో లు గోపికృష్ణ, నాగాండ్ల చిన్న రంగయ్య, చంద్ర బోస్ వెంకయ్య, టీచర్స్ మాలోత్ రవి, విఓఏ గింజల సబిత, అంగన్వాడీ టీచర్ లు ఝాన్సీ, జ్యోతి, సుగుణ పాల్గొన్నారు.

# ప్రజల మనిషి.. కృష్ణయ్యకు ఘన నివాళి

**నాలుగో వర్ధంతిలో పలువురు ప్రముఖుల నివాళులు.. కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు**

ప్రభాత వార్త ఖమ్మం రూరల్

ప్రజల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ.. గ్రామ ప్రజలతో మమేకమై పనిచేసిన సీనియర్ నాయకుడు తమ్మినేని కృష్ణయ్యను పలువురు ప్రముఖులు స్మరించుకున్నారు. ఆయన నాలుగో వర్ధంతి సందర్భంగా తెల్దారుపల్లిలో కృష్ణయ్య చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులు, బంధువులు, అభిమానులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కృష్ణయ్యతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.

**రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన కృష్ణయ్య**

ప్రజలతో సన్నిహితంగా ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకునేవారని పలువురు నాయకులు పేర్కొన్నారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కారం కోసం కృషి చేసేవారని గుర్తుచేసుకున్నారు. రాజకీయ భేదాలు ఉన్నప్పటికీ వ్యక్తిగతంగా అందరినీ కలుపుకొని వెళ్లే స్వభావం ఆయన సొంతమని తెలిపారు.కృష్ణయ్యకు రాజకీయ, సామాజిక రంగాల్లో ఉన్న పరిచయాలు ఆయన మరణానంతరం కూడా కుటుంబానికి అండగా నిలిచేలా చేశాయి. గతంలో ఆయనకు పలువురు రాజకీయ ప్రముఖులు నివాళులర్పించిన విషయం కూడా నమోదైంది.



**తండ్రి అడుగుజాడల్లో తనయుడు..**

తమ్మినేని కృష్ణయ్య వారసత్వాన్ని కొనసాగిస్తూ ఆయన కుమారుడు తమ్మినేని నవీన్ ప్రజా జీవితంలో ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతం ఎదులాపురం మున్సిపాలిటీ 14వ వార్డు కౌన్సిలర్‌గా ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. తండ్రి చూపిన ప్రజాసేవ మార్గంలోనే ముందుకు సాగుతూ వార్డు అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్న నవీన్‌కు కృష్ణయ్య అభిమానులు, అనుచరులు అండగా నిలుస్తున్నారు. కృష్ణయ్య ఆశయాలను కొనసాగించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పలువురు పేర్కొన్నారు.

**మరిచిపోలేని నాయకత్వం.**

..తెల్దారుపల్లి ప్రజలతో కృష్ణయ్యకు ఉన్న అనుబంధాన్ని పలువురు ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ప్రజల కోసం పనిచేసే నాయకుడిగా ఆయనను గ్రామస్తులు ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు. భౌతికంగా దూరమైనా ఆయన జ్ఞాపకాలు ప్రజల మధ్య చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు.నాలుగో వర్ధంతి సందర్భంగా కృష్ణయ్య కుటుంబ సభ్యులు, బంధువులు, అభిమానులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని నివాళులర్పించారు. ఆయన సేవలను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించి, కుటుంబ సభ్యులకు తమ సానుభూతి, సంఘీభావాన్ని తెలిపారు.కృష్ణయ్య భౌతికంగా మన మధ్య లేకపోయినా.. ప్రజల కోసం ఆయన చేసిన సేవలు, చూపిన మార్గం ఎప్పటికీ గుర్తుండిపోతాయి. ఆయన ఆశయాలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని పలువురు నాయకులు పేర్కొన్నారు. నివాళులర్పించిన వారిలో ఏదులాపురం చైర్పర్సన్ పోకబత్తిని అనిత , కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంబటి సుబ్బారావు కౌన్సిలర్లు బానోతు దివ్య బానోతు ప్రసాద్ బుర్ర మహేష్ కడవ నవీన్ వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు

## ఉత్తమ అవార్డు అందుకున్న సీఐ సంజీవ్

కూసుమంచి, ఆగస్టు 15 (ప్రభాతవార్త) :



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించారు. ఉత్తమ పోలీస్ ఆఫీసర్ అవార్డును కూసుమంచి సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజీవ్ శనివారం ఖమ్మం పరేడ్ గ్రౌండ్ లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేతులమీదుగా అందుకున్నారు. కూసుమంచి సర్కిల్ లోని తిరుమలా యపాలెం మండలం, పిండిప్రోలు గ్రామంలో ఇటీవల వృద్ధురాలి మర్డర్ కేసును చాకచక్యంగా వెలికి తీసి ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. దీంతో ఉత్తమ పోలీస్ ఆఫీసర్ గా ప్రభుత్వం తరపున డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రశంసపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సీఐ సంజీవ్ మాట్లాడుతూ ప్రభుత్వం తరపున ఉత్తమ పోలీస్ అవార్డును అందుకోవడంతో నాపై మరింత బాధ్యత పెరిగిందని ప్రజల ధన, మాన, ప్రాణాలను రక్షించుటలో తన కర్తవ్యాన్ని నెరవేరుస్తానని పేర్కొన్నారు. దీంతో కూసుమంచి సర్కిల్ లోని ఎస్ఐలు నాగరాజు, దివ్యశ్రీ, జగదీష్, సంతోష్, పోలీస్ సిబ్బంది సీఐ సంజీవ్ కు అభినందనలు తెలిపారు.

## యర్రయ్యకు ఉత్తమ ఎంపీడీవో అవార్డు



నేలకొండపల్లి ఆగస్టు 15 ప్రభాతవార్త:

నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్యకు ఉత్తమ ఎంపీడీవో అవార్డు లభించింది. శనివారం ఖమ్మం నగరం లోని పరేడ్ గ్రౌండ్స్ నందు జరిగిన దేశ 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క చేతుల మీదుగా స్థానిక ఎంపీడీవో యం.యర్రయ్యకు ఉత్తమ ఎంపీడీవో అవార్డును, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. నేలకొండపల్లి మండలం నందు ప్రజలకు సంక్షేమ పథకాల అమలు విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందే విధంగా విశేషంగా కృషి చేసినందుకు గాను ఎంపీడీవో యం.యర్రయ్యకు ఈ అవార్డు లభించింది. తనకు అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని, ఈ అవార్డుతో మరింత బాధ్యతాయుతంగా పని చేస్తానని స్థానిక ఎంపీడీవో యం. యర్రయ్య తెలిపారు. ఎంపీడీవో యం.యర్రయ్యకు ఉత్తమ ఎంపీడీవో అవార్డు లభించడం పట్ల వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు, పలు రాజకీయ పార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకుంటున్న ఇస్లావత్ వెంకటరమణ



నేలకొండపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త:

నేలకొండపల్లి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం నందు సూపర్వైజర్ గా పని చేస్తున్న ఇస్లావత్ వెంకటరమణ ఉత్తమ ఉద్యోగి అవార్డు లభించింది. శనివారం ఖమ్మం నగరం లోని పరేడ్ గ్రౌండ్స్ నందు జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఇస్లావత్ వెంకటరమణకు ఉత్తమ ఉద్యోగి అవార్డు, ప్రశంసాపత్రంను అందజేశారు. నేలకొండపల్లి సీహెచ్సీ లో సూపర్ వైజర్ గా వెంకటరమణ మంచి గుర్తింపు పొందారు. రోగులకు, వైద్యులకు అనుసంధానం ఉంటూ వైద్య సేవలు అందించారు. దీంతో జిల్లా లోనే ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్నారు. ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న ఇస్లావత్ వెంకటరమణను జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి రాజశేఖర్ గౌడ్, మండల వైద్యాధికారులు డాక్టర్ కె.రాజేష్, డాక్టర్ మంగళ తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా ఇస్లావత్ వెంకటరమణ మాట్లాడుతూ ఉత్తమ ఉద్యోగి అవార్డు తనకు రావడం సంతోషంగా ఉందని, ఈ అవార్డుతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. తనకు అవార్డు రావటానికి అందరి సహకారం ఉందన్నారు. వారందరికి ఇస్లావత్ వెంకటరమణ కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్తమ ఏఈఓగా జానీబాబు..

కూసుమంచి, ఆగస్టు 15 (ప్రభాతవార్త) :



మండలంలో రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ వ్యవసాయ శాఖ ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, ఆధునిక సాగు విధానాలు, ఎరువులు, విత్తనాల వినియోగంపై రైతులకు అవగాహన కల్పిస్తూ విశేష సేవలు అందించిన కూసుమంచి మండల వ్యవసాయ విస్తరణాధికారి (ఏఈఓ) ఎం.డి. జానీబాబుకు అరుదైన గౌరవం దక్కింది. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ వ్యవసాయ విస్తరణాధికారిగా ఎంపికైన జానీబాబు శనివారం తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా ప్రశంసా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా జానీబాబు మాట్లాడుతూ..తన సేవలను గుర్తించి ఉత్తమ ఏఈఓగా ఎంపిక చేయడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ గుర్తింపు మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. జానీబాబుకు లభించిన ఈ గౌరవంపై కూసుమంచి మండల రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, అభినందనలు తెలిపారు.

## కూసుమంచి మండలవ్యాప్తంగా ఘనంగా స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు

కూసుమంచి, ఆగస్టు 15 (ప్రభాతవార్త)

: కూసుమంచి మండలవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ డీ సైదులు జాతీయజెండా ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో టీ జశ్వంత్ కుమార్ జాతీయజెండా ఎగురవేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై నాగరాజు, పశువుల ఆసుపత్రిలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, ఎంఈవో, ఏపీఎం తదితర ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు జాతీయజెండా ఎగువేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ మాట్లాడుతూ..ఎందరో వీరుల త్యాగఫలం నేటి మన స్వాతంత్ర్య ఫలం అన్నారు. ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా సమాజంలో మెలిగి దేశభక్తిని చాటాలని కోరారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మాట్లాడుతూ..ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా మెలగాలని, జాతి గౌరవం కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ఆయా కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ఏరియాలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

రుద్రంపూర్, ఆగష్టు 15 ప్రభాతవార్త: 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి కొత్తగూడెం ఏరియాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటిగా ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సీ.హెచ్. వెంకటరమణ జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తు ప్రసంగించారు అనంతరం ఐఎన్‌టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ మరియు ఏఐటిరయూసి బ్రాంచ్ సెక్రెటరీ గట్టయ్య శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రుద్రంపూర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్ లో ఉదయం 10 గంటలకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రధాన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ సీ.హెచ్. వెంకటరమణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సెక్యూరిటీ సిబ్బంది, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు నిర్వహించిన కవాతును జీఎం



స్వీకరించారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం మాట్లాడుతూ... ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను సైతం త్యాగం చేసి సాధించిన స్వాతంత్ర్యాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని అన్నారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, వారు కలలుగన్న బలమైన, అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. స్వాతంత్రం అనేది కేవలం హక్కులను అనుభవించడం మాత్రమే కాదని, దేశం పట్ల బాధ్యతతో వ్యవహరించడమే నిజమైన దేశభక్తి అని జీఎం పేర్కొన్నారు. క్రమశిక్షణ, అంకితభావం, నిజాయితీతో విధులు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి, తద్వారా దేశ ప్రగతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. అనంతరం కొత్తగూడెం ఏరియాలోని వివిధ గనుల్లో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన ఉద్యోగులను వారి కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా సన్మానించారు. అలాగే విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన సిబ్బందికి కామెండేషన్ సర్టిఫికెట్లు/ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్వో టు జీఎం గోవిందరావు, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, ఏఐటిఘయూసి బ్రాంచ్ సెక్రెటరీ గట్టయ్య , ఏరియా సేఫ్టీ ఆఫీసర్ మొక్కపాటి వెంకటేశ్వర్లు, పర్సనల్ మేనేజర్ ఎల్.తిరుపతి, ఏరియా సేఫ్టీ అఫీసర్ అభిలాష్, డీజీఎం ఈ !!ఎం క్రిస్టోఫర్, డివైపిఎం హరీష్ , సీనియర్ పీఓ మురళి , ఐఎన్టియూసి ఫిట్ సెక్రటరీ సిహెచ్. సాగర్, ఏఐటికయూసి ఫిట్ సెక్రటరీ కే.సౌజన్య, ఇతర విభాగ ఆధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# 6వ బెటాలియన్ చాతకొండలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

లక్షీ ్మదేవిపల్లి, ఆగష్టు 15 ప్రభాతవార్త: 6వ బెటాలియన్ చాతకొండ నందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను బెటాలియన్ కమాండెంట్ పి.సి.వి. రమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కమాండెంట్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం బెటాలియన్లో విధులు నిర్వర్తిస్తున్న అధికారులకు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమాం డెంట్ మాట్లాడుతూ... దేశ స్వాతంత్రం కోసం



ప్రాణత్యాగాలు చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని, దేశ సేవ, క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వహించడం ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యత అని అన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. అనంతరం విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచి, విశిష్ట సేవలు అందించిన బెటాలియన్ అధికారులకు, సిబ్బందికి కమాండెంట్ ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో విధులు నిర్వహించి బెటాలియన్‌కు, పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. తదనంతరం అందరికి మిఠాయిలు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ హెచ్.అబ్దుల్ రషీద్, ఏ.ఓ సత్యవతి, ఆర్.ఐ లు జె.లెనిన్ బాబు, బి.జానయ్య, ఆర్ఎస్సైలు, బెటాలియన్ పోలీసు సిబ్బంది, మినిస్టీరియల్ స్టాఫ్, యూనిట్ హాస్పిటల్ స్టాఫ్ పాల్గొని ఘన విజయం చేయడం జరిగింది.

# ఎంపీడీవో కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి

## ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోండి

## తహశీల్దార్ జి జగదీశ్వర్ ప్రసాద్, ఎంపీడీవో బి అశోక్

చంద్రుగొండ ప్రభాతవార్త



మండల ప్రజలు ఇకనుంచి ప్రతి సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రెవెన్యూ పంచాయతీరాజ్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ జి జగదీశ్వర ప్రసాద్, ఎంపీడీవో బయ్యారపు అశోక్ తెలిపారు. శనివారం రెవిన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇరువురు అధికారులు మాట్లాడుతూ.... మండలంలో ఉన్న ప్రజలు తమ సమస్యలను నేరుగా ఆయా అధికారుల దృష్టికి తీసుకొచ్చే విధంగా ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొంటారని తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యను పరిష్కరించుకోవాల్సిందిగా కోరారు. వచ్చిన ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కావున మండల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే అన్ని శాఖల మండల స్థాయి అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొనాలని ఆదేశించారు.

# ఉత్తమ కార్మికుడిగా నరసింహారావుకు సత్కారం

కొత్తగూడెం టౌన్, ఆగష్టు 15 ప్రభాతవార్త: సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఆర్సీహెచ్ పి ప్లాంట్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం కార్మికులు, అధికారులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా ప్లాంట్‌లో జనరల్ మజ్దూర్ గా విధులు నిర్వహిస్తున్న నరసింహారావును ఖిఉత్తమ కార్మికుడుఖి అవార్డు వరించింది. ప్లాంట్ అభివృద్ధిలో రోజువారీ విధుల్లో ఆయన కనబరిచిన ప్రతిభ, అంకితభావానికి గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ పరిధిలోని తోటి కార్మికులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని అవార్డు గ్రహీత నరసింహారావును ఘనంగా అభినందించారు.



# ఎమ్మెల్యే ఆదర్శ గ్రామపంచాయతీలో జాతీయ జెండాకు అవమానం

## కాంగ్రెస్ నాయకుల నిరక్ష్యమా....!

## లేక.... అధికార అహంకారమా.... అంటూ ఆరోపణలు

## మండలంలో మాయని మచ్చగా పంద్రాగస్ట్ వేడుకలు

చంద్రుగొండ ప్రభాతవార్త

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదర్శ గ్రామ గ్రామపంచాయతీ తిప్పనపల్లి లో శనివారం జరిగిన పంద్రాగస్ట్ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకుల నిరక్ష ్యమ్లా లేక అధికార... అహంకారమో తెలియదు కానీ జాతీయ జెండాకు అవమానం జరిగిన ఘటన చోటు చేసుకున్నది 80వ స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాకు అవమానం జరిగింది.. కాంగ్రెస్ పార్టీ దిమ్మ పై ఎగరవేసిన జాతీయ జెండా కొంత సమయానికే తిరిగి దిమ్మ పై పడిపోయింది. అయినా కూడా ఎవరు దానిని పట్టించుకోకుండా వదిలేయడంతో గ్రామస్తులతో పాటు మండల ప్రజలు సైతం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ జెండాకు మనమిచ్చే గౌరవం ఇదేనా..? అంటూ నాయకుల తీరు పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ జెండాలకు జాతీయ జెండాలకు పోలిక లేకుండా కొంతమంది వ్యవహరిస్తున్న తీరును దేశభక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు...ఇలాంటి ఘటన అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దత్తత గ్రామపంచాయతీలో జరగటం దురదృష్ట కరము.మండలంలోని బెండలపాడు గ్రామపంచాయతీ మినహ ఏ గ్రామపంచాయతీకి ఇవ్వనంత గా తిప్పనపల్లి గ్రామపంచాయతీని కోట్ల రూపాయలు వెచ్చించి మండలంలోని తీర్చిదిద్దే అందుకు ఎమ్మెల్యే దత్తత తీసుకొని అక్కడి నాయకుల తో రచ్చబండ నిర్వహించి మహమ్మద్ నగర్ తో పాటు గ్రామపంచాయతీ తిప్పనపల్లి ని అభివృద్ధి చేసుకున్న నాయకుల నిరక్ష ్యంల్ల ఎమ్మెల్యే కు పంద్రాగస్ట్ రోజున మాయని మచ్చగా మిగిలిపోయింది. నిధులు అడిగిన నాయకులే నిరక్ష ్యంల్లతో వ్యవహరించడంతో ఈ ఘటన జరిగినట్లు కొందరు చర్చించగా మరికొందరు ఇది అధికార పార్టీ నాయకుల నిరక్ష ్యంల్ల కాదు ముమ్మాటికి అధికార అహంకారమే అంటూ ప్రతిపక్ష పార్టీ నాయకులు పలువురు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా.... మండలంలో జరిగిన ఘటన పై ఎమ్మెల్యే తో పాటు సంబంధిత అధికారులు స్పందించి నాయకులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా మండల



# ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## వాడవాడలో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

చంద్రుగొండ ప్రభాతవార్త



చంద్రుగొండ మండల వ్యాప్తంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెవిన్యూ కార్యాలయంలో తహశీల్దార్ జి జగదీశ్వర ప్రసాద్ ఎంపీడీవో కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ మాధవరెడ్డి, మహిళా సమైఖ్య కార్యాలయంలో ఏపీఎం శ్రీనివాస్, ప్రభుత్వ ఖాజీ కార్యాలయంలో ఖాజీ మహమ్మద్ షబ్బీర్ హుస్సేన్, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఏఈ బిఆర్ఎస్, కాంగ్రెస్, టిడిపి, బిజెపి, పార్టీ దిమ్మెల వద్ద ఆయా మండల అధ్యక్షులు ధారా వెంకటేశ్వరరావు, నల్లమోతు వెంకటరమణ, వారాధి సత్యనారాయణ, నల్లమోతు రఘుపతిరావు, అంబేద్కర్ విగ్రహం వద్ద చాపలమడుగు వెంకటేశ్వర్లు, చంద్రుగొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి, మద్దుకూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కొడెం కృష్ణవేణి, బస్టాండ్ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద వాసవి క్లబ్ అధ్యక్షుడు విఎన్ కుక్కడపు నాగేశ్వరరావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉప్పల్ రెడ్డి, ఆటో యూనియన్ అడ్డాల వద్ద ఆటో యూనియన్ అధ్యక్షులు, జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జెండాను ఆవిష్కరించిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గంగిరెడ్డి భువన్ సుందర్ రెడ్డి

పాల్వంచ, ఆగస్టు 15, ప్రభాత వార్త :



పాల్వంచ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగిరెడ్డి భువన్ సుందర్ రెడ్డి పాండురంగాపురం గ్రామంలో జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా భువన్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ, భారత స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను ప్రతి భారతీయుడు ఎల్లప్పుడూ స్మరించుకోవాలని అన్నారు. మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, భగత్ సింగ్ తదితర స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాలు, త్యాగాల ఫలితంగానే దేశానికి స్వేచ్ఛ లభించిందని పేర్కొన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పాండురంగాపురం గ్రామ సర్పంచ్ మార్గం అంకయ్య, నాగిరెడ్డి, ఆడెపు చిన్న వెంకట్రామయ్య, సోమ వెంకటరెడ్డి, ఆడెపు దయాకర్, జైపాల్, సురేందర్, బక్కిరెడ్డి, మహిపాల్, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పలు గ్రామపంచాయతీలలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

పాల్వంచ, ఆగస్టు 15, ప్రభాత వార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని పలు గ్రామపంచాయతీలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం దేశభక్తి గీతాలు, జాతీయ గీతాలాపనతో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత, అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొని జాతీయ పతాకానికి వందనం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు చిరస్మరణీయమని, దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం పాల్గొన్న వారికి మిఠాయిలు పంపిణీ చేశారు

## అంగరంగ వైభవంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

పాల్వంచ, ఆగస్టు 15, ప్రభాత వార్త:



స్థానిక గ్రామపంచాయతీ పరిధిలోని పంచాయతీ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గ్రామ ప్రజలు, అధికారులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం 9 గంటలకు సర్పంచ్ జాతీయ జెండాను ఎగురవేయగా, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి ప్రేమ్, స్థానిక పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, అంగన్వాడీ ఆయాలు, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ జాతీయ ఐక్యత, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రజలందరూ భారత రాజ్యాంగ విలువలు పాటించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరి మన్ననలు పొందారు. అంగన్వాడీ టీచర్లు, ఆయాలు చిన్నారులతో స్వాతంత్ర్య మహత్యంపై అవగాహన కలిపారు. అనంతరం సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, హెడ్మాస్టర్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత దేశ భవిష్యత్తని, వారు స్వాతంత్ర్య పోరాట చరిత్రను తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమం జాతీయ గీతంతో ముగిసింది. అనంతరం పంచాయతీ ఆఫీస్ ఆవరణలో మిఠాయిలు పంపిణీ చేశారు.

## పలు గ్రామపంచాయతీలలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

పాల్వంచ, ఆగస్టు 15, ప్రభాత వార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని పలు గ్రామపంచాయతీలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం దేశభక్తి గీతాలు, జాతీయ గీతాలాపనతో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత, అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొని జాతీయ పతాకానికి వందనం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు చిరస్మరణీయమని, దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం పాల్గొన్న వారికి మిఠాయిలు పంపిణీ చేశారు.

## పాల్వంచలో మండల స్థాయి గ్రీవెన్స్ కార్యక్రమం

పాల్వంచ, ఆగస్టు 17, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని పాల్వంచ మండలంలో సోమవారం నుంచి మండల స్థాయి గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పి. రాజారావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జీవో ఎంఎస్ నెంబర్ 3,4 ప్రకారం ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నారు. ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ఎంపీడీవో కార్యాలయంలో ఈ కార్యక్రమం జరుగుతుంది. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజారావు మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చే సమస్యలు, ఫిర్యాదులు, వినతులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా సకాలంలో హాజరై, తమ శాఖకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని ఆయన ఒక సర్క్యులర్ ద్వారా ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## అంగన్వాడీ కేంద్రంలో పంద్రాగస్ట్ వేడుకలు

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 15 ప్రభాతవార్త:

కార్పొరేషన్ పరిధిలోని 60వ డివిజన్ కూలీలైన్-11వ సెంటర్ అంగన్వాడీ కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా డివిజన్ కార్పొరేటర్ భీమ శ్రీవల్లి శ్రీధర్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు చాక్లెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ స్వాతంత్రం అనేది కేవలం హక్కులను అనుభవించడం మాత్రమే కాదని, దేశం పట్ల ప్రతి పౌరుడి బాధ్యతను గుర్తుచేసే రోజని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధి, ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు, డ్వాక్రా ఆర్పీలు, చిన్నారులు, డివిజన్ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మృతికి కారణమైన నలుగురు అరెస్ట్

### వన్యప్రాణుల వేటకు అక్రమంగా విద్యుత్ తీగలు అదే ఉచ్చులో చిక్కుకుని అధికారి మృతి

పాల్వంచ, ఆగస్టు 15 ప్రభాతవార్త:



అటవీ జంతువులను అక్రమంగా వేటాడేందుకు ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు ఓ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ప్రాణాలను బలిగొన్న ఘటనలో బూర్గంపాడు పోలీసులు నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి నిందితుల నుంచి బైండింగ్ వైరు, విద్యుత్ తీగలు అమర్చేందుకు ఉపయోగించే కర్రలు పాతే గడ్డపలుగు, ఖాళీ మద్యం క్వార్టర్ సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల 11వ తేదీ రాత్రి నకిరేపేట అటవీ ప్రాంతంలో వన్యప్రాణులను విద్యుత్ షాక్ ద్వారా వేటాడేందుకు కొందరు వ్యక్తులు అక్రమంగా విద్యుత్ తీగలు ఏర్పాటు చేసినట్లు సమాచారం అందింది. దీంతో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ బానోతు నవీన్, డీఆర్ఓ అనార్కలి, ఇతర అటవీ సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లారు. నిందితుల కోసం గాలిస్తుండగా అక్రమంగా అమర్చిన విద్యుత్ తీగ తగలడంతో నవీన్ విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందారు. డీఆర్ఓ అనార్కలి ఫిర్యాదు మేరకు బూర్గంపాడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు ప్రత్యేక బృందాలతో నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. తప్పించుకునే ప్రయత్నం.. పట్టుకున్న పోలీసులుదర్యాప్తులో భాగంగా లక్ష్మీపురం గ్రామంలోని ఆవుల నాగిరెడ్డి ఇంట్లో ఆవుల నాగిరెడ్డి, దాసరి నరేష్, తాటి వీరబాబు ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు వారిని అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేయగా ముగ్గురూ పారిపోయేందుకు ప్రయత్నించారు. అయితే పోలీసులు వారిని పట్టుకున్నారు. వారి సమాచారంతో నాలుగో నిందితుడు కన్నెదారి అనంతయ్యను నాగినేనిప్రోలు రెడ్డిపాలెంలోని అతని నివాసం వద్ద అరెస్ట్ చేశారు. అరెస్టైన నిందితులు ఏ1 ఆవుల నాగిరెడ్డి (44) !! ట్రాక్టర్ డ్రైవర్, లక్ష్మీపురం ఏ2 దాసరి నరేష్ (35) !! మటన్ షాప్, లక్ష్మీపురం ఏ3 తాటి వీరబాబు (28) !! కూలీ, లక్ష్మీపురం ఏ4 కన్నెదారి అనంతయ్య (58) !! వ్యవసాయం, నాగినేనిప్రోలు రెడ్డిపాలెంనిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అరెస్టు చేసిన నలుగురిని జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరచనున్నట్లు వెల్లడించారు. విద్యుత్ ఉచ్చులతో ప్రాణాలకు ముప్పువన్యప్రాణులను వేటాడేందుకు అక్రమంగా విద్యుత్ తీగలు ఏర్పాటు చేయడం అత్యంత ప్రమాదకరమైన చర్య అని పోలీసులు హెచ్చరించారు. ఇలాంటి విద్యుత్ ఉచ్చుల వల్ల అటవీ జంతువులతో పాటు అటవీ శాఖ, పోలీసు సిబ్బంది, స్థానిక ప్రజల ప్రాణాలకు సైతం తీవ్ర ముప్పు ఏర్పడుతుందని తెలిపారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## వైద్యశాఖలో ముగ్గురు ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు

జూలూరుపాడు, ప్రభాతవార్త, ఆగస్టు 15:



జిల్లా కేంద్రం కొత్తగూడెంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జరిగిన వేడుకల్లో మండల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్యశాఖలో పని చేస్తున్న ముగ్గురు ఉద్యోగులు ఉన్నతాధికారుల నుంచి శనివారం ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఉద్యోగ, కర్తవ్య నిర్వహణలో వారు చేసిన కృషిని అభినందించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసీ ఆఫీసర్ గా పని చేస్తున్న శశికళ, పాపకొల్లు ఏఎన్ఎం తార ఇరువురు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకోగా, 108 ఎమర్జెన్సీ సర్వీసులో పైలెట్ గా పనిచేస్తున్న ఉరిమెళ్ల శ్రీనివాసరావు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. పైలెట్ శ్రీనివాసరావు వరుసగా మూడుసార్లు స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రశంసా పత్రాలను అందుకోవటం గమనార్హం. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంసా పత్రాలను అందుకోవడం పట్ల వారిని పలువురు అభినందించారు.

# అలియాస్ పేర్ల కార్మికులకు న్యాయం చేయాలి

**కార్మికుల సమస్యపై ప్రభుత్వం స్పందించాలి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం, ఆగష్టు 15 (నినాదం):** సింగరేణి సంస్థలో మారు పేర్లతో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించి, వారి పిల్లలకు వారసత్వ ఉద్యోగాలు కల్పించాలని సింగరేణి గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షులు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట మార్పు పేర్ల బాధితులు చేపట్టిన రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని శనివారం ఆయన సందర్శించి సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో సింగరేణిలో ఎవరూ పనిచేయడానికి ముందుకు రాని రోజుల్లో



పరుగు పందెం ద్వారా గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరక్షరాస్యులైన కార్మికులు ఉద్యోగాల్లో చేరారని గుర్తుచేశారు. ఆ సమయంలో అవగాహన లోపంతో పేర్లు, ఇంటి పేర్లు తప్పుగా నమోదయ్యాయని, దాన్ని సాకుగా చూపి విజిలెన్స్ విభాగం వేధింపులకు గురిచేయడం దుర్మార్గమన్నారు. తండ్రుల అసలు పేర్లతో సర్టిఫికెట్లు ఉన్నప్పటికీ, సాంకేతిక కారణాలు చూపి వారి వారసులకు ఉద్యోగాలు నిరాకరించడం పూర్తిగా అన్యాయమని మండిపడ్డారు. సంస్థ వ్యాప్తంగా సుమారు 420 మంది కార్మికులు ఈ సమస్యతో తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పేర్లు సరిదిద్దుకునే వెసులుబాటు కల్పిస్తామని చెప్పి మోసం చేశారని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే వైఖరిని అవలంబించవద్దని హితవు పలికారు. ఈ అన్యాయాన్ని అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, కార్మికులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, జిల్లా సమితి సభ్యులు భూక్యా శ్రీనివాస్, మునిగడప వెంకటేశ్వర్లు, గెద్దాడ నగేష్, కె రత్నకుమారి, యాండ్ర మహేష్, నాయకులు ఎండి యూసుఫ్, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, నేరెళ్ల శ్రీనివాస్, కార్పొరేటర్లు మునిగడప పద్మ, బండి నర్సింహా, పి ధనలక్ష్మి, పడాల ఆకాంక్ష, మంద నాగలక్ష్మి, పట్టణ నాయకులు కె ధర్మరాజు, జలీల్, షహీన్, కైసర్, నాగరాజు, అస్మత్, భవాని తదితరులు ఉన్నారు.

# అర్హులను వదలొద్దు.. అనర్హులకు ఉచితాలు ఇవ్వొద్దు

**పదవులు శాశ్వతం కాదు.. ప్రజల కోసం చేసిన పనులే శాశ్వతం స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**కొత్తగూడెం, ఆగష్టు 15 ప్రభాతవార్త:** అర్హులైన పేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సంక్షేమ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. అర్హులను వదలొద్దని, అనర్హులకు ఉచిత సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించవద్దని సూచించారు. రాష్ట్రంలో పేదవాడు ఆకలితో ఉండకూడదని, ఆకలి అనే మాట వినిపించకూడదనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ఆహార భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. శనివారం కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ గణేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు తదితరులు పాల్గొన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... ఆహార భద్రతలో భాగంగా అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డులు అందిస్తూ కుటుంబంలోని ప్రతి సభ్యునికి నెలకు ఆరు కిలోల చొప్పున ఉచితంగా బియ్యం అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పేదలకు నాణ్యమైన సన్నబియ్యం అందిస్తున్నామని, పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అదనపు వ్యయం చేస్తున్నప్పటికీ నిజమైన పేదల కడుపు నింపడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ఉచిత సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన పేదలకే చేరాలని, అర్హత లేని వారు వాటిని పొందకుండా నిజమైన లబ్ధిదారులకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి



చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఆహార భద్రత కార్డులు కలిగి ఉండి, ప్రస్తుతం అర్హత లేని వారు తమ రేషన్ కార్డులను ప్రభుత్వానికి స్వచ్ఛందంగా తిరిగి అందించాలని మంత్రి కోరారు. అనర్హులు తమ కార్డులను ప్రభుత్వానికి రిటర్న్ చేయడం ద్వారా ఆ కార్డుల ద్వారా అందే ఆహార భద్రత ప్రయోజనాలు నిజమైన పేద కుటుంబాలకు చేరే అవకాశం కలుగుతుందని అన్నారు. అర్హత లేని వారు ప్రభుత్వ ప్రయోజనాలు పొందడం వల్ల నిజమైన పేదలకు అన్యాయం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో వ్యవహరించి అర్హులైన పేదలకు సంక్షేమ ఫలాలు అందేలా సహకరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెం బైపాస్ రోడ్డుకు రూ.420 కోట్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. ఎయిర్‌పోర్ట్ కోసం గుర్తించిన స్థలాన్ని పరిశీలించేందుకు కేంద్ర మంత్రిని కలిసి ఫిజిబులిటీ రావాలని కోరినట్లు వెల్లడించారు. ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుతో జిల్లాలో పారిశ్రామిక, వాణిజ్య, పర్యాటక రంగాల అభివృద్ధికి మరింత అవకాశం ఏర్పడుతుందని అన్నారు. కొత్తగూడెం నుంచి హైదరాబాద్‌కు మరో జాతీయ రహదారిని మంజూరు చేయించామని, దీంతో హైదరాబాద్‌కు తక్కువ సమయంలో చేరుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. జిల్లాలో రవాణా సౌకర్యాలను మరింత మెరుగుపరిచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అదేవిధంగా పాండురంగాపురం నుంచి మల్కాన్‌గిరి వరకు రైల్వే లైన్ మంజూరు చేయించామని మంత్రి తెలిపారు. ఈ రైల్వే లైన్ ద్వారా జిల్లాకు రైల్వే అనుసంధానం మరింత మెరుగుపడటంతో పాటు పారిశ్రామిక, వాణిజ్య కార్యకలాపాలకు ఊతం లభిస్తుందని అన్నారు. జిల్లాలో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా భూవిజ్ఞానం, ఖనిజ వనరులు, పర్యావరణం తదితర రంగాల్లో ఉన్నత విద్య, పరిశోధనకు కొత్త అవకాశాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిజమైన లబ్ధిదారులకు మరింత పారదర్శకంగా అందుతాయని అన్నారు. లబ్ధిదారుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదవుతుండటంతో అక్రమాలకు, ఒకరి పేరుతో మరొకరు ప్రయోజనాలు పొందే అవకాశాలకు అడ్డుకట్ట పడుతుందని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ప్రయోజనాలు చేరే అవకాశం మరింత మెరుగుపడుతుందని అన్నారు. జిల్లాలోని సింగరేణి రిటైర్డ్ కార్మికులు, అంగన్వాడి, ఆశ కార్యకర్తలు రెండు లక్షల లోపు తక్కువ ఆదాయం కలిగిన కుటుంబాలకు కూడా ఆహార భద్రత ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... ప్రతి అర్హ కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు అందించాలనే ఉద్దేశంతో నియోజకవర్గాల వారీగా కార్డుల పంపిణీ చేపట్టామని తెలిపారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో మొత్తం 3,14,308 లామినేటెడ్ స్మార్ట్ పీడీఎస్ రేషన్ కార్డులు జారీ చేసినట్లు వెల్లడించారు. నియోజకవర్గాల వారీగా కొత్తగూడెంలో 86,001, పినపాకలో 76,321, భద్రాచలంలో 41,291, అశ్వారావుపేటలో 65,484, ఇల్లెందులో 45,211 స్మార్ట్ పీడీఎస్ రేషన్ కార్డులు జారీ చేసినట్లు వివరించారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారుల వివరాలు మరింత పారదర్శకంగా నమోదవుతాయని, అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను సమర్థవంతంగా అందించేందుకు వీలవుతుందని తెలిపారు. అనంతరం మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు నియోజకవర్గాల వారీగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ కొత్తగూడెం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, వ్యవసాయ శాఖ అధికారి బాబూరావు, మధ్యాహ్నం శాఖ అధికారి కిషోర్ బాబు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పౌరసరఫరాల శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, రేషన్ డీలర్లు, లబ్ధిదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో...

**కొత్తగూడెం టౌన్, ఆగష్టు 15 ప్రభాతవార్త:**



కొత్తగూడెం ఏరియా కార్పొరేట్ ఏరియా టీబీజీకేఎస్ యూనియన్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను టీబీజీకేఎస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన ఎందరో మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ... భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుతూ, పరస్పర గౌరవం, దేశభక్తి విలువలను పెంపొందిస్తూ అసమానతలు లేని శాంతి, సౌభ్రాతృత్వాలతో కూడిన బలమైన ప్రజాస్వామిక భారతదేశ నిర్మాణమే ఆ సమరయోధుల త్యాగాలకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. పౌరులందరికీ సమన్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వంతో 80వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్న ఈ శుభసందర్భంగా... నవ భారత నిర్మాణం కోసం ప్రతి పౌరుడు కర్తవ్యనిష్ఠతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. దేశ పురోగతిలో సింగరేణి ఉద్యోగుల కృషి ఎంతో ఉన్నదని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్లు గడప రాజయ్య, తుమ్మ శ్రీనివాస్ టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ సభ్యులు కంచర్ల శ్రీనివాస్ ప్రసాద్ ఎంటెక్ మహేందర్ ఏరియా కమిటీ నాయకులు విద్యాసాగర్, రాజకుమార్, రాములు సూరిబాబు, అమర్, బాబు జాన్, పాషా, పిట్ కార్యదర్శులు వెంకటేశ్వర్లు రాంబాబు రాజేష్ దేవ సింగ్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు

**కొత్తగూడెం టౌన్, ఆగష్టు 15 ప్రభాతవార్త:**



కొత్తగూడెం 15వ డివిజన్ రామవరం మెయిన్ సెంటర్లో ఉన్న బీఆర్ఎస్ పార్టీ దిమ్మె వద్ద శనివారం కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, టీబీజీకేఎస్ స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నాగయ్య గడ్డలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు అక్బర్, గొల్ల శీను, వినయ్, మనోజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వతంత్ర వేడుకకు ముఖ్య అతిథులుగా మోరే పార్వతితో కలిసి హాజరయ్యారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గడప రాజయ్య, కార్పొరేటర్ గోవాడ గుణ చరిత్, సునీత, ఖాజా, బాబు జానీ, షమ్మీ, సూరిబాబు, అనీఫ్, ఎండీ పాషా, ఖాజా భక్ష్, సుందర్ పాసి, పూర్ణ, మనోజ్, అక్బర్, గొల్ల శీను, వేణు, టార్జాన్, లక్కినేని షణ్ముఖ, సోహెబ్, సమీర్, సిద్ధూ తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రశంసా పత్రం అందుకున్న ప్రాణదార సంతోష్...

**కొత్తగూడెం టౌన్, ఆగష్టు 15 ప్రభాతవార్త:** 80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిస్ట్రిక్ ఫారెస్ట్ ఆఫీసర్ చేతుల మీదుగా ప్రాణదార ట్రస్ట్" వ్యవస్థాపక అధ్యక్షుడు సంతోష్ ప్రశంసా పత్రం అందుకున్నారు. గత 18 సంవత్సరాలుగా ఏజెన్సీ ప్రాంతం అయినటువంటి ప్రాంతంలో పాములు జనావాసంలోకి వచ్చినప్పుడు ఫోన్ చేసిన వెంటనే వాటిని పట్టుకొని సురక్షితంగా వన్య ప్రాణి శాఖ సమక్షంలో వదులుతూ జీవవైవిధ్యం కోసం అటు



పాములకు. ప్రాణ భయంతో ఉండే ప్రజలకు సేవ చేస్తూ ఉన్నటువంటి ప్రాణధార వ్యవస్థాపక అధ్యక్షుడు జిమ్ సంతోష్, సభ్యులకు నేడు స్వతంత్ర దినోత్సవం సందర్భంగా వన్య ప్రాణి శాఖ తరపున మూడవసారి ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ అభినందించి ప్రశంసా పత్రం అందజేశారు.

## స్వాతంత్ర్య వేడుకల్లో రాము యాదవ్ మిత్రబృందం

### చిన్నారులకు విద్యా సామగ్రి పంపిణీ

బూర్గంపహాడ్,ఆగస్టు 15 (ప్రభాతవార్త):



బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఉప్పుసాక గ్రామ పంచాయతీ పరిధిలోని రాజీవ్‌నగర్ కాలనీలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాండురంగాపురం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త రాము యాదవ్ ఆధ్వర్యంలోని మిత్ర బృందం విద్యార్థులకు పాఠశాల బ్యాగులు, వాటర్ బాటిళ్లు, నోట్ పుస్తకాలను పంపిణీ చేసింది.విద్యార్థులను చదువుపట్ల ప్రోత్సహించడంతో పాటు, వారి విద్యాభ్యాసానికి అవసరమైన సామగ్రిని అందించాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు రాము యాదవ్ తెలిపారు. విద్య ద్వారానే పిల్లలకు మెరుగైన భవిష్యత్తు లభిస్తుందని, ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా చిన్నారులకు విద్యా సామగ్రి అందించడం ఆనందంగా ఉందని మిత్ర బృందం సభ్యులు పేర్కొన్నారు. విద్యార్థుల ముఖాల్లో చిరునవ్వులు చూడటం తమకు ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు.ఈ సందర్భంగా కాలనీవాసులు, విద్యార్థుల తల్లిదండ్రులు రాము యాదవ్, ఆయన మిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ పెద్దలు, స్థానిక నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉచ్చుకు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ బలి

### -నలుగురు అరెస్ట్

బూర్గంపహాడ్, ఆగస్టు 15 (ప్రభాతవార్త):

బూర్గంపహాడ్ మండల పరిధిలోని నకిరేపేట అటవీ ప్రాంతంలో అక్రమ వేట కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ తీగల కారణంగా ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ బానోతు నవీన్ మృతి చెందిన ఘటనలో నలుగురు నిందితులను బూర్గంపహాడ్ పోలీసులు అరెస్ట్ చేశారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ సతీష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 11న వేటగాళ్లు విద్యుత్ తీగలు ఏర్పాటు చేసినట్లు సమాచారం అందడంతో నవీన్ తన సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లారు. ఈ క్రమంలో విద్యుత్ తీగ తగలడంతో ఆయన మృతి చెందారు. డీఆర్ఓ అనార్కలి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి ఆవుల నాగిరెడ్డి, దాసరి నరేష్, తాటి వీరబాబు, కన్నెదారి అనంతయ్యలను అరెస్ట్ చేశారు.నిందితుల నుంచి బైండింగ్ వైరు, గడ్డపలుగు, కర్రలు పాతేందుకు ఉపయోగించే సామగ్రి, ఖాళీ క్వార్టర్ సీసాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్లు తెలిపారు.అక్రమంగా విద్యుత్ తీగలు ఏర్పాటు చేసి వేటకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్సై మేడాప్రసాద్,అదనపు ఎస్సై నాగబిక్షం, కానిస్టేబుల్ సురేష్ పాల్గొన్నారు.





# గ్యాస్ వినియోగంపై అవగాహన

### హాజరైన సీఐ శ్రీహరి....

సత్తుపల్లి ఆగస్టు 15 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణాల్లో సైతం రోజురోజుకీ గ్యాస్ వినియోగం పెరుగుతున్న కొలది అదే తరహాలో ప్రమాదాలు కూడా జరిగే అవకాశాలు లేకపోలేదని ముందు జాగ్రత్తగా ఇండియన్ గ్యాస్ యాజమాన్యం వారు వినియోగదారులకు గ్యాస్ వాడకంపై తగు జాగ్రత్తలు సూచించారు. సత్తుపల్లి ప్రభుత్వ బాలికల కళాశాలలో సత్తుపల్లి శ్రీ వెంకటేశ్వర ఇండియన్ గ్యాస్ సర్వీస్ మేనేజింగ్ డైరెక్టర్ వందనపు సత్యనారాయణ, హనుమాన్ దత్త సాయి మేనేజింగ్ పార్ట్నర్ గుండు ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం వినియోగదారులకు గ్యాస్ వాడకంపై అవగాహన



సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా సత్తుపల్లి పట్టణ సీఐ తుమ్మలపల్లి శ్రీహరి హాజరై గ్రామీణ ప్రాంతాల్లో గాని, పట్టణాల్లో గాని వంటలు తయారు చేసే సమయంలోగ్యాస్ వాడకంపై ప్రమాదాలు జరగకుండా గృహిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పట్లఆయనవినియోగదారులకు వివరించారు. గ్యాస్ వాడకం సమయంలో గృహిణులు ధరించాల్సిన దుస్తులు, ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ఇండియన్ గ్యాస్ సేల్స్ మేనేజర్ జి ప్రవీణ్ వినియోగదారులకు వివరించారు. అనంతరం ఇండియన్ గ్యాస్ యజమాన్యం గ్యాస్ వినియోగం పట్ల క్విజ్ కార్యక్రమం ఏర్పాటు చేసి ఇందులో ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సోలేషన్, బహుమతులను సీఐ తుమ్మలపల్లి శ్రీహరి చేతుల మీదగా, ఇండియన్ గ్యాస్ బాధ్యులు వందనపు సత్యనారాయణ, గుండుమామహేశ్వరరావు లు అందజేశారు. కార్యక్రమంలో బాలికల కళాశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి విద్యార్థులు వినియోగదారులు హాజరైన వారిలో ఉన్నారు.

## సత్తుపల్లిలో మాజీ ఎమ్మెల్యే సండ్ర జన్మదిన వేడుకలు...

### మంచినీళ్ల ట్యాంకును ప్రజలకు అంకితం చేసిన కౌన్సిలర్ రాధిక బాబి....

సత్తుపల్లి ఆగస్టు 15 ప్రభాతవార్త



రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పుట్టినరోజు సందర్భంగా మున్సిపాలిటీలోని14వ వార్డులో మాజీ మున్సిపల్ చైర్మన్ కూసం పూడి మహేష్ ఆధ్వర్యంలో శనివారం బిఆర్ఎస్ నాయకులు సమక్షంలో కేక్ కట్ చేసి మాజీ ఎమ్మెల్యే సండ్రకు శుభాకాంక్షలుతెలియజేశారు. ఈ సందర్భంగా రెండో వార్డ్ కౌన్సిలర్ వీరప్పనేని రాధికా బాబి కేక్ కట్ చేసి ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరంప్రజలకు త్రాగునీటి సౌకర్యం కోసం మంచినీటి ట్యాంకును కౌన్సిలర్ రాధికా బాబి ప్రారంభించారు. పట్టణంలో ప్రజలకు మంచినీటి అవసరాలు ఎవరికి ఉన్న తమకు సమాచారం అందిస్తే మంచినీటి అవసరాలు తీర్చేందుకు ఈ ట్యాంకును ఆయా ప్రాంతాలకు పంపించి త్రాగినీటి అవసరాలు తీరుస్తామని ఈ సందర్భంగా వీరపనేని రాధికా బాబి తెలిపారు. పట్టణంలో వేసవి నీటి కొరత ప్రజలకు ఈ మంచినీటి ట్యాంకు ద్వారా తీర్చడానికి వీలు పడుతుందని ఈ అవకాశాన్ని పట్టణప్రజలుఉపయోగించుకోవాలని రాధిక బాబి కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కూసం పూడి మహేష్, బి ఆర్ ఎస్ నాయకులు వల్లభనేని పవన్, షేక్ చాంద్ పాషా, మల్లూరు,అంకం రాజు, రఘు, అనిల్, బిఆర్ఎస్ కౌన్సిలర్స్ పలువురు హాజరయ్యారు.

## అభిమానుల నడుమ అంగరంగ వైభవంగా జననేత జన్మదిన వేడుకలు

### బారీ కేక్ కట్ చేసిన బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు

కల్లూరు, ఆగష్టు 15 ప్రభాతవార్త

జ్తననేత తెలంగాణ రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు,సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు, సండ్ర వెంకటవీరయ్య జన్మదిన వేడుకలను కల్లూరు మండల బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ లో బిఆర్ఎస్ శ్రేణులు నడుమ అంగరంగ వైభవంగా జరుపుకున్నారు బాణ సంచా కాల్చి ఎన్నడూ లేని విధంగా సండ్ర జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.సుమారు వెయ్యి మంది కార్యకర్తలు, అభిమానుల నడుమ బారీ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అందులో బాగంగా మాజీ జడ్ పీ టీ సీ సభ్యులు డాక్టర్ లక్కినేని రఘు, కట్టా అజయ్ కుమార్ మాట్లాడుతూ,2029 లో కేసీఆర్ రావడం తథ్యం అని, కాంగ్రెస్ పార్టీ పాలనలో అభివృద్ధి ఎక్కడా జరిగిన పాపాన పోలేదని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వారే మేము కాంగ్రెస్ పార్టీ కీ ఓటు ఎందుకు వేశామని వారు బాధ పడుతున్నారారని వారు ప్రతీ చోట అనుకోవడం విశేషం అని అన్నారు. అనంతరం కల్లూరు మండలంలో ప్రభుత్వ ధావఖానా లో ఉన్న రోగులకు పండ్లు ఫలాలను అందించడం జరిగింది. అంతే కాకుండా సండ్ర జన్మదిన సందర్భంగా బాటసారులకు పులిహోర ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ వేడుకల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. ఈ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, మాజీ జడ్ పీ టీ సీ సభ్యులు కట్టా అజయ్ కుమార్, డాక్టర్ లక్కినేని రఘు, 18వ వార్డు పుర కౌన్సిలర్ పెడకంటి రామకృష్ణ, 17వ వార్డు పుర మహిళా కౌన్సిలర్ కనపర్తి శ్యామల రాజ్ కుమార్ దంపతులు, కౌన్సిలర్ ఇస్మాయిల్, యర్రబోయిన పల్లి గ్రామ సర్పంచ్ పోట్రు శ్రీనివాసరావు, జినుగు శ్రీనివాసరావు , సొసైటి చైర్మన్లు నర్వనేని పెద్ద అంజయ్య, బోబోలు లక్ష్మణరావు యర్రబోయినపల్లి గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పుసులూరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్ర బోయినపల్లికి బస్సు సౌకర్యం ప్రారంభం

కల్లూరు, ఆగష్టు 15 ప్రభాతవార్త

క్తల్లూరు మండలం ఎర్రబోయినపల్లి మారుమూల ప్రాంతమైన గ్రామానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు గ్రామస్తుల కోరిక మేరకు బస్సు సౌకర్యాన్ని ఆగస్టు 15 సందర్భంగా గ్రామస్తుల సమక్షంలో ఆర్టీసీ మధిర డిపో మేనేజర్ దేవరాజు సేవలను ప్రారంభించారు ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు గ్రామస్తులు సంతోషంతో ఈ కార్యక్రమంలో



గ్రామ పెద్దలు పో ట్రు అర్జున్ రావు కాకర రంగారావు తో పాటు వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు ప్రతిరోజు ఉదయం ఎనిమిదిన్న రకు సాయం త్రం నాలుగున్నర సమయంలో రెండు ట్రిప్పులు కల్లూరు టు మధిర వయా చెన్నూరు మీదుగా ఎర్రబోయినపల్లి లింగాల కల్లూరు వెళ్తుందని డిపో మేనేజర్ ప్రజలకు ప్రయాణికులకు సూచించారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రజలను ప్రయాణికుల లను కోరారు .ఎన్నో సంవత్సరాల నుంచి చూస్తున్నా ఈ అవకాశం ఈ కల గ్రామంలోని ఓ బాలుడు ప్రజలు కోరిక మేరకు ఈ అవకాశాన్ని కల్పించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు .ఈ సందర్భంగా యర బోయినపల్లి ప్రజలు మంత్రికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## ఘనంగా సండ్ర జన్మదిన వేడుకలు

**పెనుబల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త**



టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరియా జన్మదిన వేడుకలను పెనుబల్లిలో మండల బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సండ్రకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సండ్ర ఇలాంటి మరెన్నో జన్మదినాలను జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చెక్కిలాల మోహన్రావు, పెనుబల్లి సర్పంచ్ పాప, చెలికాని నీలాద్రి బాబు, చెక్కిలాల లక్ష్మణరావు, గోవిందరావు, చింతనిప్పు శ్రీనివాసరావు, మోరంపూడి మధు, చింతనిప్పు సత్యనారాయణ, కోట ప్రభాకర్, మాజీ సర్పంచ్ తావు నాయక్, బెల్లంకొండ చలపతిరావు, లగడపాటి శ్రీనివాసరావు, మాగం రాఘవులు, గోదా చెన్నారావు, టివి రామారావు, కాకాటి ప్రకాష్, మల్లెల సతీష్, పర్స రామకృష్ణ, రాంబాబు, ఎస్కె గౌస్, వరదబోయిన నాగేశ్వరరావు, చిన్న పండు, నాగ ప్రసాద్, తన్నీరు కృష్ణ, మందా రవి, బాబురావు, మల్లాది రవి, చావల వెంకటేశ్వరరావు, శ్రీకాంత్, సోషల్ మీడియా వారియర్స్ చంటి మరకాల, వెంకీ మరకాల, చిలుకూరి వెంకట రామ రావు, ముత్తుమ్ పురుషోత్తం, మరియు నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

## ప్రశంసా పత్రాలను అందుకున్న కల్లూరు మండల అధికారులు

**కల్లూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త**

కల్లూరు లోని పలు శాఖలో పనిచేస్తున్న అధికారులు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ అధికారిగా సేవల ప్రశంసా పత్రాలను శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, జిల్లా కలెక్టర్ దివాకర్, ఉన్నతాధికారుల చేతుల మీదుగా కల్లూరు మండలంలోని పలు శాఖలో పనిచేస్తున్న అధికారులు ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు .దీంతో ఆయా శాఖలో పనిచేస్తున్న తోటి ఉద్యోగులు వారిని అభినందిస్తూ హర్షిస్తూ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు .కల్లూరు లోని లోకవరం సౌత్ ఫారెస్ట్ లో బీట్ ఆఫీసర్ గా పనిచేస్తున్న షేక్ అజీమ్ అలీ ఉత్తమ సేవలు అందించడంలో అధికారులు మరియు ప్రజల మన్ననలను పొందడం పట్ల జిల్లా ఫారెస్ట్ అధికారి అగర్వాల్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. చెన్నూరు లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్యులు తబస్సుమ్ ఉత్తమ వైద్యాధికారిగా, ప్రాంతీయ వైద్యశాలలో పనిచేస్తున్న వైద్యులు ప్రవీణ్, స్టాఫ్ నర్స్, ఆర్టీసీలో పనిచేస్తున్న కల్లూరు చెందిన కిన్నెర ఆనందరావు కు ఎంపీడీవో కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ సౌజన్యకు మున్సిపాలిటీలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ నాగరాజుకు, వార్డు ఆఫీసర్ తనూజ, శానిటేషన్ సిబ్బంది కే అంజలి ,సబ్ కలెక్టర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా మరియు సీసీగా పనిచేస్తున్న నవీన్ కుమార్, ఎన్నికల డిటిగా కిరణ్ కుమార్ లకు వారు చేస్తున్న సేవలకు ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంసా పత్రాలను శనివారం ఖమ్మంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా జరిగిన ఈ కార్యక్రమంలో ప్రశంస పత్రాలను అందుకోవడం పట్ల సంబంధిత తోటి ఉద్యోగులు సిబ్బంది వారిని అభినందిస్తూ హర్షిస్తూ శాలువాలతో పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. కల్లూరు చెందిన పలు శాఖల అధికారులు ప్రశంసా పత్రాలను అందుకోవడం పట్ల కల్లూరు మండల ప్రజలు ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు



## డిసిసి కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకన్నా ఆవిష్కరించిన డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ**

**ఖమ్మం ఆగస్టు 15 ప్రభాత వార్త:**



జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అద్యక్షతన 80 వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, శాసనమండలి మాజీ సభ్యులు బాలసాని లక్ష్మీ ్మనారాయణ , శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పులిపాటి వెంకయ్య, జిల్లా ఐ యన్ టి యు సి అధ్యక్షులు కొత్తా సీతారాములు, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, తాళ్లూరి హనుమంతరావు, కామా అశోక్, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు పట్టాభి, కిలారు అనిల్ కుమార్, కొట్టే రాజశేఖర్, దేవత్ శంకర్ నాయక్, యాసబోయిన శ్రీశైలం, గాదె ఝాన్సీ, వినోద, సీనియర్ కార్పొరేటర్ కమర్తపు మురళి, మాజీ డిప్యూటీ మేయర్ ముక్తార్ జోహారా, పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, శ్రీనివాస్ యాదవ్, గడ్డం వెంకటయ్య, బీరెడ్డి రమేష్, జహీర్, ఇసాక్, పాకాలపాటి శేషగిరిరావు, ఫరీద్ ఖాద్రి, బడేమియా, నారాయణ, ఉపేందర్, లక్షీ ్మబాంఖ, జొన్నలగడ్డ అరుణ, దమయంతి, కాసిని శ్రీనివాస్, పంది రాజు గౌడ్ , అల్లే సాయి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ వైద్యాధికారి పురస్కారం

**దమ్మపేట రూరల్ ఆగస్టు 15 ప్రభాతవార్త :**



దమ్మపేట ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో సేవలందిస్తున్న డాక్టర్ ఎస్.కె షఫీక్ అహ్మద్ కు ఉత్తమ వైద్యాధికారి పురస్కారం లభించింది. ఈ పురస్కారం ఆగస్టు 15 సందర్భంగా అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతులు మీదుగా అందుకున్నారు. వీరితోపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న నర్సింగ్ ఆఫీసర్ అవార్డును, ఫార్మసిస్ట్ అవార్డు రాజకుమార్ లకు దక్కింది. ఈ అవార్డు అందుకోవడం పట్ల ప్రాథమిక వైద్యశాల డాక్టర్ ఆనందం వ్యక్తం చేశారు.

## సింగారంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**బయ్యారం, ప్రభాతవార్త, ఆగస్టు15:**

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సింగారం కమ్యూనిటీ హాలులో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సపవత్ సరస్వతి రాందాస్ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చుంచు మమత, వార్డు సభ్యులు చుంచు అనిల్ కుమార్, చెరుకుపల్లి మనీషా, గుగులోత్ అనూష, గుగులోత్ బద్రు నాయక్, బానోత్ సరిత, సపవత్ అనిత, పంచాయతీ కార్యదర్శి బాధవత్ సరిత, మాలోత్ శంకర్, గంగావత్ పద్మ, విద్యా కమిటీ చైర్మన్ గుగులోత్ స్వరూప, రమాదేవి, మాజీ ఎంపీటీసీ గంగావత్ గోపాల్ నాయక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగావత్ రవికుమార్, నాయకులు వెంకన్న, రవి, వెంకన్న, విజయ్, బాలరాజు, రాందాస్, మంగీలాల్, గ్రామ పంచాయతీ సిబ్బంది, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## వికలాంగులకు వీల్‌చైర్‌ల పంపిణీ

**మహబూబాబాద్ టౌన్, ఆగస్టు15, ప్రభాతవార్త:**



స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వికలాంగులు, వృద్ధులకు ఉచిత వీల్‌చైర్ల పంపిణీ చేసినట్లు బీజేపీ నాయకులు ధరంసోత్ సీతారాం నాయక్‌తెలిపారు. శనివారం మహబూబాబాద్ మున్సిపాలిటీ 8వ వార్డు బాబునాయక్ తండాలో భారతీయ జనతా పార్టీ నాయకులు డాక్టర్ ధరంసోత్ సీతారాం నాయక్ ఆధ్వర్యంలో పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా నాయకులు సేవ్యా సహకారంతో ఉచిత వీల్‌చైర్ల పంపిణీ సేవా కార్యక్రమం నిర్వహించామన్నారు. వృద్ధాప్యం, శారీరక అంగవైకల్యం కారణంగా నడవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాదావత్ శంకర్, భూక్య వాలి, బానోత్ సోనీ, ఆంగోత్ శ్రీను, ఆంగోత్ కాలి లకు ఉచితంగా వీల్‌చైర్లు అందజేశారు. ఈ సందర్భంగా సీతారాం నాయక్ మాట్లాడుతూ వికలాంగులు నడవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి వీల్‌చైర్లు అందించడం ద్వారా వారి రోజువారీ జీవితంలో కొంత సౌలభ్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తానని తెలిపారు.

## కలెక్టరేట్ ఏవో పవన్‌కుమార్‌కు ఉత్తమ అవార్డు

**మహబూబాబాద్ టౌన్, ఆగస్టు15, ప్రభాతవార్త:**



80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని ఎన్.టి.ఆర్ స్టేడియంలో జాతీయ జెండా ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ పరిపాలన అధికారిగా విధులు నిర్వహిస్తున్న కె.వి పవన్‌కుమార్ వృత్తి నిబద్ధతతో విధులు నిర్వహించడంతో పాటు చేసిన సేవలకు గాను ఉత్తమ ఉద్యోగిగా ప్రశంస పత్రాన్ని ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్ అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్, ఎస్పీ శబరీష్, జిల్లా అధికారులు ఉన్నారు.

# కార్పొరేట్ శక్తుల చేతుల్లో బందీ అవుతున్న దేశం

**దశాబ్దాలు గడుస్తున్నా పేదల దరిచేరని స్వాతంత్య్ర ఫలాలు**

**అమరుల ఆశయ సాధనకు పోరాడాలి**

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



**కొత్తగూడెం టౌన్, ఆగష్టు 15 (నినాదం):** ఎందరో మహనీయుల త్యాగాలతో సిద్ధించిన దేశం నేడు కార్పొరేట్ శక్తుల చేతుల్లో బందీ అవుతోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆవేదన వ్యక్తం చేశారు. 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శనివారం కొత్తగూడెం పట్టణంతో పాటు చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల పరిధిలోని 102 కేంద్రాల్లో జెండావిష్కరణ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, సిపిఐ కార్యాలయం, గ్రామ పంచాయతీ భవనాలు, కార్మిక అడ్డాలు, బస్తీ కూడళ్లలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్య్ర పోరాట అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్య్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా ఆ ఫలాలు నేటికీ అట్టడుగు పేద వర్గాలకు అందకపోవడం అత్యంత బాధాకరమన్నారు. కేంద్ర పాలకులు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక, విభజన విధానాల వల్ల దేశంలో పేదరికం, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు మరింత తీవ్రరూపం దాలుస్తున్నాయని ధ్వజమెత్తారు. దేశ సంపద అంతా కొద్దిమంది బడా కార్పొరేట్ల చేతుల్లో పోగుపడుతుంటే, శ్రమజీవులు, సామాన్య ప్రజలు మాత్రం నిత్యం బతుకుపోరాటం చేయాల్సి వస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతూ ప్రజల హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలను, ప్రజాస్వామ్యాన్ని, లౌకికత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. స్వాతంత్య్ర పోరాట యోధుల ఆశయాలైన సమసమాజ స్థాపన కోసం, పేదల హక్కుల సాధన కోసం ప్రజలంతా ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, జిల్లా సమితి సభ్యులు భూక్యా శ్రీనివాస్, మునిగడప వెంకటేశ్వర్లు, గెద్దాడు నగేష్, కె రత్నకుమారి, యాండ్ర మహేష్, నాయకులు ఎండి యూసుఫ్, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, నేరెళ్ల శ్రీనివాస్, కార్పొరేటర్లు మునిగడప పద్మ, బండి నర్సింహా, పి ధనలక్ష్మి, ఓ. పడాల ఆకాంక్ష, నామా కీర్తి, మంద నాగలక్ష్మి, ఓ. పట్టణ నాయకులు కె ధర్మరాజు, జలీల్, షహీన్, కైసర్, నాగరాజు, అస్మత్, భవాని తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాపాలన ప్రభుత్వం లక్ష్యం

**సర్పంచ్ రుక్మిణి**

**వార్డ్ సభ్యురాలు షేక్ హసీనా ఐదు లక్షల సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన**



**చంద్రుగొండ ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజాపాలన ప్రభుత్వం పనిచేస్తుందని చంద్రుగొండ సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి, 14వ వార్డ్ సభ్యురాలు షేక్ హసీనా అన్నారు. శనివారం స్వాతంత్ర దినోత్సవాన్ని పునస్కరించుకొని చంద్రుగొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అయ్యన్నపాలెం బాలు పంతులు రైస్ మీల్ బజార్ లో రూ 5 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వారు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ప్రజా సమస్యలే పరిష్కారంగా ప్రజాపాలన ప్రభుత్వం తమ పాలకవర్గం పనిచేస్తుందన్నారు. అందులో భాగంగా చంద్రుగొండ గ్రామపంచాయతీలో ఉన్న 14 వార్డుల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా గ్రామంలో సిసి రోడ్ల పనులు పూర్తి కావచ్చాయన్నారు. త్వరలోనే డ్రైనేజీ నిర్మాణాలు కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సహకారంతో చంద్రుగొండ పంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోని. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్లమోతు వెంకటరమణ, గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మలపల్లి సురేష్, జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి మాలోత్ బోజ్యానాయక్, సారేపల్లి శేఖర్, ఉపసర్పంచ్ అంతటి రామకృష్ణ, వార్డు సభ్యులు, ఇమ్రాన్, పంతులు, బుంగ శ్రీను, నాయకులు కిరణ్ రెడ్డి, బడుగు శంకర్, బడుగు కృష్ణవేణి, వసీం, నన్ను శ్రీను, గ్రామపంచాయతీ కార్యదర్శి ఎల్ ప్రశాంత్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ జోసెఫ్ హై స్కూల్‌లో ఘనంగా స్వాతంత్య్ర వేడుకలు



**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగష్టు 15 ప్రభాతవార్త:** చుంచుపల్లి మండలం ధన్‌బాద్ గ్రామపంచాయతీ పరిధిలోని సెయింట్ జోసెఫ్ హై స్కూల్‌లో 80వ స్వాతంత్య్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ముఖ్య అతిథిగా బ్రదర్ జయంత్ రెడ్డి, డైరెక్టర్, మాంట్‌ఫోర్ట్ స్కూల్, ఉగాండా దేశం, ఆఫ్రికా ఖండం, పూణే ప్రావిన్స్, హాజరయ్యారు. ఆయన చేతుల మీదుగా జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు దేశభక్తిని ప్రతిబింబించేలా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థుల ప్రదర్శనలు దేశభక్తి భావాలను చాటుతూ అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథి బ్రదర్ జయంత్ రెడ్డి మాట్లాడుతూ... స్వాతంత్య్ర దినోత్సవం యొక్క విశిష్టత, దేశ స్వాతంత్రం కోసం మహనీయులు చేసిన త్యాగాలు, దేశభక్తి యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరూ దేశ అభివృద్ధికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం వంటి విలువలను చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో పెంపొందించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి, బ్రదర్ జయ బాలన్, బ్రదర్ విల్‌ఫ్రెడ్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




## బాధల్లో ఉన్న పావని

## కుటుంబానికి భరోసా కల్పించిన ఎమ్మెల్యే జారే

**పంద్రాగస్ట్ రోజున పావని కి కుట్టు మిషిన్ ఎమ్మెల్యే అందజేత**

**నిరు పేదరాలును గుర్తించిన ఎమ్మెల్యే జారే కు మండల ప్రజలు ప్రశంసల వెల్లువ**

**నాయక్ ఆధ్వర్యంలో పావని కుటుంబానికి పావనం**

**చంద్రుగొండ ప్రభాతవార్త**

చంద్రుగొండ మండలం మంగయ్య బంజర్ గ్రామపంచాయతీ లో బాదావత్ పావని కుటుంబని చూసిన మండలములో ఉన్న ప్రతి ఒక్కరు కంటతడి పెట్టాల్సిందే పావనికి చంద్రుగొండ మండలం జర్పుల తండా కు చెందిన బాదావత్ శ్రీనుతో వివాహము కాగా ఇద్దరు పిల్లలు ఉన్నారు గత నాలుగు సంవత్సరాల క్రితం శ్రీను రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో చిన్న వయసులోనే ఇద్దరు చిన్నారులతో మంగయ్య బంజర్ గ్రామంలో ఉన్న తన తల్లిదండ్రుల వద్దనే ఆశ్రయాము పొంది జీవనం సాగిస్తుంది. ఈ క్రమంలో గత మే నెలలోనే జూలూరుపాడు మండలం అనంతారం గ్రామంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో పావని తల్లిదండ్రులు మృతి చెందడంతో అప్పటికే భర్త శ్రీను మృతి చెంది పుట్టెడు దుఃఖములో ఉన్న పావని కి ఆసరాగా ఉన్న తల్లిదండ్రులు కూడా మృతి చెందడంతో మరింత క్రుంగి పోయింది.ఒంటరి అయిన తమ్ముడిని చేరదీసి తమ పిల్లలతో పాటు చూసుకుంటూ జీవనం సాగిస్తున్న పావని కుటుంబ పరిస్థితులు అదేవిధంగా పావని ఆర్థిక భారంతోపాటు నా అనే వాళ్ళు లేరు అని పుట్టెడు దుఃఖములో ఉన్న పావని ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూస్తున్న క్రమంలో అదే గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాలోత్ బోజ్జ నాయక్ పావని దీన స్థితిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా శనివారం పంద్రాగస్టు వేడుకల్లో ప్రభుత్వం అందిస్తున్న కుట్టుమిషన్ ని ఆయన క్యాంప్ కార్యాలయంలో పావనికి అందజేసి పావని కుటుంబానికి భరోసా కల్పించిన ఎమ్మెల్యే జారే పై ఆ గ్రామ ప్రజలతో పాటు మండల ప్రజలు ప్రశంసలు కురిపించారు. కుట్టుమిషన్ ద్వారా పావని కి కాస్తంత చేయూతని అందించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పావని దీన స్థితిని ఆమెనే నమ్ముకుని ఉన్న ముగ్గురు చిన్నారులను గుర్తించి ప్రభుత్వం ద్వారా అందిస్తున్న ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేసి బాధల్లో ఉన్న పావని కుటుంబాన్ని పావనం...... చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. జారే అంటేనే జాలి... జారే ఉంటేనే జనం.....జనం కోసం జీవన ఆధారమైన ఉపాధ్యాయ వృత్తినే వదులుకొని ప్రజలకి సేవ చేయాలని ప్రజా క్షేత్రంలోనే ఉంటూ మండలాన్ని అభివృద్ధి పదంలో పరుగులు పెట్టిస్తునిజమైన పేదలకే నిష్పక్షపాతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్న జారే ఆదినారాయణ మన ఎమ్మెల్యే కావటం మన అందరి అదృష్టంగా భావిద్దాం.... అదేవిధంగా చిన్న వయసులోనే సర్వం కోల్పోయిన పావని కుటుంబాన్ని ఎమ్మెల్యే ఆదుకోవాలని కోరుకుందాం ...ఈ సందర్భంగా పావని మాట్లాడుతూ భర్తను మరియు కన్నతల్లిదండ్రులను రోడ్డు ప్రమాదాలలో కోల్పోయి పుట్టెడు దుఃఖములో ఉన్న నా కుటుంబ స్థితిగతులను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దృష్టికి తీసుకెళ్ళి నా కుటుంబానికి నేనున్న అన్నట్లుగా కుట్టుమిషన్ అందించి భరోసా కల్పించిన ఎమ్మెల్యేకు మా గ్రామ పెద్దలు బొజ్జ నాయక్ కు జీవితాంతం రుణపడి ఉంటాను అన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే సహా హృదయ్య తో ఇల్లులేని నాకు ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేసి నా పిల్లలకు గూడుని కల్పించాలని వేడుకుంటూ కన్నీటి పర్యంతమైనారు ......!ఈ కార్యక్రమంలోని గ్రామ సర్పంచ్ లీ .గోపాలకృష్ణ చంద్రుగొండ మూడో వార్డు సభ్యుడు ఇమ్రాన్ పాషా ఆత్మ కమిటీ డైరెక్టర్ పన్నే నాగరాజు తదితరులు పాల్గొన్నారు



# దేశ అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి

**-మహనీయుల త్యాగాల ఫలితమే స్వేచ్ఛ జీవులం**

**-టిజెఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ**

**-ఖమ్మం ప్రెస్ క్లబ్ అట్టహాసంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**-జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించిన ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు**

**ఖమ్మం ఆగస్టు 15 (ప్రభాతవార్త):**

దేశ అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని, లౌకికవాద ప్రజాస్వామ్య సమ సమాజా నిర్మాణం కోసం ఆనాటి




మహనీయులు చేసిన త్యాగాల ఫలితాలుగానే నేడు స్వేచ్ఛ జీవులుగా ఉంటున్నామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఖమ్మం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు విచ్చేసిన యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవిలు మాట్లాడుతూ..స్వాతంత్ర్య కోసం అనేకమంది తమ ప్రాణాలను తృణప్రాయంగా పెట్టి స్వాతంత్ర్యన్నీ సాధించాలని, వారు చేసిన త్యాగాలు భావితరాలకు మార్గదర్శకమని అన్నారు. ఐక్యతతోనే ఏదైనా సాధించవచ్చు అని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తమ యూనియన్ నిరంతరం పాటుపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, వెలుగు ప్రశాంత్‌రెడ్డి, మందుల ఉపేందర్, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రెస్‌క్లబ్ కోశాధికారి బిక్కి గోపి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్వీ రెడ్డి, ఉపాధ్యక్షులు పానకాలరావు, రేపాక యాదగిరి, మూల జీవన్‌రెడ్డి, నాయకులు తిరుపతిరావు, ఉల్లోజు రమేష్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, పులి శ్రీను, రోసి రెడ్డి, నాగశేఖర్, బోనగిరి యాదగిరి, మోహన్, కూరపాటి నరేష్, నల్లమోతు శ్రీను, రోజా, కిరణ్మయి, మాధవి, బత్తుల శంకర్, రవీందర్, రవి, మంద వెంకటేశ్వర్లు, యాదగిరి, లింగయ్య, పెంటి వెంకటేశ్వర్లు, రేగళ్ల లక్ష్మణ్ కొండలరావు, రాంబాబు, సాంబశివరావు, రమేష్, బోడ పట్ల సతీష్, బిక్షం, పాషా తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పొదేం ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**భద్రాచలం, ఆగస్టు 15(ప్రభాతవార్త):**

భద్రాచలం పట్టణంలోని సర్దార్ జలగం వెంగళరావు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాచలం మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ సభ్యులు, శాశ్వత ఆహ్వానితులు పొదేం వీరయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని అన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరిమి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొమ్మనపల్లి ఆదినారాయణ, అడబాల వెంకటేశ్వరరావు, తమ్మల్ల వెంకటేశ్వరరావు, బంధం శ్రీనివాస్ గౌడ్, కొలపూడి వరుణ్, శీలం రామ్మోహన్‌రెడ్డి, కాపుల శ్రీను, పలువురు వార్డు సభ్యులు, మహిళా కాంగ్రెస్, సేవాదళ్, ఐఎన్‌టీయూసీ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.



## తుమ్మల క్యాంపు కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఖమ్మం అర్బన్, ఆగస్టు 15(ప్రభాత వార్త )**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు స్థానిక మంత్రి తుమ్మల క్యాంపు కార్యాలయంలో జిల్లా సుడా ఛైర్మన్ పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయగీతాన్ని ఆలపించి అనంతరం శుభాకాంక్షలు తెలియజేశారుఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎండీ ఖాదర్ బాబా, ఖమ్మం అర్బన్ డిసిసి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, జిల్లా నాయకులు కమర్తపు మురళీ, మిక్కిలినేని నరేందర్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా సాధించిన స్వాతంత్రమని, వారి ఆశలను, ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని తెలియజేశారు.



## స్వాతంత్ర్య స్ఫూర్తితో ప్రజాసేవకు అంకితం కావాలి

**-సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ**

**భద్రాచలం, ఆగస్టు 15(ప్రభాతవార్త):**



భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతిపిత మహాత్మాగాంధీ, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. మహనీయుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్రం లభించిందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది గిరిజన ప్రజలకు అంకితభావంతో సేవలందించాలని సూచించారు. ముక్కోటి ఏకాదశి, శ్రీరామనవమి ఉత్సవాలతో పాటు గోదావరి వరదల సమయంలో విశేష సేవలందించిన ఉద్యోగులు, తహసీల్దార్లు, పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. వివిధ పాఠశాలలు, కళాశాలల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. అదేవిధంగా శాంతి భద్రతల విషయంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన భద్రాచలం సిఐ నాగరాజుకి ఉత్తమ అధికారిగా ప్రశంసాపత్రం అందజేశారు. కార్యక్రమంలో భద్రాచలం ఎఫ్‌డీఓ ఎస్.ఎన్. నిషా, వివిధ మండలాల తహసీల్దార్లు, అధికారులు, సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సేవే లక్ష్యం.. ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసలు

**భద్రాచలం అర్బన్, ఆగస్టు 15(ప్రభాతవార్త):**

ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ గిరిజన కుటుంబాలు, విద్యార్థులకు విశిష్ట సేవలందించిన అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, సిబ్బందిని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. శనివారం సాయంత్రం ఐటీడీఏ క్రీడా మైదానంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించారు. ఈ సందర్భంగా పీవో బి. రాహుల్ మాట్లాడుతూ..ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి గిరిజనుల సంక్షేమానికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన గిరిజనులకు సకాలంలో అందేలా కృషి చేయాలన్నారు. ఐటీడీఏ కార్యాలయంతో పాటు ఏజెన్సీ మండలాల్లోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే గిరిజనులను మర్యాదపూర్వకంగా పలకరించి, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు చొరవ చూపాలని సూచించారు. ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంసాపత్రాలు అందుకున్న వారందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఐటీడీఏ పీవో బి. రాహుల్ తిలకించారు. విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అలాగే ఐటీడీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనశాలలను ఆయన సందర్శించి పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్‌డీసీ ఆనంద్‌కుమార్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ చందన, ఆర్‌సీవో గురుకులం అరుణకుమారి, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఏవో సున్నం రాంబాబు, డీఎం జీసీసీ సమ్మయ్య, ఏపీవో పవర్ వేణు, ఉద్యానవన అధికారి ఉదయ్‌కుమార్, ఏడీఎంహెచ్‌వో సైదులు, డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీధర్, ఏటీడీవో రాధమ్మ, ఏసీఎంవో రమేష్, రిటైర్డ్ ఏసీఎంవో మేనేజర్ ఆదినారాయణతో పాటు వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, గిరిజన విద్యార్థినీ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగిగా బొల్లి వెంకటరాజు

**నిబద్ధతకు గుర్తింపుగా అవార్డు..**

**భద్రాచలం, ఆగస్టు 15 (ప్రభాతవార్త):**

విధి నిర్వహణలో నిబద్ధత, అంకితభావంతో సేవలందిస్తున్న బొల్లి వెంకటరాజుకు జిల్లా స్థాయి 'ఉత్తమ ఉద్యోగి' పురస్కారం లభించింది. వరంగల్ జిల్లా కేంద్రంలో జరిగిన అధికారిక వేడుకల్లో ఎన్‌పిడిసిఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి (ఐఏఎస్) చేతుల మీదుగా ఆయన అవార్డుతో పాటు ప్రశంసాపత్రం అందుకున్నారు. ప్రజాసేవలో చూపిన అంకితభావం, క్రమశిక్షణ, క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి చేసిన కృషికి గుర్తింపుగా ఈ పురస్కారం దక్కింది. ఎలాంటి ఒత్తిళ్లు ఎదురైనా చిరునవ్వుతో బాధ్యతలు నిర్వర్తించడం ఆయన ప్రత్యేకతగా తోటి




ఉద్యోగులు కొనియాడారు. అవార్డు అందుకోవడంపై అధికారులు, సహోద్యోగులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలందిస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షి ంచారు.

## జూలురుపాడులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

జూలూరుపాడు, ప్రభాతవార్త, ఆగష్టు 15:



స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మండల వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలతో పాటు కార్మిక, కర్షక యూనియన్ల ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మండల కార్యాలయాలతో పాటు గ్రామాల్లోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కాకర్ల గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రావణి మెడికల్ డిస్ట్రిబ్యూటర్ ( కొత్తగూడెం ) అధినేత ఢిల్లీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఉమ్మడి కుటుంబాలు, పర్యావరణ కాలుష్యం వంటి అంశాలపై విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉత్తమ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ శ్రీనివాస్, పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి , ఎంపీడీవో తాళ్లూరి రవి, సబ్ ఇన్స్పెక్టర్ జీనత్ కుమార్, మండల వ్యవసాయశాఖ అధికారి దీపక్ ఆనంద్, అడిషనల్ ఎస్ఐ మనీషా, ఎంపీఓ తులసీరామ్, ప్రభుత్వ వైద్యాధికారి వెంకటేశ్వర్లు, ట్రాన్స్కో ఏఈ రత్నకుమార్, సబ్ ఇంజనీర్ ప్రవీణ్, ఈజీఎస్ ఏపీఓ రామారావు, పశువైద్యాధికారి సాయిరాం సందీప్, కేజీబీవీ ప్రత్యేక అధికారి పద్మజ, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు రాజకీయ పార్టీలకు చెందిన ప్రముఖులు, కార్మిక సంఘాల నాయకులు స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందజేత

దుమ్ముగూడెం, ఆగస్టు 15 (ప్రభాతవార్త):

గత విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులను శనివారం గ్రామపంచాయతీ సర్పంచ్ పదం చిన్నక్క చేతుల మీదుగా అందించారు. 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పదో తరగతి పరీక్షల్లో ప్రథమ మార్కులు సాధించిన తాటిపూడి యశస్వినికి 8001 రూపాయలు నగదును అందించారు. ద్వితీయ మార్కులు సాధించిన నక్క మహేష్ కుమార్‌కు నాలుగువేల రూపాయలను గ్రామ పెద్దల చేతుల మీదుగా అందజేశారు. గ్రామానికి చెందిన బైరెడ్డి సురేష్, ఉపాధ్యాయులు తెల్లం రామకృష్ణ, రమేష్, చైతన్య శాస్త్రిలు అందించిన ఆర్థిక ప్రోత్సాహక బహుమతులను విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిన్నక్క మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు వెళ్లాలని తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా భవిష్యత్తు బంగారు బాటలు వేసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వైస్ ప్రెసిడెంట్ సతీష్, గ్రామ పెద్దలు యలమంచి శ్రీను, బాబు, కొత్తూరు సీతారామారావు, షేక్ హుస్సేన్, అహ్మద్, కర్రి రవీంద్ర, కెల్లా వేణు, బైరెడ్డి సురేష్, విజయ కుమార్, ప్రధానోపాధ్యాయుడు శాస్త్రి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ పూజారి రమణమ్మ, టీచర్స్ మైకేల్, రామకృష్ణ, శ్రీనివాస్, సరస్వతి, చైతన్య, ప్రసన్న, నర్మదా, రాజు, ఆదిలక్ష్మి , కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## బూర్గంపహాడ్ మండలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

బూర్గంపహాడ్, ఆగస్టు 15 (ప్రభాతవార్త):



బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, సహకార సంఘాల కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలో తాసిల్దార్ కేఆర్ కే ప్రసాద్ జెండా ఆవిష్కరణ చేశారు, సిబ్బంది పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరి బాధ్యతను వివరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జములారెడ్డి జెండా ఆవిష్కరించారు, ఎంపీఓ రామకృష్ణ, సిబ్బంది, ఉద్యోగులు పాల్గొని జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై మేడా ప్రసాద్ జెండా ఆవిష్కరించారు, అదనపు ఎస్ఐలు నాగబిక్షం, రామ్మూర్తి, సిబ్బంది గౌరవ వందనం చేశారు. దేశ రక్షణతో పాటు ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్రను గుర్తుచేసుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ సేవకు అంకితభావంతో పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు. పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు జెండా ఆవిష్కరించారు. వైస్ చైర్మన్ నాగిరెడ్డి, సొసైటీ డైరెక్టర్లు, సీఈఓ ప్రసాద్, సిబ్బంది, రైతులు, సభ్యులు పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు. రైతుల సంక్షేమం, సహకార రంగం అభివృద్ధి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల సందడితో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. సారపాక లోని బ్రిలియంట్ పాఠశాలలో కరస్పాండెంట్ బిఎన్ఆర్ జెండా ఆవిష్కరించారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలో న్యూ సెంచరీ పాఠశాల కరస్పాండెంట్ ఆసిక్ లైక్ జెండా ఆవిష్కరించారు. విద్యార్థులచే పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. దేశభక్తిని చాటి చెప్పేలా నాయకులను స్మరించుకుంటూ మండలంలోని ప్రధాన ప్రభుత్వ కార్యాలయాలలో జెండా ఆవిష్కరణలు పాల్గొన్నారు. నాగినేనిప్రోలు, రెడ్డిపాలెం గ్రామంలో శాంతి విద్యానికేతన్ కరస్పాండెంట్ గొడపర్తి రాంబాబు జెండా ఆవిష్కరించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు, వివిధ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. పలుచోట్ల విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో పాల్గొని స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని చాటారు. మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో సర్పంచులు జాతీయ జెండా ఆవిష్కరించారు. ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి అధికారులు, స్థానికులు పాల్గొని స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ ఐక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నిర్వర్తించాలని పలువురు పిలుపునిచ్చారు. మండల వ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పులపల్లి సుధాకర్‌రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. మండలంలో ఉదయం నుంచే జాతీయ జెండాలతో పాఠశాలలు, కార్యాలయాలు ముస్తాబవడంతో పండుగ వాతావరణం నెలకొంది. దేశభక్తి నినాదాలు, జాతీయ గీతాలాపనతో బూర్గంపహాడ్ మండలం మారుమోగింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రజల్లో దేశభక్తి, జాతీయ సమైక్యతా భావాన్ని మరింత పెంపొందించేలా ఘనంగా జరిగాయి.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌కు ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు

బూర్గంపహాడ్, ఆగస్టు 15 (ప్రభాతవార్త):



ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.చీన్యకు 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు లభించింది. కొత్తగూడెంలోని ప్రగతి మైదానంలో నిర్వహించిన వేడుకల్లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా, జిల్లా కలెక్టర్ సమక్షంలో శనివారం ఆయన పురస్కారాన్ని అందుకున్నారు. బూర్గంపహాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ ఏడాది ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. కళాశాల అభివృద్ధి, విద్యార్థుల ఉత్తమ ఫలితాల కోసం ఆయన చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు. ఈ పురస్కారం కళాశాల సమిష్టి కృషికి దక్కిన గౌరవమని వారు పేర్కొన్నారు.

## ఉత్తమ అధికారి ప్రశంస పత్రం అందుకున్న ఎంపీడీవో జములారెడ్డి

బూర్గంపహాడ్, ఆగస్టు 15 ప్రభాతవార్త:

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో జములారెడ్డికి ఘన సన్మానం లభించింది. విధి నిర్వహణలో ప్రతిభ కనబరుస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించినందుకు ఆయనను ఉత్తమ అధికారిగా ఎంపిక చేసి ప్రశంస పత్రంతో సత్కరించారు. భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ చేతుల మీదుగా జములారెడ్డి ఈ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వడం, అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లడం వంటి అంశాల్లో ఆయన చూపిన చొరవను అధికారులు అభినందించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ అధికారిగా గుర్తింపు పొందిన ఆయనకు సహచర అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పలువురు అభినందనలు తెలిపారు. ఈ ప్రశంస పత్రం తనపై మరింత బాధ్యతను పెంచిందని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రజా సేవలో అంకితభావంతో పనిచేసే అధికారులను గుర్తించి ప్రోత్సహించడం వల్ల ప్రభుత్వ యంత్రాంగంలో మరింత ఉత్సాహం, బాధ్యతాభావం పెరుగుతుందని పలువురు అభిప్రాయపడ్డారు.

## మున్నూరు కాపు ట్రస్టు భవనంలో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

ఖమ్మం అర్బన్, ఆగస్టు 15 (ప్రభాతవార్త):



ఖమ్మం నగరం జెడ్పి సెంటర్ జమ్మిబండలో ఉన్న మున్నూరు కాపు ట్రస్ట్ భవనంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక మున్నూరు కాపు ట్రస్టు భవనంలో ట్రస్టు బోర్డు చైర్మన్ కనకం జనార్దన్‌రావు మువ్వెన్నల జెండా ఆవిష్కరించారు. అనంతరం ట్రస్టు బోర్డు కార్యదర్శి కనిశెట్టి నర్సయ్య, మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు మాట్లాడుతూ... భారత రాజ్యాంగాన్ని కాపుడుకోవటం మన అందరి బాధ్యత అని జిల్లా ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, మాజీ జిల్లా అధ్యక్షులు పారా నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శీలంశెట్టి వీరభద్రం, పసుపులేటి దేవేందర, కోశాధికారి మదూరా పూర్ణచందర్‌రావు, మాజీ కార్పొరేటర్ శీలంశెట్టి రమాదేవి, ట్రస్టు బోర్డు సభ్యులు మూలగొండ్ల శ్రీహరి, గట్టు మోహన్‌రావు, గంగిశెట్టి శ్రీనివాస్, బైరిశెట్టి శ్రీనివాస్, ఇమ్మడిశెట్టి సంపత్, పసుపులేటి నాగేశ్వరావు, గొట్టం శ్రీనివాస్, గుండపనేని నరసింహారావు, గుండ్లపల్లి శేషగిరిరావు, మేకల నాగేందర్, ఆకుల సురేష్ పాల్గొన్నారు.

## త్యాగధనుల ఆశయాలను అనుసరించాలి

### డి.సి.ఎం.ఎస్ మాజీ ఛైర్మన్ కొత్వాల

పాల్వంచ టౌన్, ఆగష్టు 15 ప్రభాతవార్త:



దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన త్యాగధనుల ఆశయాలను ప్రతీ ఒక్క భారతీయుడు అనుసరించాలని డి.సి.ఎం.ఎస్ మాజీ ఛైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్వాల నాయకత్వంలో పాల్వంచ లో పలు చోట్ల పతాకావిష్కరణలు జరిపారు. శనివారం పాల్వంచ పట్టణ పరిధిలోని నటరాజ్ సెంటర్ హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో పాత పాల్వంచ లోని గడియ కట్ట, పాత పాల్వంచ ఆటో యూనియన్, బొడ్రాయి సెంటర్ లో జెండాల బజార్, రామానంద తీర్థకాలని పాలకొయ్య తండాల లో కొత్వాల పతాకావిష్కరణలు చేశారు. పాత పాల్వంచ 46వ డివిజన్‌లో కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి పతాకావిష్కరణలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి.టి.సి యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు కొత్వాల సత్యనారాయణ, ఎస్.వి.ఆర్.కె ఆచార్యులు, సొసైటీ డైరెక్టర్ బుడగం రామ్మోహన్ రావు, పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, వాసుమల్ల సుందర్ రావు, కాపా శ్రీను, షేక్ ఖాజామియా సయద్ కరీం, పులి సత్యనారాయణ, కాపర్తి వెంకటాచారి, వనమా చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఐక్యత, సమగ్రతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

కొత్తగూడెం టౌన్, ఆగష్టు 15 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్ లోని పొన్నెకంటి స్వగృహంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మద్దెల శివ కుమార్, సింగర్ ఆఫ్ సింగరేణి అల్లి శంకర్ తదితరులతో కలిసి పొన్నెకంటి సంజీవరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాకు వందనం చేసి, దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పొన్నెకంటి సంజీవరాజు మాట్లాడుతూ... దేశానికి స్వాతంత్రం తీసుకురావడానికి ఎంతోమంది మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. వారి పోరాటం, త్యాగాల ఫలితంగానే మనం నేడు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం, దేశ సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి పౌరుడు బాధ్యతగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుకోవడంతో పాటు ప్రజాస్వామ్య విలువలను పరిరక్షి ంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీకి అధికారిక ప్రాతినిధ్యం కల్పించి, రాష్ట్ర ప్రభుత్వానికి మరియు తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్‌కు సిఫారసు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జయకుమారి, సమత, వర్షిత, కలవల రామదాసు, కృష్ణస్వామి, మునీల, కొవర్ల కమలారాణి, భోగ లక్ష్మీ ్ర, కృష్ణవేణి, సరస్వతి, ఆశ తదితరులు పాల్గొన్నారు




## త్రివేణిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

లక్ష్మీ ్మదేవిపల్లి, ఆగష్టు 15 ప్రభాతవార్త:




80వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని త్రివేణి పాఠశాలల్లో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణులు (పీడియాట్రిషన్) డాక్టర్ కొడాలి సాయి సందేశ్, త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాలాపనతో పాటు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థుల ప్రసంగాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కొడాలి సాయి సందేశ్ మాట్లాడుతూ... భారత స్వాతంత్రం ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా ఆర్థికంగా బలమైన, సామాజికంగా సమానత్వం కలిగిన, ఆధునిక భారతదేశాన్ని నిర్మించే బాధ్యత నేటి పౌరులపై ఉందన్నారు. భవిష్యత్ భారత నిర్మాణంలో త్రివేణి విద్యార్థులు ముందంజలో ఉండాలని ఆకాంక్షి ంచారు. త్రివేణికృష్ణవేణి సంస్థల డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్, గొల్లపూడి వీరేంద్రచౌదరి, సీఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ సూర్యనారాయణమూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మారు పేర్లు, విజిలెన్స్, పెండింగ్ కేసుల సమస్య పరిష్కరించాలి

### మద్దతు తెలిపిన ఎమ్మెల్సీ తక్కెలపల్లి రవీందర్

కొత్తగూడెం కార్పోరేషన్, ఆగష్టు 15 ప్రభాతవార్త:

సింగరేణి సంస్థలో మారుపేర్లు, విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్యలు పరిష్కరించాలని బాధితులు కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదుట ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు టీబీజీకేఎస్ స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ మద్దతు తెలిపింది. బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీంద్రరావు మాట్లాడారు. కొన్నేళ్ళ కిందట మారుపేర్లతో సింగరేణి సంస్థలో కొందరు ఉద్యోగాల్లో చేరారని చెప్పారు. మారుపేర్ల కారణంగా ఉన్నత చదువులు చదివిన అభ్యర్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 15వేల కారుణ్య నియామకాలు ఇచ్చారని గుర్తు చేశారు. 3200 పెండింగ్ ఉద్యోగాలను భర్తీ చేశారని తెలిపారు. దాదాపు 5500 ఎక్స్టర్నల్ ఉద్యోగాలు కల్పించారని అన్నారు. నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించిన వారిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి ్మ, రాష్ట్ర నాయకులు హరి సింగ్ నాయక్, లక్కినేని సురేందర్ గారు, వగ్గెల పూజ, కార్పొరేటర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్స్ తుమ్మ శ్రీనివాస్ గడప రాజయ్య నాయకులు కంచర్ల శ్రీనివాస్, ప్రసాద్, ఎంటెక్ మహేందర్, విద్యాసాగర్, వెంకటేశ్వర్లు రాజేష్, రాములు, భాష ఆమరణ నిరాహార దీక్షచేస్తున్న మారుపేర్ల అధ్యక్షుడు లక్క శ్రావణ్ గౌడ్, దన్నాడ రాజు, ఓంప్రకాష్, షేక్ బాబర్, పిట్టల అనిల్, సాయి కిరణ్,



## హెడ్ ఆఫీస్ లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కొత్తగూడెం కార్పోరేషన్, ఆగష్టు 15 ప్రభాతవార్త:



సింగరేణి ప్రధాన కార్యాలయం లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సింగరేణి సంస్థ డైరక్టర్(ఈ!!ఎం) ఎం.తిరుమల రావు ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఎస్!!పిసి సిబ్బంది స్కాట్స్ కలర్ పార్టీ ముఖ్య అతిథిని వేదిక వద్దకు తీసుకొని రాగా, ముఖ్య అతిథి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ప్రాజెక్ట్ ప్లానింగ్ కార్యాలయములో డైరక్టర్ (పి!!పి) కె.వేంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అదే విధముగా సింగరేణి కార్పొరేట్ ఏరియా పరిధి లోని అన్ని డిపార్ట్మెంట్స్, సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం 202526 విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన సింగరేణి పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు, ఉత్తమ స్కౌట్ రెంజర్లకు బహుమతులను అందజేశారు. జీఎం(పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ !! సెక్యూరిటీ కే.అజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో డైరక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్(పి!!పి) కె.వేంకటేశ్వర్లు, సింగరేణి డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం(ఐఎన్‌టియూసి) కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.పితాంబర రావు, కార్పొరేట్ సిఎంఓఏఐ ఉపాధ్యక్షుడు కేశవ రావు, కార్పొరేట్ పరిధిలోని వివిధ శాఖల జనరల్ మేనేజర్లు, వివిధ శాఖల అధిపతులు, యూనియన్ నాయకులు, వెల్ఫేర్ సిబ్బంధి, ఎస్!!పిసి సిబ్బంధి, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సుజాతనగర్ షాపుల వేలం వివాదం..

### కమిషనర్ కు కార్పొరేటర్ శ్రావణి డీసెంట్ లెటర్..!

### మేయర్ జోకేమే అసలు పంచాయితీ..?

### వెనక్కి తగ్గేదే లేదన్న కార్పొరేటర్ శ్రావణి..

ఆందోళనలో స్థానిక వ్యాపారస్తులు..

సుజాతనగర్ ఆగష్టు 15 ప్రభాత వార్త: సుజాతనగర్‌లోని నాలుగు మున్సిపల్ షాపుల వేలం వ్యవహారం మున్సిపాలిటీలో తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఇప్పటికే రెండు విడతలుగా వేలం నిర్వహించి, మున్సిపల్ కౌన్సిల్‌లో స్పష్టమైన తీర్మానం చేసిన అంశాన్ని మళ్లీ కౌన్సిల్ సమావేశంలో ప్రవేశపెట్టేందుకు ప్రతిపాదనలు తెరపైకి రావడంపై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ 21వ డివిజన్ కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి మున్సిపల్ కమిషనర్‌కు అధికారికంగా డీసెంట్ (అసమ్మతి) లేఖను అందజేశారు. దీంతో ఈ షాపుల వ్యవహారం మరోసారి స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. 'నిబంధనల ప్రకారం ముందుకు వెళ్లాల్సిందే' కౌన్సిల్‌లో ఇప్పటికే ఆమోదం పొందిన అంశాన్ని తిరిగి ఎజెండాలో చేర్చవద్దని కార్పొరేటర్ శ్రావణి డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో మేయర్ జోక్యం చేసుకోవడం వల్లే అసలు పంచాయితీ మొదలైందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. చట్టబద్ధంగా జరిగిన ప్రక్రియను పక్కనబెట్టి మళ్లీ వేలం వైపు వెళ్లడాన్ని ఆమె తీవ్రంగా తప్పుబట్టారు. నిబంధనల ప్రకారం మాత్రమే అధికారులు నడుచుకోవాలని, ఈ విషయంలో తాను ఎట్టిపరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గేదేలేదని శ్రావణి కరాఖండిగా తేల్చిచెప్పారు. వ్యాపారుల గుబులు – తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆవేదన తాజాగా మళ్లీ వేలం నిర్వహిస్తారనే ప్రచారంతో ప్రస్తుతం అక్కడ షాపులు నడుపుకుంటున్న వ్యాపారులలో తీవ్ర ఆందోళన నెలకొంది. షాపుల అభివృద్ధి కోసం తాము ఇప్పటికే రూ.లక్షల్లో పెట్టుబడులు పెట్టామని, శ్రమించి కష్టమర్లను సంపాదించుకున్నామని వారు వాపోతున్నారు. ఉన్నట్టుండి షాపులు ఖాళీ చేయాలని ఆదేశిస్తే తమ వ్యాపారాలు పూర్తిగా దెబ్బతింటాయని, ఆర్థికంగా రోడ్డున పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల స్పష్టత కోసం నిరీక్షణ ..రెండోసారి వేలం పూర్తయి కౌన్సిల్ తీర్మానం కూడా పొందిన తర్వాత, మళ్లీ ఇప్పుడు కొత్తగా వేలం నిర్వహించాల్సిన అవసరం ఏమిటని స్థానికులు మరియు వ్యాపారులు ప్రశ్నిస్తున్నారు. మున్సిపల్ యంత్రాంగం దీనిపై తక్షణమే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. కార్పొరేటర్ ఇచ్చిన డీసెంట్ లేఖ మరియు వ్యాపారుల నిరసనలతో సుజాతనగర్ షాపుల వ్యవహారం మరింత వేడెక్కింది. ఈ గందరగోళంపై అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.